శ్రీరస్తు.

శ్రీరఘునందన పరబ్రహ్మణే నమః.

ఇరువదెనిమిది వ్రతకల్పములని ప్రసిద్ధివహించిన

వ్రతరత్నావళి.

ఆంధ్రతాత్పర్య కథల వివరణసహితము.



ఈ గ్రంథము.

పమ్మి. త్యాగరాయసెట్టిగారిచే

ప్రకటింపించి

పమ్మి. పొన్నయ్యశెట్టిగారి స్వకీయ,
చంద్రికాముద్రాలయమున
ముద్రితము.

చెన్నపురి.

1922

వ్రతాచరణ మాసాది వివరణము.

వ్రతాచరణమాసాదివివరణము - సంపూర్ణము.

శ్రీ ర స్తు.

వినాయక వ్రతకల్పము.

శ్లో. శుక్లాంబరధరంవిష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనంధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.

సుముఖశ్చైకదంతశ్చకపిలోగజకర్ణకః । లంబోదరశ్చవికటో విఘ్న
జోవినాయకః ॥ ధూమ్రకేతుర్గణాధ్యక్షఃఫాలచంద్రోగజాననః । వక్రతుం
శూర్పకర్ణో హేరంబస్స్కందపూర్వజః॥ షోడశై తానినామాని యఃపఠే
ణుయాదపి । విద్యారంభే వివాహేచ ప్రవేశేనిర్గమేతథా ॥ సంగ్రామే
కార్యేషువిఘ్న స్తస్యనజాయతే॥

* శుభతిథౌ శోభనముహూర్తేఆద్యబ్రహ్మణఃద్వితీయపరార్థే శ్వేతవ
హాకల్పేవైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదేజంబూద్వీపే భరతవ
భరతఖండే అస్మిన్వర్తమానే వ్యావహారిక ప్రభవాదిషష్టిసంవత్సరాణాం
ధ్యేసంవత్సరే దక్షిణాయనే వర్షర్తౌ భాద్రపదమాసే శుక్లపక్షేచతుర్థ్యాం
సరయుక్తాయాం శుభనక్షత్రశుభయోగశుభకరణఏవంగుణవిశేషణ విశి
యాంఅస్యాంశుభతిథౌమమధర్మార్థకామమోక్ష చతుర్విధఫలపురుషార్థ
ర్థం పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం సర్వాభీష్టసిద్ధ్యర్థం సిద్ధివినాయకప్రీత్యర్థం
నావాహనాది షోడశోపచారపూజాం కరిష్యే॥

భవసంచితపాపౌఘ విధ్వంసనవిచక్షణమ్। విఘ్నాంధకారభాస్వంతం
ఘ్నరాజమహాంభజే ॥ ఏకదంతంశూర్పకర్ణంగజవక్త్రంచతుర్భుజం । పా
ంకుశధరం దేవంధ్యాయేత్సిద్ధివినాయకమ్ ॥ ఉత్తమంగణనాథస్యవ్రతంసం
ర్కరంశుభం। భక్తాభీష్టప్రదంతస్మాద్ధ్యాయేత్తంవిఘ్ననాయకం॥ ధ్యాయే
జాననం దేవంతప్తకాంచనసన్నిభమ్। చతుర్భుజంమహాకాయంసర్వాభరణ
షితమ్। శ్రీగణాధిపతయేనమః- ధ్యాయామి॥ అత్రాగచ్ఛజగద్వంద్యసు
రాజార్చితేశ్వర । అనాథనాథసర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ ॥ ఆవాహయామి
॥ మౌక్తికైఃపుష్యరాగైశ్చనానారత్నవిరాజితమ్। రత్నసింహాసనంచారు
త్యర్థంప్రతిగృహ్యతామ్॥ ఆసనంసమర్పయామి॥ గౌరీపుత్రనమస్తేస్తుశంకర
యనందన ॥ గృహాణార్ఘ్యంమయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం ॥ అ
ంసమర్పయామి॥ గజవక్త్రనమస్తేస్తుసర్వాభీష్టప్రదాయక। భక్త్యాపాద్యం
యాదత్తంగృహాణద్విరదానన। పాద్యంసమర్పయామి॥ అనాథనాథసర్వజ్ఞ

గీర్వాణపరిపూజిత। గృహాణాచమనం దేవతుభ్యందత్తంమయాప్రభో॥ఆచమనీయంసమర్పయామి॥ దధిక్షీరసమాయుక్తంమధ్వాజ్యేనసమన్వితం।మధుపర్కంగృహాణేదంగజవక్త్రనమోస్తుతే॥మధుపర్కంసమర్పయామి ॥ స్నానంపంచామృతైర్దేవ గృహాణగణనాయక। అనాథనాథసర్వజ్ఞ గీర్వాణగణపూజిత॥పంచామృతస్నానంసమర్పయామి॥గంగాదిసర్వతీర్థేభ్య ఆహృతైరమలైర్జలైః। స్నానంకురుష్వభగవన్నుమాపుత్రనమోస్తుతే ॥ శుద్ధోదకస్నానంసమర్పయామి॥ రక్తవస్త్రద్వయంచారు దేవయోగ్యంచమంగళం।శుభప్రదంగృహాణత్వంలంబోదరహరాత్మజ॥ వస్త్రయుగ్మంసమర్పయామి॥రాజతంబ్రహ్మసూత్రంచ కాంచనంచోత్తరీయకం। గృహాణసర్వధర్మజ్ఞ భక్తానామిష్టదాయక॥ఉపవీతంసమర్పయామి॥చందనాగరుకర్పూరకస్తూరీకుంకుమాన్వితం విలేపనంసురశ్రేష్ఠప్రీత్యర్థంప్రతిగృహ్యతాం॥ గంధాన్ సమర్పయామి॥అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాంస్తండులాన్ శుభాన్। గృహాణపరమానందాదీశపుత్రనమోస్తుతే॥అక్షతాన్ సమర్పయామి॥సుగంధీనిసుపుష్పాణిజాజీకుందముఖానిచ। ఏకవింశతిపత్రాణి సంగృహాణ నమోస్తుతే॥

పుష్పాణిపూజయామి ॥ అథాంగపూజా ॥ గణేశాయనమః - పాదపూజయామి ॥ ఏకదంతాయనమః - గుల్ఫౌ॥ శూర్పకర్ణాయనమః-జానునీ విఘ్నరాజాయనమః-జంఘే॥ఆఖువాహనాయనమః-ఊరూ ॥ హేరంబాయనమః-కటిం॥ లంబోదరాయన-ఉదరం॥ గణనాథాయనమః-నాభిం॥ గణేశాయనమః-హృదయం॥స్థూలకంఠాయనమః-కంఠం॥ స్కంధాగ్రజాయనమః స్కంధౌ॥పాశహస్తాయనమః-హస్తౌ॥గజవక్త్రాయనమః-వక్త్రం॥ విఘ్నహంత్రేయనమః-నేత్రే॥ శూర్పకర్ణాయ-కర్ణౌ॥ ఫాలచంద్రాయనమః-లలాటం॥ సర్వేశ్వరాయనమః-శిర॥విఘ్నరాజాయనమః-సర్వాణ్యంగానిపూజయామి॥ అథైకవింశతిపత్రపూజా॥సుముఖాయనమః-మాచీపత్రంసమర్పయామి॥గణాధిపాయనమః - బృహతీపత్రం॥ ఉమాపుత్రాయనమః - బిల్వపత్రం॥ గజాననాయనమః-దూర్వాయుగ్మం॥ హరసూనవేనమః-దుత్తూరపత్రం॥ లంబోదరాయనమః-బదరీపత్రం॥గుహాగ్రజాయనమః-అపామార్గపత్రం॥గజకర్ణాయనమః-తులసీపత్రం॥ఏకదంతాయనమః-చూతపత్రం॥ వికటాయనమః-కరవీరపత్రం॥ బిన్నదంతాయ-విష్ణుక్రాంతపత్రం ॥ నటవేనమః-దాడిమీపత్రం॥ సర్వేశ్వరాయ- దేవదారుపత్రం॥ ఫాలచంద్రాయ-మరువకపత్రం ॥ హేరంబాయ-సింధువారపత్రం॥ శూర్పకర్ణాయ-జాజీపత్రం॥ సురాగ్రజాయ - గండలీపత్రం॥ఇభవక్త్రాయనమః-శమీపత్రం॥ వినాయకాయ-అశ్వత్థపత్రం॥ సుర

...వితాయ-అర్జునపత్రం॥ కపిలాయ-అర్కపత్రం॥ శ్రీగణేశ్వరాయనమః-ఏక
...ంశతిపత్రాణి పూజయామి॥

అథాష్టోత్తరశతనామపూజా.

...జాననాయనమః	ప్రాజ్ఞాయనమః	సర్వసిద్ధిప్రదాయ	పటవేనమః
...ణాధ్యక్షాయన	విఘ్నకర్త్రే	సర్వసిద్ధయే	అభీష్టవరదాయ
...ఘ్నరాజాయ	విఘ్నహంత్రే	పంచహస్తాయ	జ్యోతిషే
...నాయకాయ	విశ్వనేత్రే	పార్వతీనందనా	భక్తనిధయే
...్వమాతురాయ	విరాట్పతయే	ప్రభవే [య	భావగమ్యాయ
...్వముఖాయ	శ్రీపతయే	కుమారగురవే	మంగళప్రదాయ
...పముఖాయ	వాక్పతయే	అక్షోభ్యాయ	అవ్యక్తాయ [మా
...ముఖాయ	శృంగారిణే	కుంజరాసురభంజ	అప్రాకృతపరాక్ర
...ృతినే	ఆశ్రితవత్సలాయ	ప్రమోదాయ	సత్యధర్మిణే
...ప్రదీపాయ	శివప్రియాయ	మోదకప్రియా	సఖ్యై
...ఖనిధయే	శీఘ్రకారిణే	కాంతిమతే [య	సరసాంబునిధయే
...రాధ్యక్షాయ	శాశ్వతాయ	ధృతిమతే	మహేశాయ
...రారిఘ్నాయ	బలాయ	కామినే	దేశాంగాయ
...హాగణపతయే	బలోత్థితాయ	కపిత్థపనసప్రియా	మణికింకిణీమేఖలా
...న్యాయ	భవాత్మజాయ	బ్రహ్మచారిణే [య	సమస్తదేవతా
...ప్రాలాయ	పురాణపురుషా	బ్రహ్మరూపిణే	సహిష్ణవే [మూర్త
...ఖరేరమ్య	పూష్ణే [య	బ్రహ్మవిద్యాదిదా	సతతోత్థితాయ
...షితే॥ హే	పుష్కరోత్క్షిప్తవా	జిష్ణవే [ఘవే	విఘాతకారిణే
...కానుగ్రహ	అగ్రగణ్యాయ [రి	విష్ణుప్రియాయ	విష్వగ్దృశే
...భువేగవాయ	అగ్రపూజ్యాయ	భక్తజీవితాయ	విశ్వరక్షాకృతే
...మోదరాయ	అగ్రగామినే	జితమన్మథాయ	కల్యాణగురవే
...దోత్కటాయ	మంత్రకృతే	ఐశ్వర్యకారణాయ	ఉన్మత్తవేషాయన
...హావీరాయ	చామీకరప్రభా	జాయసే	పరజితే [రా
...ంత్రిణే	సర్వాయ [య	యక్షకిన్నరసేవి	సమస్తజగదాధా
...ంగళస్వరాయ	సర్వోపాస్యాయ	గంగాసుతాయ	స్వరైశ్వర్యప్రదాయ
...మదాయ	సర్వకర్త్రే	గణాధీశాయ	ఆక్రాంతచిదచిత్ప్ర
...థమాయ	సర్వనేత్రే	గంభీరనినదాయ	శ్రీవిఘ్నేశ్వరాయ

దశాంగం గుగ్గులూపేతం సుగంధం సుమనోహరం। ఉమాసుత నమస్తు
భ్యం గృహాణ వరదోభవ॥ ధూపమాఘ్రాపయామి॥ సాజ్యం త్రివర్తిసంయుక్తం
వహ్నినా ద్యోతితం మయా। గృహాణ మంగళం దీపమీశపుత్ర నమోస్తుతే॥
దీపం దర్శయామి॥ సుగన్ధాన్సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్। నైవే
ద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్॥ భక్ష్యం భోజ్యం చ లేహ్యం
చ చోష్యం పానీయమేవ చ। ఇదం గృహాణ నైవేద్యం మయా దత్తం వినాయక॥ నై
వేద్యం సమర్పయామి॥ సదానందద విఘ్నేశ పుష్కలాని ధనాని చ। భూమ్యాం స్థి
తాని భగవన్ స్వీకురుష్వ వినాయక॥ సువర్ణపుష్పం సమర్పయామి॥ పూగీఫలస
మాయుక్తం నాగవల్లీదళైర్యుతం। కర్పూరచూర్ణసంయుక్తం తాంబూలం ప్రతి
గృహ్యతాం॥ తాంబూలం సమర్పయామి॥ ఘృతవర్తిసహస్రైశ్చ కర్పూరశక
లైస్తథా। నీరాజనం మయా దత్తం గృహాణ వరదోభవ। నీరాజనం సమర్పయామి॥
అథ దూర్వాయుగ్మపూజా॥ గణాధిపాయ నమః-దూర్వాయుగ్మం పూజయా
మి॥ ఉమాపుత్రాయ నమః-దూర్వాయు॥ ఆఖువాహనాయ-దూర్వా॥ వి
నాయకాయ-దూ॥ ఈశపుత్రాయ-దూ॥ సర్వసిద్ధిప్రదాయకాయ-దూ॥ ఏ
కదంతాయ-దూర్వా॥ ఇభవక్త్రాయ-దూర్వా॥ మూషకవాహనాయ-దూ॥
కుమారగురవే నమః-దూర్వాయుగ్మం॥ గణాధిప నమస్తేస్తు ఉమాపుత్రాఘ
నాశన। వినాయకేశతనయ సర్వసిద్ధిప్రదాయక॥ ఏకదంతైకవదన తథా మూషక
వాహన॥ కుమారగురవే తుభ్యమర్పయామి సుమాంజలిం॥ మంత్రపుష్పం సమ
ర్పయామి॥ ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ। నమస్తే విఘ్నరాజా[illegible]
నమస్తే విఘ్ననాశన। ప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి॥ అ[illegible]విఘ్నహ[illegible]
ణ హేరంబ సర్వభద్రప్రదాయక। గన్ధపుష్పాక్షతైర్యుక్తం పాత్రే-లలాటం॥
న॥ పునరర్ఘ్యం సమర్పయామి॥ యం బ్రహ్మ వినాయకాయ నమః॥ న[illegible]జయామి॥
ణేశాయ నమస్తే విఘ్ననాశన। ఈప్సితం మే వరం దేహి పరత్ర చ పరాం గతిం
ప్రార్థనా॥ వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ। నిర్విఘ్నం కురు మే దే[illegible]
సర్వకార్యేషు సర్వదా॥ వాయనదానం॥ గణేశః ప్రతిగృహ్ణాతు గణేశో వై దదాతి
చ। గణేశస్తారకోద్వాభ్యాం గణేశాయ నమో నమః॥ ప్రతిగ్రహమంత్రః॥ వినా
యకస్య ప్రతిమాం వస్త్రయుగ్మసమన్వితాం। తుభ్యం దాస్యామి విప్రేంద్ర య
థోక్తఫలదో భవ॥ ప్రతిమాదానం॥ ప్రసీద దేవ దేవేశ ప్రసీద గణనాయక। ప్రద
క్షిణం కరోమీశపుత్ర విఘ్నేశ సర్వదా॥ ప్రదక్షిణం కరోమి త్వాం మమ త్వం
సన్నిధౌ భవ। యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ॥ తాని తాని ప్రణశ్యం
తి ప్రదక్షిణపదే పదే॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు।

స్థానం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతం ॥ పూజావిధానం సంపూర్ణం.

అథ కథారంభః.

ఆసీత్పురా చంద్రవంశే రాజా ధర్మ ఇతి శ్రుతః । స్వరాజ్యాద్దైవయోగేన జ్ఞాతిభిః కుటిలైర్హృతే ॥ అనుజై ర్భార్యయా సార్థం జగామ గహనం వనం । బహువృక్షసమాకీర్ణం నానామృగసమన్వితం । బహుపక్షికులోపేతం వ్యాఘ్రభిల్లాకసేవితం । తత్ర తత్ర సమావిష్టా మునయో బ్రహ్మవాదినః ॥ ఆదిత్యసన్నిభాస్సర్వే సర్వే వహ్నిసమప్రభాః ॥ తేజోమండలసంకాశా వాయుపర్ణాంబుభక్షకాః ॥ అగ్నిహోత్రరతా నిత్య మతిథీనాంచ పూజకాః ॥ ఊర్ధ్వబాహు నిరాలంబా స్సర్వే మునిగణా స్తథా । తాన్ పశ్యన్ ధర్మరాజోపి సంభ్రమేణ సమన్వితః । సూతాశ్రమం సమాసాద్య సూతం దృష్ట్వా సుసంభ్రమః । నత్వా చ భార్యయా సార్థ మనుజై స్సముపావిశత్ ॥ ధర్మ ఉవాచ ॥ సూత సూత మహాప్రాజ్ఞ సర్వశాస్త్రవిశారద । వయం చ భార్యయా సార్థం జ్ఞాతిభిః పరిపీడితాః । స్వరాజ్యం సకలం చైవ పుత్రాశ్చాప హృతా హి నః ॥ తవ దర్శనమాత్రేణ సర్వదుఃఖం వినాశితం । మమోపరి కృపాం కృత్వా వ్రతం బ్రూహి దయానిధే ॥ సూత ఉవాచ ॥ వ్రతం సంపత్కరం నౄణాం సర్వసౌఖ్యప్రవర్ధనం । శృణుధ్వం పాండవా స్సర్వే వ్రతానాముత్తమం వ్రతం । రహస్యం సర్వపాపఘ్నం పుత్రపౌత్రాభివర్ధనం । వ్రతం సాంబశివేనైవ స్కందస్యోద్బోధితం పురా ॥ కైలాసశిఖరే రమ్యే నానాగణనిషేవితే । మందారవిటపిప్రాంతే నానామణివిభూషితే ॥ హేమసింహాసనాసీనం శంకరం లోకశంకరం । పప్రచ్ఛ షణ్ముఖస్తుష్టో లోకానుగ్రహకాంక్షయా ॥ స్కంద ఉవాచ ॥ కేన వ్రతేన భగవన్ సౌభాగ్యమతులం భవేత్ । పుత్రపౌత్రధనం లబ్ధ్వా మనుజస్సుఖమేధతే । తన్మే వద మహాదేవ వ్రతానాముత్తమం వ్రతం ॥ ఈశ్వర ఉవాచ ॥ అస్తి వ్రతం మహాభాగ గణనాథప్రపూజనం । సర్వసంపత్కరం శ్రేష్ఠ మాయుః కామార్థసిద్ధిదం । మాసే భాద్రపదే శుక్ల చతుర్థ్యాం వ్రతమాచరేత్ । ప్రాతస్స్నాత్వా శుచిర్భూత్వా నిత్యకర్మ సమాచరేత్ । స్వశక్త్యా గణనాథస్య స్వర్ణం రౌప్యమథాకృతిం ॥ అథవా మృణ్మయం కుర్యాద్విత్తశాఠ్యం న కారయేత్ ॥ స్వగృహస్యోత్తరే దేశే మంటపం కారయేత్తతః । తస్మిన్నష్టదళంపద్మం యద్వైర్వ్రీతండులేనవా ॥ ప్రతిమాం తత్ర సంస్థాప్య పూజయిత్వా ప్రయత్నతః । శ్వేతగంధాక్షతైః పుష్పై ర్దూర్వాంకురసమన్వితైః ॥ ధూపైర్దీపైశ్చ నైవేద్యై ర్మోదకైర్ఘృతపాచితైః । ఏకవింశతిసంఖ్యాకాన్

నారికేళఫలాన్యపి॥ రంభాజంబుకపిత్థాని ఇక్షుఖండాంశ్చ తావతః। ఏవమన్యఫ
లాపూపైర్నైవేద్యం కారయేత్సుత॥ నృత్తగీతైశ్చ వాద్యైశ్చ పురాణపఠనాది
భిః। తర్పయేద్గణనాథం చ విప్రాన్దానేన శ్రోత్రియాన్॥ బంధుభిస్స్వజనైస్సా
ర్థం భుంజీయాత్ తైలవర్జితం। ఏవం యః కురుతే మర్త్యో గణనాథప్రసాదతః॥ సిద్ధ్య
న్తి సర్వకార్యాణి నాత్ర కార్యా విచారణా। తతః ప్రభాతే విమలే పునః పూజాం
సమాచరేత్॥ మౌంజీం కృష్ణాజినం దండముపవీతం కమండలం। పరిధానం త
థా దద్యాద్యథావిభవముత్తమం॥ ఉపాయనం తతో దద్యాదాచార్యాయ స్వ
శక్తితః। అన్యేభ్యో దక్షిణాం దద్యాద్బ్రాహ్మణాన్భోజయేత్తతః॥ త్రై
లోక్యవిశ్రుతం చైతద్వ్రతానాముత్తమోత్తమం। అన్యైశ్చ దేవమునిభిర్గంధ
ర్వైః కిన్నరైస్తథా॥ చీర్ణమేతద్వ్రతం సర్వైః పురా కల్పే షడానన। ఇతి పుత్రా
య సర్వేణ షణ్ముఖాయోదితం పురా॥ ఏవం కుర్యాద్ధర్మరాజ గణనాథప్రపూ
జనం। విజయస్తే భవేన్నిత్యం సత్యం సత్యం వదామ్యహం॥ ఏతద్వ్రతం హరి
శ్చాపి దమయంతీ పురాకరోత్। కృష్ణో జాంబవతీమాగాచ్ఛ్యమంతకమణిం
తథా। దమయంతీ నలం చైవ వ్రతస్యాస్య ప్రభావతః॥ శక్రేణ పూజితః పూర్వం
వృత్రాసురవధే తథా। రామదేవేన తద్వచ్చ సీతాయా మార్గణే పురా। భగీర
థేన తద్వచ్చ గంగామానయతా పురా॥ అమృతోత్పాదనార్థాయ తథా దేవా
సురైరపి। కుష్ఠవ్యాధియుతేనాపి సాంబేనారాధితః పురా॥ ఏవముక్తస్తు సూతే
న సానుజః పాండునందనః। పూజయామాస దేవస్య పుత్ర త్రిపురఘాతినః॥ శ
త్రుసంఘం నిహత్యాశు ప్రాప్తవాన్రాజ్యమోజసా। పూజయిత్వా మహాభా
గం గణేశం సిద్ధిదాయకం॥ సిద్ధ్యంతి సర్వకార్యాణి మనసా చింతితాన్యపి। తేన
ఖ్యాతిం గతో లోకే నామ్నా సిద్ధివినాయకః। విద్యారంభే పూజితశ్చేద్విద్యాలా
భో భవేద్ధ్రువం। జయం చ జయకామశ్చ పుత్రార్థీ లభతే సుతాన్॥ పతికామా
చ భర్తారం సౌభాగ్యం చ సువాసినీ। విధవా పూజయిత్వా తు వైధవ్యం నాప్ను
యాత్క్వచిత్॥ బ్రాహ్మణః క్షత్రియో వైశ్యశ్శూద్రో వాప్యథ వా స్త్రియః। అ
ర్భకశ్చాపి భక్త్యా చ వ్రతం కుర్యాద్యథావిధి॥ సిధ్యంతి సర్వకార్యాణి గణనాథ
ప్రసాదతః। పుత్రపౌత్రాభివృద్ధిం చ గజాద్యైశ్వర్యమాప్నుయాత్॥

ఇతి స్కాందపురాణే వినాయకవ్రతకల్పస్సంపూర్ణః.

వినాయకవ్రత కథారంభః.

† శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకుండగు భగవంతుని సృష్టిని శ్రే
ష్ఠంబగు ఇబ్భరతఖండంబున నుత్తరభాగమునందు ఆర్యావర్తమను పుణ్యభూ

† సూతపౌరాణికున్ను చెప్పెడి సర్వవ్రతకథారంభంబునకుని దేపీకగా నెఱుంగు:

మిరియుప్పొచుండు. అందు కల్హార కేదారకరవీరజాజివిరజాజీ జపాపాటలీ కేతకీనాగపున్నాగమల్లికామాలతీవల్లీకకుస్తుకుసుమకసిందుమస్తమన్దార చంపకచాంపేయాద్యనేక పుష్పరాజవిరాజితంబును, నారికేళతాలహింతాలతమాలతక్కోలమాతులుంగకదళిఅశోకకపిత్థ అశ్వత్థాదివృక్షసహకారాద్యనేక వృక్షశోభితంబును, హంసకారండవచక్రవాకజలకుక్కుటకోకిలాద్యనేకపక్షికృతకోలాహలసమూహంబును, నిర్మలప్రవాహదమనీయసరోవరయుక్తంబును, ప్రాణాయామప్రత్యాహారధ్యానధారణసమాధ్యష్టాంగయోగనిష్ఠాగరిష్ఠహరిహరపూజామకరంద పానానందతుందిలహృదయారవిందమానివశ్య దివ్యాశ్రమవిలసితంబునగు నైమిశారణ్యంబు వెలయుచుండు. అందనేకధర్మశాస్త్ర పురాణేతిహాసంబుల జెప్పు పౌరాణికుండగు సూతుండు శౌనకాదిఋషుల కనేకశాస్త్రంబులుబోధించుచుండెను. ఇట్లుండ చంద్రవంశమునందుబుట్టినధర్మరాజు దైవయోగమువలన జ్ఞాతులచే రాజ్యమునుబోగొట్టుకొనిఅనేకవృక్షపక్షిమృగంబులుగలయడవిబ్రవేశించి అందువాయుభక్షకులుగను పర్ణభక్షకులుగను తపంబుచేయుచుండెడిమహాత్ములగుఋషులంజూచుచు సూతునియొద్దికిబోయిభార్యానుజులతోడ నమస్కరించిధర్మరాజిట్లనియె. ఓమహాత్మా! మేముజ్ఞాతులచేరాజ్యమునుసంపత్తులనుగోలుపోయివచ్చినారము. మీదర్శనమాత్రంబున సకలపాపంబులునశించె. మాయందుకృపగలిగిమరలరాజ్యాదులుగలుగునట్టియొకవ్రతంబానతీయవలయునని వేడగాసూతుండిట్లనియె. ధర్మరాజా! సమస్తపాపంబులంబోగొట్టిపుత్రపౌత్రాభివృద్ధి జేయురహస్యమైనయొకవ్రతముగలదు. దానినిదొల్లి సాంబశివుండు కుమారస్వామి కుపదేశించె. అదెట్లనిన: ప్రమథగణాధిసేవితంబును నానారత్నవిభూషితంబునునగు కైలాసపర్వతంబునందలి మందారవృక్షసమీపంబున స్వర్ణసింహాసనమునందు పరమశివుండు గూర్చుండియుండు నెడషణ్ముఖుండేతెంచియిట్లనియె. ఓనీలకంఠా! లోకంబుననుండుమనుజులేవ్రతంబుజేసినట్టులైన పుత్రపౌత్రాదులంజెంది సుఖంబుగనుందురో అట్టివ్రతంబును జెప్పుమనిన, శివుండు ఓకుమారస్వామీ! ఆయువును సర్వసంపత్తును వృద్ధిజేసెడి వినాయకవ్రతంబను వొకటిగలదు. ఆవ్రతంబును భాద్రపదమాస శుక్లపక్షచవితినాడు ప్రాతఃకాలంబున స్నానము జేసి శుచిర్భూతుండై నిత్యకర్మంబులు నెరవేర్చికొని తనశక్తికొలది బంగారుతోనైనను వెండితోనైనను లేకమట్టితోనైనను విఘ్నేశ్వరప్రతిమను జేసి గృహోత్తరప్రదేశంబునమంటపంబేర్పఱచి అష్టసంఖ్యగాని బియ్యముగానిబోసి అష్టదళపద్మం బేర్పఱచిగణేశప్రతిమను ప్రతిష్ఠించి శ్వేతగంధాక్షతపుష్పదూర్వలచేబూజించిధూపదీపము

సమర్పించి కుడుములు మొదలైనపిండివంటలును టెంకాయలు అరటిపండ్లు నే
రేడిపండ్లువెలగపండ్లుచెరకు మొదలైనఫలములను ప్రత్యేకముగాదీసుకుని
రువదియొకటిప్రకారమున్నైవేద్యము జేసినృత్తగీతవాద్యపురాణపఠనాదులతో
గణపతిపూజసమాప్తినొందించి యథాశక్తిగా వేదవిదులైనబ్రాహ్మణులకు
తాంబూలదక్షిణలిచ్చి బంధువులతోడఘృతపక్వములైనభక్ష్యభోజ్యాదుల
తో భుజింపవలయు. ఈప్రకారంబెవ్వడుగణపతిపూజచేయుచున్నాడో వానికి
గణపతిప్రసాదమువలనసకలకార్యములుసిద్ధించును. ఇందుకుసంశయము లేదు.
మరునాడుదయముననిద్రలేచిస్నానాదులంగావించి పునఃపూజయొనర్చి వారి
వారివిభవానుసారముగగణనాథునికిమౌంజీకృష్ణాజినదండయజ్ఞోపవీతకపుం
ఢలవస్త్రములనుసమర్పించి పురోహితునకు వస్త్రమాల్యదక్షిణతాంబూలం
బులనిచ్చి యితరవిప్రులనుదక్షిణతాంబూలభోజనాదులచే తృప్తులం జేయవ
లయు. కుమారస్వామీ! వ్రతములలోనుత్తమంబైనయీవ్రతరాజము మూ
డులోకములయందుప్రసిద్ధిజెంది గరుడగంధర్వకిన్నరకింపురుషాదులచేసదా
నాచరింపంబడినదనిస్కందునకుపరమశివుండుపదేశించెను. కావునఓధర్మరా
జా! నీవునునీవ్రతము జేసితివేని శత్రువులజయించిసుఖంబుగనుండుదువు. మఱి
యుదొల్లి ఈవ్రతంబును దమయంతిఆచరించి నలమహారాజునుబెండ్లాడెను.
శ్రీకృష్ణమూర్తిఆచరించి శమంతకమణితోడఁజాంబవతింబొందెను. అదెట్లుల
నినః సత్రాచిత్తనునరేంద్రుండు సూర్యునివరముచే శమంతకమణినిజెంది శ్రీ
కృష్ణదర్శనార్థమయి ద్వారకకుం బోవ సూర్యునివలె ప్రకాశించుచున్న శ
మంతకమణిని శ్రీకృష్ణమూర్తియడుగగా దానిని సత్రాజిత్తీయనొల్లక తనయిం
టికింబోయె. పిదప సత్రాజిత్తునితమ్ముఁడామణినిధరించికొని వేటకుంబోయె.
అచ్చట నొకసింహంబువానినివధియించి ఆమణినియెత్తుకొని బోవుచుండగా
నాసింహంబును జాంబవంతుండుహతంబొనర్చి ఆమణిని తనగుహకుందీసికొ
నిపోయె. యీవార్తలోకులకుం దెలియమిం జేసి శ్రీకృష్ణుండు సత్రాజిత్తునితమ్ము
నిందునిమి శమంతకమణినపహరించెననిచెప్పుకొనుచుండ శ్రీకృష్ణుండు తాను
వినాయకునిచేశపింపబడినచవితి చంద్రునిక్షీరఘటమునందుజూచుటచేతనకీర్తి
యపవాదంబుసంభవించెననిబలభద్రులతో జెప్పనతండుచవితిచంద్రునకువినా
యకుండేలశాపంబిచ్చెననియడుగగకృష్ణమూర్తియిట్లనియె. అన్నా! కైలాసం
బునఒకనాడువినాయకుండు కుబ్జరూపధరుండయిప్రకాశించుచుండ నతనిం
జూచిచంద్రుండుపనవ్వె. అంతవినాయకుండుచంద్రుంజూచి ఓరీ! నిన్నుచవితిది
నంబున నెవ్వరేనియుంజూచిరేని వారికపవాదముసిద్ధించుననిశపింప చంద్రుం

పతిథినుం త్రై ప్రార్థింప వినాయకుండు స్కందునకు సాంబశివు డానతిచ్చిన ప్రకారము భాద్రపదశుద్ధచతుర్థిదినమందు నన్ను యథావిధినర్చించి వ్రతంబు సలిపితేని అట్టివారికిసంభవించిన యపవాదములు తొలిగి శత్రుజయమును మోక్షసామ్రాజ్యసిద్ధియు పుత్రపౌత్ర గోమహిషాశ్వాభివృద్ధియుంగలుగునని వినాయకుండు చంద్రునకుం జెప్పె. అంతచంద్రుండు మొదలగువారీవ్రతంబును జేసిరి. ముని కృష్ణుండు బలభద్రునితో జెప్పె. బలభద్రుండు తనపురంబునం దెల్ల వారిచే నావ్రతంబు సల్పునట్లు జేసితాను నున్ కృష్ణమూర్తియు సదా నావ్రతంబొనర్చి వినాయకుని ప్రసాదము చే జాంబవంతుని యొద్దకుం బోనతండు జాంబవతియను తనకూతును కృష్ణమూర్తికిచ్చి వివాహము జేసి శమంతకమణియు నొసంగిన నారత్నమును వాసుదేవుండు సత్రాజిత్తునకిచ్చిన నతండు సత్యభామయను తనకూతును ఇవ్వగా దానిం బెండ్లాడి కృష్ణుండు సుఖంబుగనుండె. మరియు వృత్రాసురుని హతంబొనర్చునపు డింద్రుండును, సీతాదేవిని వెదకునపుడు శ్రీరాముండును, గంగను భూమికిదెచ్చునపుడు భగీరథుండును, అమృతోత్పాదనము సేయునపుడు దేవాసురులును, కుష్ఠవ్యాధి నివృత్తికొరకు సాంబుండును, సీవినాయకవ్రతము జేసిరి. నుడివిన ధర్మరాజును నీవ్రతంబు సలిపి శత్రువులజయించి రాజ్యంబునొంది సుఖంబుగనుండె. కావున మనస్సునతలచిన కార్యములన్నియు వినాయకవ్రతము సలుపుటవలన సిద్ధించుటచే గణేశుడు సిద్ధివినాయకుండని ప్రసిద్ధిజెందె. విద్యారంభకాలమున పూజించిన విద్యాలాభంబును జయార్థిజయమును పుత్రార్థిపుత్రులను బడయుదురు. విధవపూజించెనేని మఱియేడన్నమందును వైధవ్యమును పొందదు. కావున బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులు యథావిధిగా నీవ్రతం బాచరించిన శ్రీగణపతి యనుగ్రహముచే సకలైశ్వర్యములంబొంది సుఖంబుగనుందురు.

ఇతి శ్రీమత్త్రిపురసుందరీ కరుణాకటాక్ష వీక్షణ జనిత కాశ్యపగోత్ర పవిత్ర సీతారామాచార్యపుత్ర బహారు త్యాగరాయశాస్త్రి ప్రణీతం బైన స్కంద పురాణంబునందలి స్కందమహేశ్వర సంవాదరూపం బైన వినాయక వ్రతకథ ముగిసెను.

శ్రీ ర స్తు.

సరస్వతీవ్రతకల్పము.

ఏవంగుణవిశేషణవిశిష్టాయాం శుభతిథౌ మమ ధర్మార్థకామమోక్షచతుర్విధ ఫలపురుషార్థసిద్ధ్యర్థం సకలవిద్యాపారంగతత్వసిద్ధ్యర్థం సర్వేష్టప్రయుక్త శ్రీసరస్వతీదేవతాముద్దిశ్య శ్రీసరస్వతీదేవతాప్రీత్యర్థం కల్పోక్తప్రకారేణ యావచ్ఛక్తిధ్యానావాహనాది షోడశోపచారపూజాం కరిష్యే ఇతి సంకల్ప్య కలశపూజాంకుర్యాత్॥

పుస్తకేషుయతో దేవి క్రీడతేపరమార్థతః। తతస్తత్రప్రకుర్వీత ధ్యానమావాహనాదికం॥ ధ్యానమేవంప్రకుర్వీతసాధకోవిజితేంద్రియః। ప్రణవాసనమారూఢాం తదర్థత్వేననిశ్చితాం॥ అంకుశంచాక్షసూత్రంచ పాశంవీణాంచధారిణీం। ముక్తాహారసమాయుక్తాం మోదరూపాంమనోహరామ్॥ సితేనదర్పణాభేన వస్త్రేణోపరిభూషితాం। సుస్తనీం వేదవేద్యాంచచంద్రార్ధకృతశేఖరామ్॥ జటాకలాపసంయుక్తాం పూర్ణచంద్రనిభాననాం। త్రిలోచనాంమహాదేవీం స్వర్ణనూపురధారిణీమ్॥ కటకైస్స్వర్ణరత్నాఢ్యైర్ముక్తావలయభూషితాం। కంబుకంఠీంసుతామ్రోష్ఠీం సర్వాభరణభూషితామ్॥ కేయూరైర్మేఖలాద్యైశ్చద్యోతయంతీంజగత్త్రయమ్। శబ్దబ్రహ్మాత్మికాం దేవీం ధ్యానకర్మసమాహితః॥ ధ్యాయామి॥ అత్రాగచ్ఛజగద్వంద్యే సర్వలోకైకపూజితే। మయాకృతామిమాంపూజాంగృహాణజగదీశ్వరీ॥ ఆవాహయామి॥ అనేకరత్నసంయుక్తంసువర్ణేనవిరాజితం। ముక్తామణ్యంకితంచారుచాసనం తే దదామ్యహమ్॥ ఆసనం సమర్పయామి॥ గంధపుష్పాక్షతైస్సార్థం శుద్ధతోయేనసంయుతం। శుద్ధస్ఫటిక తుల్యాంగి పాద్యం తే ప్రతిగృహ్యతామ్॥ పాద్యం సమర్పయామి॥ భక్తాభీష్టప్రదే దేవి దేవదేవాదివందితే। ధాతృప్రియే జగద్ధాత్రి దదామ్యర్ఘ్యం గృహాణమే॥ అర్ఘ్యంసమర్పయామి॥ పూర్ణచంద్రసమానాభేకోటిసూర్యసమప్రభే। భక్తాసమర్పితంవాణిగృహాణాచమనీయకమ్॥ ఆచమనీయంసమర్పయామి॥ కమలభవనజాయేకోటిసూర్యప్రకాశే విశదశుచివిలాసేకోమలేహారయుక్తే। దధిమధుఘృతయుక్తం క్షీరరంభాఫలాఢ్యం సురుచిరమధుపర్కం గృహ్యతాందేవవంద్యే॥ మధుపర్కంసమర్పయామి॥ దధిక్షీరఘృతోపేతంశర్కరామధుసం

యుతం। పంచామృతస్నానమిదంస్వీకురుష్వమహేశ్వరీ॥ పంచామృతస్నానం సమర్పయామి ॥ శుద్ధోదకేనసుస్నానం కర్తవ్యంవిధిపూర్వకం। సువర్ణకలశానీతైర్నానాగంధసువాసితైః ॥ శుద్ధోదకస్నానంసమర్పయామి॥ శుక్లవస్త్రద్వయం దేవి కోమలంకుటిలాలకే। మయిప్రీత్యాత్వయావాణి బ్రహ్మాణి ప్రతిగృహ్యతామ్॥వస్త్రయుగ్మంసమర్పయామి॥ శబ్దబ్రహ్మాత్మికే దేవిశబ్దశాస్త్రకృతాలయే ॥ బ్రహ్మసూత్రంగృహాణత్వంబ్రహ్మశక్రాదిపూజితే ॥ యజ్ఞోపవీతం ॥ కటకమకుటహారైర్నూపురైరంగదాద్యైర్వివిధసుమణియుక్తైర్మేఖలారత్నహారైః। కమలదళవిలాసే కామదే సంగృహీష్వ ప్రకటితకరుణార్ద్రే భూరిశోభూషణాని॥ ఆభరణాని ॥ చందనాగరుకస్తూరి కర్పూరాద్యైశ్చసంయుతం ।గంధంగృహాణవరదేవిధిపత్నినమోస్తుతే॥గంధంసమర్పయామి॥అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీతండులనిర్మితాన్। గృహాణవరదేదేవిబ్రహ్మశక్తిశుభాక్షతాన్॥ అక్షతాన్ సమర్పయామి॥ నంద్యావర్తాదిపుష్పైశ్చమల్లికాభిర్మనోహరైః।కరవీరైర్మనోరమ్యైర్వకులైః కేతకైశ్శుభైః॥ పున్నాగైర్జాతికుసుమైర్మందారైశ్చసుశోభితైః। నీలోత్పలైశ్శుభైశ్చాన్యైస్తత్కాలతరుసంభవైః॥ కల్పితానిచమాల్యాని గృహాణామరవందితే॥ పుష్పైఃపూజయామి॥ అథాంగపూజా॥ బ్రహ్మణ్యైనమః-పాదౌపూజయామి ॥ బ్రహ్మణ్యమూర్తయేనమః-గుల్ఫౌపూజయామి॥ జగత్స్వరూపిణ్యైనమః-జంఘేపూజయామి॥ జగదాద్యాయైనమః-జానునీపూజయామి॥ చారువిలాసిన్యైనమః- ఊరూపూజయామి ॥ కమలభూమయేనమః - కటింపూజయామి ॥ జన్మహీనాయైనమః-జఘనంపూజయామి॥గంభీరనాభయేనమః-నాభింపూజయామి॥ హరిపూజ్యాయైనమః-ఉదరంపూజయామి ॥ లోకమాత్రేనమః-స్తనౌపూజయామి॥ విశాలవక్షసేనమః-వక్షస్థలంపూజయామి ॥ గానవిచక్షణాయైనమః-కంఠంపూజయామి ॥ స్కంధప్రపూజ్యాయైన-స్కంధౌపూజయామి॥ఘనబాహవేనమః-బాహూపూజయామి॥ పుస్తకధారిణ్యైనమః-హస్తౌపూజయామి॥శ్రోత్రియబంధవేనమః-శ్రోత్రంపూజయామి॥ వేదస్వరూపాయైనమః- వక్త్రంపూజయామి ॥ సునాసాయైనమః-నాసికాంపూజయామి॥ బింబసమానోష్ఠ్యైనమః-ఓష్ఠౌపూజయామి॥ కమలచక్షుషేనమః-నేత్రేపూజయామి॥తిలకధారిణ్యైనమః-ఫాలంపూజయామి॥ చంద్రమూర్తయేనమః-చికురాన్ పూజయామి ॥ సర్వప్రదాయై-శ్రీసరస్వత్యైనమః-శిరఃపూజయామి॥ బ్రహ్మరూపిణ్యైనమః-సర్వాణ్యంగానిపూజయామి॥

ఇదివరకెవరును ముద్రింపని సరస్వతీస్తోత్రకమును చేర్చియున్నాము చూడుడు.

అథ సరస్వత్యష్టోత్తర శతనామపూజా.

సరస్వత్యై నమః	విమలాయ	సుభద్రాయ	కలాధారాయ
మహామాయాయ	విశ్వాయ	సురపూజితాయ	వాగ్దేవ్యై
వరప్రదాయ	విద్యున్మాలాయ	సువాసిన్యై	వరారోహాయ
శ్రీప్రదాయై	వైష్ణవ్యై	సునాసాయై	వారాహ్యై
పద్మనిలయాయ	చంద్రికాయ [తా	వినిద్రాయ	వారిజాసనాయ
పద్మాక్ష్యై	చన్ద్రలేఖావిభూషి	పద్మలోచనాయై	చిత్రాంబరాయ
పద్మవక్త్రాయై	సావిత్ర్యై	విద్యారూపాయై	చిత్రగంధాయ
శివానుజాయై	సురసాయ	విశాలాక్ష్యై	చిత్రమాల్యవిభూ
పుస్తకహస్తాయై	దేవ్యై	బ్రహ్మజాయాయై	షితాయ
జ్ఞానముద్రాయై	దివ్యాలంకారభూ	మహాబలాయై	కాంతాయ
రమాయై	వాగ్దేవ్యై [షితా	త్రయీమూర్త	కామప్రదాయ
కామరూపిణ్యై	వసుదాయ	త్రికాలజ్ఞాయై (యే	వంద్యాయ [యి
మహావిద్యాయై	తీవ్రాయ	త్రిగుణాయ	రూపసౌభాగ్యదా
మహాపాతకనాశి	మహాభద్రాయ	శాస్త్రరూపిణ్యై	శ్వేతాసనాయ
మహాశ్రయాయై	మహాబలాయ	శుంభాసురప్రమథి	నీలభుజాయ [తా
మాలిన్యై	భోగదాయ	శుభదాయ [న్యై	శ్వేతస్తనసుపూజి
మహాభోగాయై	భారత్యై	సర్వాత్మకాయ	రక్తమధ్యాయ
మహాభుజాయై	భామాయ	రక్తబీజనిహంత్ర్యై	నీలజంఘాయ
మహాభాగాయై [న్యై	గోవిందాయ	చాముండాయ	నిరంజనాయ
మహోత్సాహా	గోమత్యై	అంబికాయ	చతురానన సా
దివ్యాంగాయై	జటిలాయ	ముణ్డాకాయ	మ్రాజ్యాయ
సురవందితాయై	వింధ్యవాసాయ	ప్రహరణాయ [నా	చతుర్వర్గ ఫలప్ర
మహాకాళ్యై	చండికాయై	ధూమ్రలోచనమర్ద	దాయ
మహాపాశాయ	బ్రాహ్మ్యై	సర్వదేవస్తుతాయ	హంసాసనాయ
మహాకారాయ	బ్రహ్మజ్ఞానైకసాధ	సౌమ్యాయ [తా	బ్రహ్మవిష్ణుశివాత్మి
మహాంకుశాయ	సౌదామిన్యై [నా	సురాసురనమస్కృ	కాయ
పీతాయ	సుధామూర్తయే	కాళరాత్ర్యై	శ్రీసరస్వత్యై నమః

ఇత్యష్టోత్తర శతనామపూజాం సమర్పయామి.

దశాంగం గుగ్గులూపేతం సుగంధం చ మనోహరం । ధూపం గృహాణ కల్యాణి భక్తిం త్వయ్యచలాం కురు॥ ధూపమాఘ్రాపయామి॥ ఘృతాక్తవర్తి

త్రైలోక్యదీపితం దీపమంబికే। గృహాణ చిత్స్వరూపే త్వం కమలాసనవల్లభే॥ దీపం
దర్శయామి ॥ అపూపాన్ వివిధాన్ స్వాదూన్ శాలిపిష్టోపపాచితాన్ । మృ
దులాన్ గుడసమ్మిశ్రాన్ సజీరకమరీచికాన్॥ కదళీపనసామ్రాణాం సుపక్వా
ని ఫలానిచ। కందమూలవ్యంజనాదిసోపదంశమనోహరం॥ అన్నం చతుర్విధో
పేతం క్షీరాన్నం సఘృతం దధి। శీతోదకంచ సుస్వాదు కర్పూరైలాదివాసితం॥
భక్ష్యభోజ్యసమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం॥ నైవేద్యం సమర్ప
యామి ॥ తాంబూలంచ సకర్పూరం పూగనాగదళైర్యుతం ॥ గృహాణ దేవ
దేవేశి తత్స్వరూపిణి నమోస్తుతే॥ తాంబూలం సమర్పయామి॥ నీరాజనం గృహా
ణ త్వం జగదానందదాయినీ। జగత్తిమిరమార్తాండమండలే తే నమోనమః॥
నీరాజనం సమర్పయామి ॥ శారదే లోకమాతస్త్వమాశ్రితాభీష్టదాయినీ।
పుష్పాంజలిం గృహాణ త్వం మయా భక్త్యా సమర్పితమ్॥

యా కుందేందుతుషారహారధవళా యా శుభ్రవస్త్రావృతా । యా వీ
ణావరదండమండితకరా యా శ్వేతపద్మాసనా।యా బ్రహ్మాచ్యుతశంకరప్రభృ
తిభిర్దేవైస్సదా పూజితా। సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేషజాడ్యాపహా॥

మంత్రపుష్పం సమర్పయామి ॥ పాహి పాహి జగద్వంద్యే నమస్తే భక్త
వత్సలే। నమస్తుభ్యం నమస్తుభ్యం నమస్తుభ్యం నమోనమః॥ చతుర్దశప్రదక్షిణ
నమస్కారాన్ సమర్పయామి॥ పాశాంకుశధరా వాణీ వీణాపుస్తకధారిణీ। మమ
వక్త్రే వసేన్నిత్యం దుగ్ధకుందేందునిర్మలా । చతుర్దశసువిద్యాసు రమతే యా
సరస్వతీ। చతుర్దశసు లోకేషు సా మే వాచి వసేత్సదా॥ ప్రార్థనా॥ లడ్డుకాన్ ఘృ
తసంయుక్తాన్ చతుర్దశ మనోహరాన్ । సదక్షిణంచ తాంబూలముత్తమా
య ద్విజాతయే । సరస్వతి నమస్తుభ్యం వరదే భక్తవత్సలే। ఉపాయనం ప్రదా
స్యామి విద్యావృద్ధిం కురుష్వ మే ॥ భారతీ ప్రతిగృహ్ణాతు భారతీ యం దదాతి చ।
భారతీ తారకోభాభ్యాం భారత్యై తే నమోనమః॥ ఇతి పూజావిధానం.

అథ కథారంభః.

శ్రీసూతః ॥ శృణుధ్వం మునయస్సర్వే వ్రతానాముత్తమం వ్రతం । దు
ర్గాలక్ష్మీమహాదేవ్యః పూజనీయాః ప్రయత్నతః॥ ఆశ్వయుజ్మాసి సంప్రాప్తే ప్రతి
పన్మూలభవాసరే। తదారభ్య ప్రయత్నేన నవరాత్రిషు పూజయేత్ ॥ అథ వా మూ
లనక్షత్రే సమారభ్య ప్రపూజయేత్ । తత్రాప్యశక్తో విప్రేంద్ర నవమ్యాం తు
ప్రపూజయేత్ ॥ ఏతద్వ్రతం నరః కృత్వా సర్వసిద్ధిమవాప్నుయాత్ । నిత్యైశ్వర్య
సమాయుక్తో దుర్గాలోకమవాప్నుయాత్ ॥ ఋషయః॥ పురా కేన కృతం హ్యే
తత్ కేన ప్రాప్తం మహత్సుఖం। ఏతద్బ్రూహి మహాభాగ కృపాస్మాసు తవాస్తి చేత్ ॥

శ్రీసూతః॥ శ్రోతవ్యంచప్రయత్నేన కృతంవ్రతమనుత్తమం। పురాకృతయుగే
హ్యాసీత్ సుకేతురితివిశ్రుతః॥ రాజాపరమధర్మాత్మా ప్రజాపాలనతత్పరః।
నిత్యైశ్వర్యసమాయుక్తో హస్త్యశ్వరథసంకులః॥ తస్యభార్యావిశాలాక్షీ
సురూపాప్రాప్తయౌవనా। సాభూన్నామ్నాసువేదీతి సర్వమంగళసంయు
తా॥ సర్వరాష్ట్రేషుదుర్భిక్షం నభయంచాస్యవిద్యతే।ఏవంప్రవర్తమానస్య
జ్ఞాతీనాం కోఽధమాగమత్॥ సోపిరాజామహాభాగో చతురంగబలాన్వితః।
జ్ఞాతయో యత్రవర్తంతే తత్రయాత్రాంచకారహ॥ ప్రయయౌజ్ఞాతయో
యత్ర సుకేతుస్తత్రతైస్సహ। సుయుద్ధంకృతవాన్ రాజా తైస్సర్వంచ
వినాశితం॥ పలాయమానస్యతతో సువేదీసహసాభయాత్। భర్త్రాఽసా
కంసమాగత్య వనాంతరముపాగమత్॥ వనాంతరంప్రవిశ్యాథ గహ్వరం
వనమావిశత్। నిరన్నౌక్షుధితౌశ్రాంతౌ క్షుత్క్షామేనచసంయుతౌ। శరనిర్భి
న్నగాత్రస్తు సరాజారోగతాంగతః॥ నచచారయితుంశక్తా పతియుక్తావనాం
తరే। సాపిదుఃఖేనమహతా విలాపసుదుఃఖితా॥ సాపిస్కంధేవాహయిత్వా
విచచారవనాద్వనం। తస్యాశ్శోకంనాశయితుం మునిరాంగిరసోభ్యగాత్॥
దృష్ట్వాతుశోకసంతప్తాం పతివాహభరాన్వితాం। దయాళురాహతాంవీక్ష్య
మాకోదీర్భద్రమస్తుతే॥ కౌయువాందంపతీయాతౌ బహుదుఃఖసమన్వితౌ।
రాజ్యబంధుజనైర్హీనౌ క్షుత్క్షామేనచపీడితౌ॥ ఏకాకినౌసమాయాతౌ కిం
కార్యంవనగహ్వరే। ఏతద్బ్రూహిమహాభాగే మాశోకంకర్తుమర్హసి। రక్షి
ష్యామివసందేహః ఘోరదుఃఖార్ణవాదహం॥ సువేద్యువాచ॥ భగవన్ దేవ
దేవేశ మునినాథమహామతే।రాజ్యబంధువిహీనోయం స్వజనైశ్చనిరాకృతః॥
కేనోపాయేనవైబ్రహ్మన్ స్వరాజ్యంకేనహేతునా। పుత్రసంపత్తిమేవాథ
ప్రాప్నుయాత్కేనవై సుఖమ్॥తద్బ్రూహిమేమహాభాగకృపాళోదీనవత్సల॥
ఆంగీరసఉవాచ॥ శీఘ్రమేహిమయాసాకం పంచవట్యాఃశుభేతటే। దుర్గా
స్థానంమహాక్షేత్ర మత్రసన్నిహితాసదా॥ తస్యాంసంపూజ్యతేదేవీ పుత్ర
పౌత్రాదిసంపదః। రాజ్యంచమహదైశ్వర్యం పునఃప్రాప్తోభవిష్యతి॥ సాపి
తద్వచసంశ్రుత్వా చకారగమనేమతిమ్। స్వపతింవాహయిత్వాథ తేనసా
కంయమునాముదా॥ తతస్సుదూరమధ్వానం గత్వాపంచవటీతటమ్। తత్ర
స్నానంకృతవతీ పత్యాచసహ వేదికా॥ తద్రాహ్మణేనసంయుక్తా దుర్గాదేవీం
సరస్వతీం। అంగీరసోమహాతేజాః కారయామాసపూజనం॥ ప్రతిపత్తుసమా
రభ్య సప్తమ్యంతంసుభక్తితః। కుంకుమాగరుకస్తూరీ కర్పూరైశ్చసమన్విత
మ్॥ నానావిధైస్సుపుష్పైశ్చ రక్తవస్త్రాదిభిఃక్రమాత్। పూజయిత్వాను

హా దేవీం షోడశైరుపచారకైః ॥ దశమే హని సంప్రాప్తే ప్రాతస్నాత్వా మహామతిః । హవిసంకాశమానేన పాయసాన్నేన మంత్రితం ॥ దుర్గాం దేవీతిమంత్రేణ చకారహవనంముదా । అంగీరసమ్మహాభాగం దంపతిపూజనంముదా ॥ వస్త్రదానాన్యథోకృత్వా బ్రాహ్మణానాంవిశేషతః । వ్రతంసమాప్యవిధివదాశ్రమంపునరాగమత్ ॥ తస్యవ్రతస్యమాహాత్మ్యాదంతర్వత్నీబభూవహా। దశమేమాసిసంప్రాప్తే సుషువేలోకసుందరం॥ పుత్రసంజననంద్రుష్ట్వా ఋషిరాంగీరసోమునిః । జాతకర్మాదిసంస్కారం చకార భగవాన్ ఋషిః ॥ సూర్యప్రతాపనామేతి నామతస్య చకారహా। శుక్లపక్షే యథాచంద్రో వర్థతేచదినేదినే ॥ తథైవవర్థతే బాలో మాత్రాపిత్రాచపోషితః । సబాలోయౌవనంప్రాప్తో సర్వశాస్త్రవిశారదః ॥ ఋషిదత్తప్రభావేన మహాబలపరాక్రమః । బాలశ్శస్త్రాస్త్రసంపన్నో హ్యనుజ్ఞాస్యమహాఋషేః ॥ సగత్వాశత్రుదేశంతు సుయుద్ధంకృతవాన్ తదా। తేనధ్వస్తంశత్రుసైన్యం పలాయనపరంహ్యభూత్ ॥ స్వరాజ్యంప్రాప్తవాన్ బాలో మాత్రాపిత్రాసమన్వితః । వర్షేవర్షేచసాదేవ్యా శ్చకారైతద్వ్రతంశుభం॥ తేన పుణ్యప్రభావేన పుత్రపౌత్రాదిసంయుతా। ఇహసౌఖ్యం సమాసాద్య పరత్రచశుభాంగతిం ॥ తస్మాదేతద్వ్రతంకార్యం సర్వవర్ణాశ్రమాదిభిః। యేచ శృణ్వంతిసతతం శ్రావయంతిచయేనరాః । తేసర్వేపాపనిర్ముక్తాః యాస్యంతిపరమాంగతిం॥

ఇతి శ్రీస్కాందపురాణే సరస్వతీవ్రతకల్ప స్సంపూర్ణః.

శ్రీసరస్వత్యైనమః.

శమీప్రార్థనా॥ దశమీసాయాహ్నే శమీపూజాంకృత్వా తదనంతరంధ్యాయేత్ ॥ ధ్యానమంత్రః॥ శమీశమయతేపాపం శమీశత్రువినాశినీ। అర్జునస్యధనుర్ధారీ రామస్యప్రియదర్శినీ॥౧॥శమీంకమలపత్రాక్షీం శమీం కటకధారిణీం। ఆరోహతుశమీంలక్ష్మీం నృణామాయుష్యవర్ధనీం॥ ౨॥ నమోవిశ్వాసస్మృతాయ పార్థశస్త్రాస్త్రధారిణే। త్వత్తఃపత్రం ప్రతీచ్ఛామిసదా విజయదాభవ॥ 3॥ ధర్మాత్మాసత్యసంధశ్చ రామోదాశరథిర్యది । పౌరుషే చాప్రతిద్వంద్వ శ్శరైనంజహిరావణం॥ ౪॥అమంగళానాంశమనీం దుష్కృతస్యచనాశినీం । దుస్స్వప్నహారిణీంధన్యాం ప్రపద్యేహం శమీంశుభాం॥ ఇతి నమస్కారః.

సరస్వతీవ్రతకథ.

సూతుండు శౌనకాదులంజూచి యిట్లనియె.మహర్షులారా! యింకొక యుత్తమమైనవ్రతంబు జెప్పెద వినుండు. ఆశ్వయుజమాసశుక్లపక్షపాడ్య

మి మొదలుకొని తొమ్మిదిరాత్రులు దుర్గాలక్ష్మీసరస్వతులం బూజింపవలయు. లేక మూలానక్షత్రము మొదలుకొని నైన పూజ సేయవలయు. అట్లు జేయుటకును నశక్తుండయ్యె నేని నవమినాడైనను బూజింపవలయు. మఱియు నీవ్రతం బాచరించువా రిహలోకంబున నిరంతరైశ్వర్యసంపన్నులై పరంబున దుర్గాలోకంబు జెందుదురనిన ఋషివర్యులు సూతుం గాంచి మహాత్మా! తొల్లి యీవ్రతంబు నెవ్వ రాచరించి సుఖంబు జెందిరి యని అడుగగా సూతుండు ఋషులారా! కృతయుగమునందు మహాధార్మికుండును, ప్రజాపాలనసమర్థుండును, నిత్యైశ్వర్యసమాయుక్తుండును, రథగజతురగసహితుండును నగు సుకేతుండను రాజుగలడు. అతనికి సౌందర్యగాంభీర్యయౌవనసంపన్నురా లగు సువేదియను భార్యగలదు. అట్టి వనితామణితోడంగూడి ధర్మంబుతప్పక ప్రజాపాలనంబొనర్చుటచే క్షామంబును శత్రువులవలన భయంబును లేకుండెను. ఇట్లుండ అన్నరేంద్రునకును అతనిజ్ఞాతులకును విరోధము సంభవించినందున యుద్ధసన్నద్ధుండై శత్రువు లుండుస్థలంబునకుబోయి గదాశక్తి భిండివాల తోమరముసలముద్గరప్రాసపట్టిసాద్యాయుధంబులచే యుద్ధంబొనర్చె. అఘోరంబగు యుద్ధంబున సుకేతుండు శత్రువులచే గొట్టంబడి నిలువంజాలక పరుగెత్తిపోవుచుండెను. ఇట్లు పోవుచుండెడి సుకేతుని సతిని భార్యగాంచి ఓహో మనపురుషుండు యుద్ధంబున నిలువనేరక బరుగిడుచుండునపుడు మన మిచట నిలువందగదని ఆసువేదియును భర్తననుసరించిపోయెను. ఇట్లిరువురు బహుమారంబరిగి యొకవనగహ్వరంబుం బ్రవేశించి క్షుద్బాధాపీడితులగుచు నివసించియుండ కొద్దిరోజుల కారాజశ్రేష్ఠుడు వ్యాధిపీడితుండై నడుచుటకు నగాశక్తిలేకయుండెను. అంత నారాజపత్ని మిగుల దుఃఖాక్రాంతురాలై మగనిని తనతొడమీదనిడుకొని శోకింపుచు నవ్వనంబున సంచరింపుచుండ ఆంగీరసమహర్షి అవ్వనితామణియొద్దికివచ్చి యిట్లనియె. ఓనారీతిలకమా! నీకు క్షేమంబుగలుగుగాక. దంపతులుగానుండెడు మీ రెవ్వరు? యెచ్చోటనుండువారు? యిచ్చోటికేలవచ్చితిరి? రాజ్యంబును బంధుజనంబులను వదలి యొంటరిగా నాకలిచే బీడింపబడుచు నీవనంబునం దేల సంచరింపుచున్నారు. అనియడుగ నమ్మగువయు మారాడుటకు నోరాడక బొటబొట కన్నీరునించి హోరుమని యెలుంగెత్తి వెక్కి వెక్కి ఏడ్వదొడంగె. అంత నమ్ముని యోవనితారత్నమా! వ్యసనంబునొందకుము. లోకంబున మనుజులు వ్యసనంబునొందుటచే నేకార్యంబును సాధింపంబోరు. కావున మీదుఃఖంబును బోకడచెదం జెప్పుమని దుఃఖోపశమనం

బొనర్చియుచుండగా నాసువేదియిట్లనియె. మునినాథా! యీనరవరుండు నా పెని
మిటి. ఇతండు రాజ్యపరిపాలనము జేయవచ్చుచుండ కొందఱురాజులకు ఇతనికిని
జ్ఞాతులకును విరోధము సంభవించె. అంత ఇరువైపులవారును మహాయుద్ధం
బొనర్చిరి. ఆయుద్ధంబున శత్రువులు మిగులబలపరాక్రమశాలు లగుటం
జేసి ముసలముద్గరప్రాసపట్టిసాద్యాయుధంబులను మద్భర్తపై ప్రయోగింప
యితండు ఆబాణంబుల దెబ్బలకోర్వంజాలక రాజ్యంబునందాశవదలి
యరణ్యంబునకు బరుగెత్తివచ్చుచుండ నేనుంగూడవచ్చినాను కావున నో మ
హాత్మా! మరల మాకు రాజ్యంబును పుత్రసంతానంబును గలుగుటకు
యుపాయంబును జెప్పుండని యనేకవిధంబుల బ్రార్థింప ఆంగీరసమహర్షి
యిట్లనియె. ఓపుణ్యవతీ! నీవునాతోడంగూడరమ్ము. ఇదో అతిసమీపంబున
పంచవటీతటంబునందు దుర్గాక్షేత్రంబున్నయది. అచ్చట దుర్గాదేవిసన్నిహి
తురాలై యున్నది. అమ్మహాదేవిని నీవు భక్తియుక్తురాలవై బూజించిన నీకు
మరల రాజ్యంబును పుత్రపౌత్రాదిసంపదయును గలుగునని చెప్పిన యా
సువేది భర్తనుమోసుకొని యాంగీరసమహర్షితో గూడంబోయి పంచవటీ
తటంబుచేరె. అంతఆంగీరసమహర్షి యాసువేదిని భర్తతోడస్నానము జేయు
మనిన నప్పతివ్రతయు స్నానంబు జేసి వస్త్రంబులను నెండ వేసి కట్టుకొని వచ్చిన
తోడనే ఆంగీరసమహర్షి సువేదిచే దుర్గాసరస్వతీదేవతలను షోడశోపచార
ములతో పూజ జేయించెను. ఇట్లుసువేది పాడ్యమిమొదలుకొని తొమ్మిదిదిన
ములు పూజ జేసి పదియవదినంబునా డుదయంబుననే మేల్కాంచి స్నానము
జేసిపాయసాన్నముచే దుర్గాదేవియనెడుమంత్రంబు నుచ్చరింపుచు హావనం
బొనర్చి యాంగీరసమహర్షికి దంపతీపూజ జేసి వారి యనుగ్రహమువలన దశ
దానాది వివిధదానములం జేసి యథావిధిగ వ్రతంబును పరిసమాప్తిబొందించి
ఆంగీరసమహర్షితోడ వారియాశ్రమంబునకు నాసువేది భర్తతోడంబోయి
కొన్నిదినంబులు సుఖంబుగ వాసము జేయుచుండగ దుర్గాసరస్వతీవ్రతం
బొనర్చినమాహాత్మ్యంబువలన నాసువేది గర్భంబుధరియించి పదియవమా
సంబున నొకసుపుత్రునింగనెను. అంతట యాంగీరసమహర్షి యబ్బాలునకు
జాతకర్మాదిసంస్కారంబు లొనర్చి సూర్యప్రతాపుండను పేరుపెట్టించి యై
దేండ్లు వెళ్ళగానే విద్యాభ్యాసము జేయించెను. అంత ఆబాలుండును సక
లశస్త్రాస్త్రవిద్యలు నేర్చుకొని యౌవనంబువచ్చినతోడనే మహర్షిచే నను
జ్ఞంగైకొని శత్రువులపైకి యుద్ధంబునకుబోయి ముసలముద్గరాద్యాయుధ
ములం బ్రయోగించిన శత్రువులు యీబాలుండగు సూర్యప్రతాపునితోడం

ఘోరాంధనరకమునకుఁ బోయిరి. తోడనే నాబాలుండును తనరాజ్యంబును మరలం జెంది తలితండ్రులం దోడ్కొనిపోయి సుఖంబుగ రాజ్యపరిపాలనం బొనర్చుచుండెను. సువేదియును ప్రతివత్సరంబును దుర్గాసరస్వతులం బూజింపుచు యిహలోకంబున పుత్రపౌత్రాదిసంపదలతోడం గూడుకొని సుఖంబుగనుండి యంతంబున స్వర్గముం బొందెను. కావున నీవ్రతంబును బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులును జేయందగు. మఱియు నీకథను వినువారును పఠించువారును సకలపాపవిముక్తులై యిహలోకంబున సర్వసుఖంబుల ననుభవించి యంతంబున పరమపదంబు నొందుదురు.

ఇది శ్రీమత్త్రిపురసుందరీకరుణాకటాక్షవీక్షణజనిత కాశ్యపగోత్రపవిత్ర బహూరు సీతారామార్యపుత్ర బహూరు త్యాగరాయశాస్త్రి ప్రణీతంబైన స్కాందపురాణంబునందలి సరస్వతీవ్రతకథ ముగిసెను.

శ్రీ రస్తు.

వరలక్ష్మీవ్రతకల్పము.

ఏవంగుణ విశేషణ విశిష్టాయామస్యాం - శుభతిథౌ-అస్మాకం సహకుటుంబానాం - క్షేమస్థైర్య విజయాయురారోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం-ధర్మార్థకామమోక్ష చతుర్విధపురుషార్థసిద్ధ్యర్థం- ఇష్టకామ్యార్థసిద్ధ్యర్థం-సత్సంతానసౌభాగ్యశుభఫలావాప్త్యర్థం - వర్షేవర్షేప్రయుక్త వరలక్ష్మీముద్దిశ్య వరలక్ష్మీప్రీత్యర్థం-భవిష్యోత్తరపురాణ కల్పోక్తప్రకారేణ యావచ్ఛక్త్యధ్యానావాహనాది షోడశోపచారపూజాంకరిష్యే - తదంగత్వేన కలశపూజాంకరిష్యే-కలశేగంధపుష్పాక్షతైరభ్యర్చ్య కలశస్యోపరిహస్తంనిధాయ॥ శ్లో॥కలశస్యముఖేవిష్ణుః కంఠేరుద్రస్సమాశ్రితః।మూలేతత్రస్థితో బ్రహ్మమధ్యేమాతృగణాస్స్మృతాః ॥ కుక్షౌతుసాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా। ఋగ్వేదోథయజుర్వేద స్సామవేదోహ్యథర్వణః॥ అంగైశ్చసహితాస్సర్వే కలశాంబుజసమాశ్రితాః । ఆయాంతులక్ష్మీపూజార్థం దురితక్షయకారకాః॥గంగేచయమునేచైవ గోదావరిసరస్వతీ। నర్మదేసింధుకావేరీ జలేస్మిన్ సన్నిధింకురు॥ ఏవంకలశపూజాంకుర్యాత్ - ఆదౌగణాధిపతిపూజాంకుర్యాత్ ॥ అనంతరంవరలక్ష్మీపూజామారభేత్ ॥ వరలక్ష్మీధ్యానం॥ పద్మాసనేపద్మకరే సర్వలోకైకపూజితే। నారాయణప్రియేదేవీ సుప్రీతాభవసర్వదా॥ షోడశోపచారపూజాప్రారంభః॥ క్షీరోదార్ణవసంభూతే కమలేకమలాలయే। సుస్థిరాభవమేగేహే సురాసురనమస్కృతే॥ శ్రీవరలక్ష్మీదేవతాయైనమః॥ ధ్యాయామి॥ సర్వమంగళమాంగల్యే విష్ణువక్షస్థలాలయే । ఆవాహయామి దేవిత్వాం సుప్రీతాభవసర్వదా॥ ఆవాహయామి॥ సూర్యాయుత నిభస్ఫూర్తే స్ఫురద్రత్నవిభూషితం । సింహాసనమిదం దేవీ స్థీయతాంసురపూజితే ॥ రత్నసింహాసనం సమర్పయామి ॥ శుద్ధోదకంచపాత్రస్థం గంధపుష్పాదిమిశ్రితం । అర్ఘ్యందాస్యామి తే దేవీ గృహాణసురపూజితే॥ అర్ఘ్యంసమర్పయామి ॥ సువాసితజలంరమ్య సర్వతీర్థసముద్భవం। పాద్యంగృహాణ దేవిత్వం సర్వదేవనమస్కృతే ॥ పాద్యంసమర్పయామి॥ సువర్ణకలశానీతం చందనాగరుసంయుతం । గృహాణాచమనం దేవీ మయాదత్తం శుభప్రదే ॥ ఆచమనీయంసమర్పయామి ॥ పయోదధిఘృతోపేతం

శర్కరా మధుసంయుతం । పంచామృతస్నానమిదం గృహాణకమలాలయే॥ పంచామృతస్నానంసమర్పయామి॥ గంగాజలంమయానీతం మహాదేవశిరస్థితం । శుద్ధోదకస్నానమిదం గృహాణవిధుసోదరి ॥ శుద్ధోదకస్నానంసమర్పయామి ॥ సురార్చితాంఘ్రియుగళే దుకూలవసనప్రియే।వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణహరివల్లభే॥ వస్త్రంయుగ్మంసమర్పయామి ॥ కేయూరకంకణేదివ్యే హారనూపురమేఖలాః । విభూషణాన్యమూల్యాని గృహాణ ఋషిపూజితే॥ ఆభరణానిసమర్పయామి॥ తప్తహేమకృతంసూత్రం ముక్తాదామవిభూషితం । ఉపవీతమిదం దేవీ గృహాణత్వంశుభప్రదే ॥ ఉపవీతంసమర్పయామి॥ కర్పూరాగరుకస్తూరీ రోచనాదిభిరన్వితం । గంధందాస్యామ్యహందేవీ ప్రీత్యర్థంప్రతిగృహ్యతాం॥ గంధంసమర్పయామి॥ అక్షతాన్ ధవళాన్ దేవీ శాలియాన్ తండులాన్ శుభాన్ । హరిద్రాకుంకుమోపేతాన్ గృహ్యతామబ్ధిపుత్రికే॥ అక్షతాన్ సమర్పయామి ॥ మల్లికాజాతికుసుమై శ్చంపకైర్వకుళై స్తథా। శతపత్రైశ్చకల్హారైః పూజయామిహరిప్రియే ॥ పుష్పాణి పూజయామి॥ అథాంగపూజా॥ చంచలాయనమః- పాదౌపూజయామి॥చపలాయనమః-జానునీపూజయామి॥పీతాంబరధరాయనమః-ఊరూపూజయామి॥ కమలవాసిన్యైనమః-కటింపూజయామి॥ పద్మాలయాయైనమః- నాభింపూజయామి॥ మదనమాత్రేనమః- స్తనౌపూజయామి॥ లలితాయనమః-భుజద్వయంపూజయామి॥ కంబుకంఠ్యైనమః-కంఠపూజయామి॥సుముఖాయనమః-ముఖంపూజయామి॥శ్రియైనమః-ఓష్ఠౌపూజయామి॥సునాసికాయనమః- నాసికాంపూజయామి॥ సునేత్రైనమః- నేత్రేపూజయామి॥ రమాయైనమః-కర్ణౌపూజయామి॥కమలాయనమః-శిరఃపూజయామి॥వరలక్ష్మ్యైనమః-సర్వాంగానిపూజయామి॥

అథాష్టోత్తర శతనామపూజా.

ప్రకృత్యైనమః	నాచేనమః	హిరణ్మయ్యై	వసుధాయై
వికృత్యై	పద్మాలయాయై	లక్ష్మ్యై	వసుధారిణ్యై
విద్యాయై [దాయై	పద్మాయై	నిత్యపుష్టాయై	కమలాయై
సర్వభూత హితప్ర	శుచయే	విభావర్యై	కాంతాయై
శ్రద్ధాయై	స్వాహాయై	అదిత్యై	కామాక్ష్యై [యై
విభూత్యై	స్వధాయై	దిత్యై	క్రోధసంభవా
సురభ్యై	సుధాయై	దీప్తాయై	అనుగ్రహ ప్రదా
పరమాత్మికాయై	ధన్యాయై	రమాయై	బుద్ధయే [యై

అనఘాయై	పద్మగంధిన్యై	దారిద్ర్యనాశిన్యై	హిరణ్య ప్రాకారా
హరివల్లభాయై	పుణ్యగంధాయై	ప్రీతపుష్కరిణ్యై	సముద్ర తనయా
అశోకాయై	సుప్రసన్నాయై	శాంతాయై	జయాయై [యై
అమృతాయై	ప్రసాదాభిముఖ్యై	శుక్ల మాల్యాంబ	మంగళాయై
దీప్తాయై	ప్రభాయై	శ్రియై [రాయై	దేవ్యై నమః
లోకవినాశిన్యై	చంద్రవదనాయై	భాస్కర్యై	విష్ణువక్షస్థలస్థితా
ధర్మనిలయాయై	చంద్రాయై [ర్యై	బిల్వనిలయాయై	విష్ణుపత్న్యై [యై
కరుణాలోకమా	చంద్ర సహోద	యశస్విన్యై	ప్రసన్నాక్ష్యై
[త్రేయై నమః	చతుర్భుజాయై	వసుంధరాయై	నారాయణ సమా
పద్మప్రియాయై	చంద్రరూపాయై	ఉదారాంగాయై	[శ్రితాయై
పద్మవాసాయై	ఇందిరాయై	హరిణ్యై	దారిద్ర్యధ్వంసిన్యై
పద్మాక్ష్యై	ఇందుశీతలాయై	హేమమాలిన్యై	దేవ్యై
పద్మసుందర్యై	ఆహ్లాదజనన్యై	ధనధాన్యనిధ్యై	సర్వోపద్రవ వారి
పద్మోద్భవాయై	పుష్ట్యై	సిద్ధయేన [యై	నవదుర్గాయై [ణ్యై
పద్మముఖ్యై [యై	శివాయై	స్త్రైణ సౌమ్యా	మహాకాళ్యై
పద్మనాభ ప్రియా	శివకర్యై	శుభవరాయై	బ్రహ్మవిష్ణు శివా
వరారోహాయై	సత్యై	నృపవేశ్మ గతాన	త్మికాయై
పద్మమాలా ధరా	విమలాయై	వరలక్ష్మ్యై [న్దాయై	త్రికాల జ్ఞాన సం
దేవ్యై [యై	విశ్వజనన్యై	వసుప్రదాయై	పన్నాయై
పద్మిన్యై	తుష్టయే	శుభాయై	భువనేశ్వర్యై నమ

దశాంగం గుగ్గులోపేతం సుగంధంచ మనోహరం। ధూపందాస్యామి దేవేశి వరలక్ష్మి గృహాణతం॥ ధూపం సమర్పయామి॥ ఘృతాక్తవర్తిసంయుక్త మంధకారవినాశకం। దీపందాస్యామి తే దేవి గృహాణముదితాభవ॥ దీపం సమర్పయామి॥ నైవేద్యం షడ్రసోపేతం దధిమధ్వాజ్యసంయుతం। నానాభక్ష్యఫలోపేతం గృహాణహరివల్లభే॥ నైవేద్యం సమర్పయామి॥ ఘనసారసుగంధేన మిశ్రితం పుష్పవాసితం। పానీయం గృహ్యతాం దేవి శీతలం సుమనోహరం॥ పానీయం సమర్పయామి॥ పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం। కర్పూరచూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం॥ తాంబూలం సమర్పయామి॥ నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం। తుభ్యం దాస్యామ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే॥ నీరాజనం సమర్పయామి॥ పద్మాసనే పద్మకరే సర్వలోకైకపూజితే। నారాయణప్రియే దేవి

సుప్రీతాభవసర్వదా॥ మంత్రపుష్పంసమర్పయామి॥ యానికానిచపాపాని జన్మాంతరకృతానిచ। తానితానిప్రణశ్యంతి ప్రదక్షిణపదేపదే॥ ప్రదక్షిణం సమర్పయామి॥ నమస్తేలోకజననీ నమస్తే విష్ణువల్లభే। త్రాహిమాంభక్త వరదే వరలక్ష్మ్యైనమోనమః॥ శ్రీవరలక్ష్మీదేవతాయైనమః - నమస్కారాన్ సమర్పయామి॥

అథ దోరగ్రంథిపూజా.

కమలాయైనమః-ప్రథమగ్రంథింపూజయామి॥ రమాయైనమః-ద్వితీయగ్రంథింపూజయామి॥ లోకమాత్రేనమః-తృతీయగ్రంథింపూజయామి॥ విశ్వజనన్యైనమః-చతుర్థగ్రంథింపూజయామి॥ మహాలక్ష్మ్యైనమః-పంచమగ్రంథింపూజయామి॥ క్షీరాబ్ధితనయాయైనమః - షష్ఠగ్రంథింపూజయామి॥ విశ్వసాక్షిణ్యైనమః-సప్తమగ్రంథింపూజయామి॥ చంద్రసోదర్యైనమః-అష్టమగ్రంథింపూజయామి॥ హరివల్లభాయైనమః-నవమగ్రంథింపూజయామి॥ దోరబంధనమంత్రః॥ బధ్నామిదక్షిణేహస్తే నవసూత్రంశుభప్రదం। పుత్రపౌత్రాభివృద్ధించ సౌభాగ్యం దేహిమేరమే॥ ఈమంత్రము పఠనము సేయుచు దోరముకట్టుకోవలసినది॥ వాయనవిధిః॥ ఏవంసంపూజ్యకల్యాణీం వరలక్ష్మీంస్వశక్తితః। దాతవ్యంద్వాదశాపూపం వాయనం హిద్విజాతయే॥ వాయనదానమంత్రః॥ ఇందిరాప్రతిగృహ్ణాతు ఇందిరావైదదాతిచ। ఇందిరాతారకోభాభ్యా మిందిరాయైనమోనమః॥ ఇతిపూజావిధానం సంపూర్ణం.

అథ కథా ప్రారంభః.

శ్లో॥ కైలాసశిఖరేరమ్యే నానాగణనిషేవితే। మందారవిటపిప్రాంతే నానామణివిభూషితే॥ పాటలాశోకపున్నాగ ఖర్జూరవకుళాన్వితే। కుబేరవరుణేంద్రాది దిక్పాలైశ్చనిషేవితే॥ నారదాగస్త్యవాల్మీకి పరాశరసమావృతే। రత్నపీఠేసుఖాసీనం శంకరంలోకశంకరం॥ ప్రపచ్ఛగౌరీసంతుష్టా లోకానుగ్రహకాంక్షయా॥ భగవన్ సర్వలోకేశ సర్వభూతహితేరత। యద్రహస్యమిదంపుణ్యం తదాచక్ష్వమమానఘ॥ ఈశ్వరఉవాచ॥ వ్రతానాముత్తమంనామ సర్వసౌభాగ్యకారణం। సర్వసంపత్ప్రదంశీఘ్రం పుత్రపౌత్రప్రవర్ధనం॥ వరలక్ష్మీవ్రతంనామ వ్రతముత్తమనోహరం। శుక్లే శ్రావణికేమాసే పౌర్ణమాస్యాంత్యభార్గవే॥ యదాతునారీవర్తేత వ్రతేతస్యాఃఫలంశృణు। విధినాకేనకర్తవ్యం తత్రకానామదేవతా। కథాంవారాధితాపూర్వం సాభూత్సంతుష్టమానసా॥ ఈశ్వరఉవాచ॥ వరలక్ష్మీ

వ్రతంపుణ్యం వక్ష్యామిశృణుపార్వతి । కుండినంనామనగరం సర్వమండన
మండితం ॥ హేమప్రాకారసంయుక్తం చామీకరగృహోజ్జ్వలం। తత్రా
భూద్బ్రాహ్మణీకాచి న్నామ్నాచారుమతీశ్రుతా ॥ పతిభక్తిరతాసాధ్వీశ్వ
శ్రూశ్వశురయోస్సదా । కళావతీసావిదుషీ సాంతంమంజుభాషిణీ । తస్యాః
ప్రసన్నచిత్తాయా లక్ష్మీస్స్వప్నగతాతదా । ఏహికల్యాణిభద్రంతే వర
లక్ష్మీసమాగతా । నభోమాసేపూర్ణిమాయాం నాతిక్రాంతేభృగోర్దినే।
మత్పూజాత్రకర్తవ్యా వరందాస్యామికాంక్షితం ॥ ఇత్యుక్త్వావరలక్ష్మీస్సా
తుష్టావపరయాముదా। సమస్తేసర్వలోకానాం జనన్యైపుణ్యమూర్తయే।
శరణ్యేత్రిజగద్వంద్యే విష్ణువక్షస్థలాలయే। త్వయావలోకితస్సద్యస్సధన్య
స్సగుణాన్వితః। సశ్లాఘ్యస్సకుటుంబీచ సశూరస్సచపండితః। జన్మాంతర
సహస్రేషు కిమ్మయాసుకృతంకృతం। అతస్త్వత్పాదయుగళం పశ్యామి
హరివల్లభే ॥ ఏవంస్తుతాసాకమలా ప్రాదాత్తస్యై బహూన్వరాన్ । తత
శ్చారుమతీసాధ్వీ స్వప్నాదుత్థాయసంభ్రమాత్ । తత్సర్వంకథయామాస
బంధూనాంపురతస్తథా ॥ శ్రుత్వాతుబాంధవాస్సర్వే సాధుసాధ్వితిచా
బ్రువన్। తత్రైవకరవామేతి తదాగమనకాంక్షిణః ॥ భాగ్యోదయేనసంప్రాప్తే
వరలక్ష్మీదినేతదా॥ స్త్రియఃప్రసన్నహృదయా నిర్మలాశ్చిత్రవాససః। స్నాత
నైస్తండులైఃపూర్ణే కుంభేచవటపల్లవైః॥ సాయంచారుమతీముఖ్యాశ్చక్రుః
పూజాంప్రయత్నతః॥ పద్మాసనేపద్మకరే సర్వలోకైకపూజితే। నారాయణ
ప్రియేదేవి సుప్రీతాభవసర్వదా। ఇత్యాదిమంత్రైస్సకలా నుపచారాన్
యథాక్రమాత్ । కృత్వాతుదక్షిణేహస్తే నవసూత్రందధుఃస్త్రియః। హవి
ష్యంసఘృతంచైవ వరలక్ష్మ్యైన్యవేదయన్ ॥ గంధాదిభిరలంకృత్య సుశీ
లంవృద్ధభూసురం। తస్మైదత్వావాయనంచ ద్వాదశాపూపసంయుతం ॥
తతోదేవీసమీపేతు హవిష్యంచక్రురంగనాః ॥ అథలక్ష్మీప్రసాదేన ముక్తా
మాణిక్యభూషితాః। నూపురాక్రాంతచరణా మణికాంచనభూషితాః। పు
త్రపౌత్రైఃపరివృతా ధనధాన్యసమృద్ధిభిః। అన్నదానరతానిత్యం బంధు
పోషణతత్పరాః॥స్వంస్వంసద్మసమాజగ్ముర్హస్త్యశ్వరథసంకులాః॥ అన్యో
న్యంకథయామాసు శ్శ్రుతంచారుమతీముఖాత్। ఇదంసత్యమిదంసత్యం స
ర్వభద్రాణిపశ్యతి। వయంచారుమతీముఖ్యా ఉపలబ్ధమనోరథాః। పుణ్యాచా
రుమతీధన్యా భూయోభాగ్యవతీచిరం। స్వయంయస్స్వప్నమహాలక్ష్మ్యా బోధి
తంహివ్రతోత్తమం। ఇతిచారుమతీంసాధ్వీం తుష్టువుస్తత్రయోషితః। వరల
క్ష్మీవ్రతంనామ తదాదిభువివిశ్రుతం ॥ ఏతత్తేసర్వమాఖ్యాతం వ్రతానా

ముత్తమం వ్రతం ॥ య ఇదం శృణుయాద్వాపి శ్రావయేద్వా సమాహితః । సిధ్యంతి సర్వకార్యాణి వరలక్ష్మీప్రసాదతః॥ ఇతిభవిష్యోత్తరపురాణే- పార్వతీపరమేశ్వరసంవాదే-వరలక్ష్మీవ్రతకల్పస్సంపూర్ణః.

కథాప్రారంభము.

సూతపౌరాణికుండు శౌనకుడు మొదలగుమహర్షులంజూచి యిట్లనియె. మునివర్యులారా! స్త్రీలకు సర్వసౌభాగ్యంబులు గలుగునట్టి యొకవ్రతరాజంబును పరమేశ్వరుడు పార్వతీదేవికిం జెప్పె. దానింజెప్పెదవినుండు. కైలాసపర్వతమున వజ్రవిద్రుమవైడూర్యాదిమణిగణఖచితం బగుసింహాసనంబునందు పరమేశ్వరుండు కూర్చుండియుండ పార్వతీదేవి పరమేశ్వరునకు నమస్కరించి దేవా! లోకంబున స్త్రీలు యేవ్రతంబొనర్చిన సర్వసౌభాగ్యంబును పుత్రపౌత్రాదులుం గలిగి సుఖంబుగనుందురో అట్టివ్రతంబు నాకానతీయవలయుననిన నప్పరమేశ్వరుం డిట్లనియె. ఓమనోహరీ! స్త్రీలకు పుత్రపౌత్రాదిసంపత్తుల గలుగంజేసెడి వరలక్ష్మీవ్రతం బను నొకవ్రతంబు గలదు. ఆవ్రతంబును శ్రావణమాస శుక్లపక్షపూర్ణిమకు ముందుగవచ్చెడి శుక్రవారమునాడు జేయవలయుననిన పార్వతీదేవి యిట్లనియె. ఓలోకారాధ్యా! నీవానతిచ్చిన వరలక్ష్మీవ్రతంబును నెట్లుజేయవలయు. ఆవ్రతంబునకు విధియేమి. యేదేవతను బూజింపవలయు. పూర్వం బెవరిచే యీవ్రతం బాచరింపబడియె. వీటినెల్ల వివరంబుగా వచియింపవలయునని ప్రార్థించిన పరమేశ్వరుండు పార్వతీదేవిం గాంచి ఓకాత్యాయనీ! వరలక్ష్మీవ్రతసవిస్తారంబును జెప్పెద వినుము. మగధదేశంబున కుండినంబను నొకపట్టణముగలదు. అప్పట్టణము బంగారుప్రాకారంబులతోడను బంగారుగోడలుగలయిండ్లతోడను గూడియుండును. అట్టిపట్టణమునందు చారుమతి యను నొక బ్రాహ్మణస్త్రీగలదు. ఆవనితామణి పెనిమిటిని దేవునితో సమానునిగా దలంచి ప్రతిదినంబును నుదయంబున మేల్కాంచి స్నానంబుజేసి పుష్పంబులచే పెనిమిటిని బూజచేసి పిదప యత్తమామలను యనేకవిధంబులైనయుపచారంబులం జేసి యింటిపనులం జేసికొని గయ్యాళికాక మితముగాను ప్రియముగాను భాషింపుచునుండెను. ఇట్లుండ నమ్మహాపతివ్రతయందు మహాలక్ష్మికి యనుగ్రహముగలిగి యొకనాడు స్వప్నంబున ప్రసన్నయై ఓచారుమతీ! నేను వరలక్ష్మీదేవిని నీయందు నాకు అనుగ్రహము గలిగి ప్రత్యక్షమైతిని. శ్రావణశుక్లపూర్ణిమకు ముందుగావచ్చెడు శుక్రవా

దినునాడు నన్నుపూజించిన నీవు కోరినవరంబుల నిచ్చెదనని వచియించిన చారుమతీదేవి స్వప్నంబులోనే వరలక్ష్మీదేవికి ప్రదక్షిణనమస్కారములు జేసి "నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే, శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణువక్షస్థలాలయే" అని యనేకవిధంబుల స్తోత్రము జేసి ఓజగజ్జననీ! నీకటాక్షంబుగలిగెనేని జనులు ధన్యులుగను, విద్వాంసులుగను, సకలసంపన్నులుగను నయ్యెదరు. నేను జన్మాంతరంబున జేసిన పుణ్యవిశేషంబువలన మీపాదదర్శనంబు నాకుగలిగెనని చెప్పిన మహాలక్ష్మి సంతోషంబుజెంది చారుమతికి యనేకవరంబులిచ్చి యంతర్ధానంబునొందె. చారుమతి తత్క్షణంబున నిదురమేల్కొని యింటికి నాలుగుప్రక్కలంజూచి వరలక్ష్మీదేవినిం గానక ఓహో! మనము కలగంటిమని మాస్వప్నవృత్తాంతమును పెనిమిటి మామగారు మొదలైనవాండ్లతో జెప్ప వారు యీస్వప్నము మిగుల నుత్తమమైనది. శ్రావణమాసంబువచ్చినతోడనే వరలక్ష్మీవ్రతం బవశ్యంబుగ చేయవలసినదని చెప్పిరి. పిమ్మట చారుమతీదేవియును స్వప్నంబువిన్నస్త్రీలును శ్రావణమాసం బెప్పుడువచ్చునని యెదురు చూచుచుండిరి. యిట్లుండగా పరిభాగ్యోదయంబువలన శ్రావణమాస పూర్ణిమకు ముందుగవచ్చెడి శుక్రవారమువచ్చెను. అంత చారుమతి మొదలగుస్త్రీలందరును యీదినం బేగదా వరలక్ష్మీదేవిచెప్పినదినంబని నుదయంబుననే మేల్కాంచి స్నానంబులం జేసి చిత్రవస్త్రంబులం గట్టుకొని చారుమతీదేవి గృహంబున నొకప్రదేశమునందు గోమయంబుచే నలికి మంటపం బేర్పఱచి యందొక ఆసనంబు నైచి దానిపై క్రొత్తబియ్యముపోసి మఱ్ఱిచిగుళ్ళు మొదలగు పంచపల్లవంబులచే కలశం బేర్పఱచి యందు వరలక్ష్మీదేవిని ఆవాహనము జేసి చారుమతి మొదలగు స్త్రీలందరు మిగులభక్తియుక్తులై సాయంకాలంబున 'పద్మాసనే పద్మకరే సర్వలోకైకపూజితే: నారాయణప్రియే దేవీ సుప్రీతా భవసర్వదా' అను నీశ్లోకంబుచే ధ్యానావాహనాది షోడశోపచార పూజలం జేసి తొమ్మిదిసూత్రంబులు గలదోరంబును దక్షిణహస్తంబున గట్టుకొని వరలక్ష్మీదేవికి నానావిధభక్ష్యభోజ్యంబులను నివేదనముచేసి ప్రదక్షిణంబు జేసిరి. ఇట్లొక ప్రదక్షిణము జేయగ యాస్త్రీలకందరికి కాళ్ళయందు ఘల్లుఘల్లుమను నొకశబ్దంబుగలిగె. అంత కాళ్ళంజూచికొనిన గజ్జెలు మొదలగు యాభరణములు గలిగియుండగ చారుమతి మొదలగుస్త్రీలందరును ఓహో! వరలక్ష్మీదేవి కటాక్షమువలన గలిగినదని పరమానందంబునొంది మఱికొన్ని ప్రదక్షిణంబు జేసిన హస్తములందు దగద్ధగాయమానంబుగ

మెఱయుచుండెను నవరత్నఖచితంబు లగునకంకణములు మొదలగుయాభర ము లుండుటంగనిరి. ఇంతజెప్పనేల! మూడుప్రదక్షిణంబు గావించినతోడనే యాస్త్రీలందరు సర్వభూషణాలంకృతులైరి. చారుమతి మొదలగు యాస్త్రీలగృహంబులెల్ల స్వర్ణమయంబులై రథగజతురగావాహనంబులతోడ నిండియుండెను. అంత యాస్త్రీలందోడ్కొని గృహంబునకుబోవుటకు వారి వారియిండ్లనుండి గుఱ్ఱములు యేనుగులు రథములు బండ్లున్ను యాస్త్రీలు వరలక్ష్మి దేవిని బూజింపుచుండిన స్థలంబునకువచ్చి నిండియుండెను. పిదప చారుమతి మొదలగుస్త్రీలందరును తమకు కల్పోక్తప్రకారముగ బూజజేయించిన బ్రాహ్మణోత్తముని గంధపుష్పాక్షతలచే బూజించి పండ్రెండు కుడుములు వాయనదానంబిచ్చి దక్షిణతాంబూలంబులొసంగి నమస్కారముచేసి యాబ్రాహ్మణోత్తమునిచే నాశీర్వాదంబునొంది వరలక్ష్మి దేవికి నివేదనముచేసినభక్ష్యాదులను బంధువులతోడ యెల్లరునుభుజించి తమకొరకు వచ్చి కాచికొనియుండెడు గుఱ్ఱములు ఏనుగులు మొదలగువాహనములం దెక్కికొని తమతమయిండ్లకుబోవుచు ఒకరితోనొకరు ఓహో! చారుమతీదేవిభాగ్యం బేమనిచెప్పవచ్చును. వరలక్ష్మి దేవి తనంతటనే స్వప్నములో వచ్చి ప్రత్యక్షంబాయెను. ఆచారుమతీదేవివలననేగదా మన కిట్టిమహాభాగ్యసంపత్తులు గలిగెనని చారుమతీదేవిని మిక్కిలి పొగడుచు తమతమయిండ్లకుబోయిచేరిరి. పిదప చారుమతి మొదలగుస్త్రీలందరు యీవ్రతంబును ప్రతిసంవత్సరంబు జేయుచు పుత్రపౌత్రాభివృద్ధిగలిగి ధనకనకవస్తువాహనములతోడం గూడుకొని సుఖంబుగనుండిరి. కావున నోపార్వతీ! యీ యుత్తమమైనవ్రతమును బ్రాహ్మణాది నాలుగుజాతులవారును జేయవచ్చును. అట్లొనర్చిన సర్వసౌభాగ్యంబునుంగలిగి సుఖంబుగనుందురు. యీకథను వినువారలకును చదువువారలకును వరలక్ష్మిప్రసాదమువలన సకలకార్యంబులు సిద్ధించును,

ఇది శ్రీమత్త్రిపురసుందరీ కరుణాకటాక్షవీక్షణ జనిత కాశ్యపగోత్ర పవిత్ర బరూరు సీతారామార్యపుత్ర బరూరు - త్యాగరాయశాస్త్రి ప్రణీతంబైన భవిష్యోత్తరపురాణంబునందలి వరలక్ష్మివ్రతకథ ముగిసెను.

శ్రీ ర స్తు.

అనంత వ్రతకల్పము.

ఏవంగుణ - విశేషణ - విశిష్టాయాం - శుభతిథౌ - అస్మాకం సకుటుంబానాం - క్షేమస్థైర్య విజయాయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధపురుషార్థ సిద్ధ్యర్థం - సత్సంతానసౌభాగ్య శుభఫలావాప్త్యర్థం వర్షేవర్షేప్రయుక్త శ్రీమదనంతపద్మనాభ దేవతా ముద్దిశ్య శ్రీమదనంతపద్మనాభ దేవతాప్రీత్యర్థం పద్మపురాణోక్తప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాంకరిష్యే.

కలశపూజా.

తదంగత్వేనకలశపూజాంకరిష్యే॥కలశంగంధపుష్పాక్షతై రభ్యర్చ్య కలశస్యోపరిహస్తంనిధాయ॥శ్లో॥ కలశస్యముఖేవిష్ణుః కంఠేరుద్రస్సమాశ్రితః। మూలేతత్రస్థితోబ్రహ్మా మధ్యేమాతృగణాస్స్మృతాః ॥ కుక్షౌతుసాగరాస్సర్వే సప్తద్వీపావసుంధరా। ఋగ్వేదోథయజుర్వేద స్సామవేదోహ్యథర్వణః ॥ అంగైశ్చసహితాస్సర్వే కలశాంబుసమాశ్రితాః । ఆయాంతుదేవపూజార్థం దురితక్షయకారకాః॥గంగేచయమునేచైవ గోదావరిసరస్వతి।నర్మదేసింధుకావేరి జలేస్మిన్ సన్నిధింకురు॥ఏవంకలశపూజాంకృత్వా మయాకరిష్యమాణానంతవ్రతాంగయమునా పూజాంకరిష్యే॥

యమునాపూజా.

క్షీరోదార్ణవసంభూతే ఇంద్రనీలసమప్రభే। ధ్యానంకరోమియమునే విష్ణురూపిణమోస్తుతే॥యమునాయైనమః॥ ధ్యాయామి॥ యమునేతేనమస్తుభ్యం సర్వకామప్రదాయిని। ఆవాహయామి భక్త్యాత్వాం సాన్నిధ్యంకురుసువ్రతే॥ ఆవాహయామి॥ నమస్కరోమియమునే సర్వపాపప్రణాశిని। రత్నసింహాసనం దేవి స్వీకురుష్వనుయార్పితం ॥ ఆసనంసమర్పయామి ॥ నందిపాదేనమస్తుభ్యం సర్వాఘౌఘనివారిణి।అర్ఘ్యంగృహాణయమునే మద్దత్తమిదముత్తమమ్॥అర్ఘ్యంసమర్పయామి॥సింహాసనసమారూఢే దేవశక్తిసమన్వితే। పాద్యంగృహాణ దేవేశి సర్వలక్షణసంయుతే॥ పాద్యంసమర్పయామి॥ హారనైషూర్యసంయుక్తే సర్వలోకహితేశివే। గృహాణాచమనందేవి శంకరార్ధ

శరీరిణి ॥ ఆచమనీయంసమర్పయామి ॥ దేవపాదేనమస్తుభ్యం సర్వలోకహితప్రియే। సర్వపాపప్రశమని తుంగభద్రేనమోస్తుతే॥ స్నానంసమర్పయామి॥ గురుపాదేనమస్తుభ్యం సర్వలక్షణసంయుతం। సువ్రతంకురుమే దేవీతుంగభద్రేనమోస్తుతే॥ వస్త్రంసమర్పయామి॥ కృష్ణవేణీనమస్తుభ్యం కృష్ణవేణీసులక్షణే।మధుపర్కంగృహాణేదం మయాదత్తంశుభప్రదే॥మధుపర్కంసమర్పయామి॥ నందిపాదేనమస్తుభ్యం శంకరార్ధశరీరిణి। సర్వలోకహితేతుభ్యం భీమరథ్యైనమోస్తుతే ॥ ఆభరణానిసమర్పయామి॥ సహ్యపాదసముద్భూతే సర్వకామఫలప్రదే। సర్వలక్షణసంయుక్తే భవనాశినితేనమః॥ఉత్తరీయంసమర్పయామి॥ కృష్ణపాదసముద్భూతే గంగేత్రిపథగామిని। జటాజూటసముద్భూతే సర్వకామఫలప్రదే॥ గంధాన్ సమర్పయామి॥ గోదావరీనమస్తుభ్య సర్వాభీష్టప్రదాయినీ। స్వీకురుష్వజగద్వంద్యే అక్షతానమలాన్ శుభాన్ ॥ అక్షతాన్ సమర్పయామి॥ మందారైఃపారిజాతైశ్చ పాటలాశోకచంపకైః। పూజయామితవప్రీత్యై పరదేభక్తవత్సలే॥ పుష్పాణిపూజయామి॥

అథాంగపూజా.

చంచలాయైనమః- పాదౌపూజయామి॥ సుజంఘాయైనమః- జంఘే పూజయామి॥ చపలాయైనమః-జానునీపూజయామి॥పుణ్యాయైనమః-ఊరూ పూజయామి॥కమలాలయాయైనమః-కటింపూజయామి॥గోదావర్యైనమః-స్తనౌపూజయామి॥ భవనాశిన్యైనమః-కంఠంపూజయామి॥ తుంగభద్రాయైనమః-ముఖంపూజయామి॥ సుందర్యైనమః - లలాటంపూజయామి॥ దేవ్యైనమః-నేత్రేపూజయామి॥పుణ్యశ్రవణకీర్తనాయైనమః-కర్ణౌపూజయామి॥ సునాసికాయైనమః- నాసికాంపూజయామి॥భాగీరథ్యైనమః- శిరఃపూజయామి॥ యమునాయైనమః- సర్వాణ్యంగానిపూజయామి॥ దశాంగంగుగ్గులోపేతం చందనాగరుసంయుతం। యమునాయైనమస్తుభ్యం ధూపోయం ప్రతిగృహ్యతాం॥ ధూపంసమర్పయామి ॥ ఘృతవర్తియుతందీపం త్రైలోక్యతిమిరాపహం। గృహాణమంగళందేవి సర్వేశ్వరినమోస్తుతే ॥ దీపంసమర్పయామి॥సర్వభక్ష్యైశ్చభోజ్యైశ్చరసైష్షడ్భిస్సమన్వితం। నైవేద్యంగృహ్యతాం దేవి యమునాయైనమోనమః ॥ నైవేద్యంసమర్పయామి ॥ పానీయం పాపసంశ్లేషం గంగాదిసరిదుద్భవం। హస్తప్రక్షాళనార్థంవై గృహాణసురపూజితే॥ హస్తప్రక్షాళనంసమర్పయామి॥ కర్పూరవాసితంచూర్ణం క్రముకాద్యైస్సమన్వితం। తాంబూలంగృహ్యతాం దేవి యమునాయైనమోస్తుతే॥ తాంబూలంసమర్పయామి ॥ నీరాజనమంత్రపుష్పం-ప్రదక్షిణనమస్కా-

రాన్ ॥ యస్యస్మృత్యాచనామోక్త్యా తపఃపూజాక్రియాదిషు । న్యూనంసం
సంపూర్ణతాంయాతి సద్యోవందేతమచ్యుతం॥ యమునాపూజావిధానం
సంపూర్ణం.

అనంతరం శ్రీమదనంతపద్మనాభంధ్యాయేత్ ॥శ్లోకాః॥ కృత్వాదర్భ
మయందేవం పరిధానసమన్వితం। ఫణైస్సప్తభిరావిష్టం పింగళాక్షంచతుర్భు
జం॥ దక్షిణాగ్రకరేపద్మం శంఖంతస్యాప్యధఃకరే । చక్రమూర్ధ్వకరేవామే
గదాంతస్యాప్యధఃకరే॥ దధానంసర్వలోకేశం సర్వాభరణభూషితం। అవ్య
యంసర్వలోకేశం పీతాంబరధరంహరిం॥ దుగ్ధాబ్ధిశాయినంధ్యాత్వా చైవ
మావాహయేత్సుధీః। ఓంనమోభగవతే వాసుదేవాయేత్యనేనమంత్రేణ-
పూర్వోక్తవిశేషణవిశిష్టం శ్రీమదనంతంధ్యాయేత్ ॥ ధ్యానం॥ ఆగచ్ఛానం
తదేవేశ తేజోరాశేజగత్పతే। ఇమాంమయాకృతాంపూజాం గృహాణసు
రసత్తమ॥ ఆవాహనం॥ అనంతాయనమస్తుభ్యం సహస్రశిరసేనమః । రత్న
సింహాసనంచారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥ ఆసనం॥ తస్యాగ్రతోదృఢం
సూత్రం కుంకుమాక్తంసుదోరకం । చతుర్దశగ్రంథియుక్త ముపకల్ప్యప్ర
పూజయేత్ ॥ దోరస్థాపనం॥ అనంతగుణరత్నాయ విశ్వరూపధరాయచ। అ
రజస్వలయైనందున దోషయుక్తురాలై తెలిసియయినను దెలియకయయినను
గృహంబుసొచ్చి పనులు సేయుచు భాండంబులదాకునో ఆ స్త్రీకిక్కలిపాపం
బునొందును బ్రాహ్మణులు మొదలగునాలుగుజాతులలోను స్త్రీలురజోవతు
లుగానుండునపుడు బయిటనుండుటకు హేతువువచించెదవినుము ముందుశ
క్రుండువృత్రాసురవధసంబంధంబుగలిగిన బ్రహ్మహత్యచే బీడితుండై యాపీడ
నుపోగొట్టుకొనుటకయి బ్రహ్మదేవునొద్దకుంజని శరణంబునొందగా బితామ
హుండదిచూచి యాయింద్రుబ్రహ్మహత్యను నాలుగుభాగంబులుగా విభ
జించి స్త్రీలయందునువృక్షంబులయందును భూమియందును ఉదకంబులయం
దు నీలాగు నాల్గుతావులయందుంచెను. కావున స్త్రీరజోవతి యగునపుడు
బ్రహ్మదేవునియాజ్ఞచే మొదటిదినంబుచాండాలియు రెండవదినంబుబ్రహ్మ
ఘాతినియు మూడవనాడు రజకియునై యుండి నాలవదినంబున బరిశుద్ధియ
గునుగాన రజఃకాలంబున స్నానంబుచేగాని యస్నానంబుచేగాని భాండాదిసం
పర్కంబుగలుగునేని యట్టిపాతకంబు నశించునిమిత్తము సర్వపాప పరిశ్రమ

సంబును సర్వపాపనాశకరంబునైన యీఋషిపంచమీవ్రతము బ్రాహ్మ
ణాది చాతుర్వర్ణ్య స్త్రీలచేతను విశేషముగా నాచరింపదగినది. మఱియు
నివ్విషయంబున నొకపురాతనేతిహాసంబుగలదు చెప్పెదవినుము తొల్లికృత
యుగంబున విదర్భదేశమందు శ్యేనజిత్తనుపేరుగల యొకరాజర్షివర్యుండు
చాతుర్వర్ణ్యంబు పరిపాలించుచుండెను. యిట్లుండ నాతనిదేశంబున వేద
శాస్త్రపారంగతుండును సర్వప్రాణిహితుండునైన సుమిత్రుండను నొక
విప్రోత్తముండు కృషివ్యాపారముచే గుటుంబపోషణం బాచరింపుచుండె
అతనిభార్య మిగులబతివ్రతయు భర్తృభక్తియుక్తయు ననేకపరిచారికామి
శ్రసమేతయు వర్షాకాలంబున గృషివ్యాపారమునం దత్యంత జాగరూక
యునయి జయశ్రీయనునామంబుచే విఖ్యాతియైయుండె. ఇట్లులుండినొకా
నొకప్పుడు రజస్వలయై యింటిపనులుసేయుచు భాండంబులదాకి భర్తృసం
పర్కము చేసినపాపకర్మంబుచే గొంతకాలంబునకు భార్యాభర్తలిద్దరుమృ
తులయి యీలాగు కాలధర్మంబునొందినపిదప ఆజయశ్రీపతివ్రతగానుండి
యు రజస్వలానియతినుల్లంఘించిన దోషంబుచేత ఆడుకుక్కయై ఋతుమతి
గానుండునపుడు దానితో సంపర్కముచేసిన పాతకంబుచే నాసుమిత్రుడు
వృషభంబయ్యుతమకుమారునింటనేపూర్వజన్మజ్ఞానముకలవారలై జన్మిం
చిరి అదియట్లుండ నాసుమిత్రునికుమారుడయిన సుమతియనువాడు ధర్మ
ములనెఱింగినవాడును పెద్దలయందు భక్తిగలవాడును దేవతాతిథిపూజ
కుడునైయుండెను. అటుపిమ్మట నాతనితండ్రి తిథిసంప్రాప్తమయ్యె. అప్పు
డు తనభార్యయయిన ద్రవతియనుదానిం బిలిచి శ్రద్ధాభక్తి పురస్సరంబు
పలుకుచున్నాడు. ఓప్రియురాలా నేడు మాతండ్రికి సాంవత్సరికముగాని
బ్రాహ్మణభోజనం బాచరింపవలయునందుకై వంటసేయుమనిన నామెత
క్షణంబున భర్తృశాసనంబుచొప్పున ననేకశాకాపూపపాయసభక్ష్యా
దుల నాయత్తపరచుచుండెను. అట్టియెడ నొకానొకసర్పంబువచ్చి పాయ
సపాత్రంబుననుండు పాయసంబుద్రావి యందు విషంబుకలిపి మరలిపోవు
చుండ నంగని యాయాడుకుక్క, యీవిషసంయుక్తపాయసాది పదార్థంబులు
భుజించుటచే బ్రాహ్మణోత్తములందఱు న్మరణింతురు గాన నేదాకెద
నని నిశ్చయించి తాకెను. యిట్లు తాకినశునకింజూచి యాచంద్రవతికోపవి
చేగట్టితెఱిమి యన్నాదులంబరిత్యజించి యాపాత్రంబుల గడిగి మరలవం
టచేసి యథావిధిగ శ్రాద్ధంబుపెట్టి విప్రులు భుజించినపిదప శ్వానంబున
కుచ్ఛిష్టంబుకూడ వేయకపోవుటచేత నానాడు రాత్రియాకలిచే బీడింపబడి

తనపెనిమిటియైన వృషభంబుజూచి పలుకుచున్నది. ఓనాప్రియుడా నేడు నాకుకబళమాత్రమయిన నన్నము వేయకపోవుటచేత నాకలినన్ను మిక్కిలి బాధించుచున్నది ప్రతిదినంబును నాపుత్రుడు నాకుచ్ఛిష్టంబునయిన వేయుచుండు నేడదియును లభింపనిదయ్యె. యిదియునుంగాక నేడు శ్రాద్ధంబునకయి చేసినపాకంబునం దొకసర్పంబువచ్చి యక్కడిపాయసంబు గ్రోలి విషంబుగ్రక్కిపోయెను. అది నేనుజూచి ఓహో యీపాయసాదులుభుజించుటచే విప్రోత్తములందఱు మ్రరణింతురుగాన నేడాకిటినేని యంతయును బరిహరించి జీవింతురనిచింతించి పాకంబునన్నియుందాకితిని అందువలన జంద్రవతి కొఱవిచేగొట్టెను. ఆకారణంబున నానడుమువిరిగి దుఃఖంబు జెందితిని నేనేమిచేయుదునని విలపించెను. అట్లు విలపించిన విలాపంబువిని యావృషభంబు తానుపడినపాటులం జెప్పసాగె ఓప్రియురాలా నాయవస్థల జెప్పెదవినుము. మనకు సంభవించునట్టి యీలాటిదుఃఖములన్నియు బూర్వజన్మంబున జేసిన పాపఫలంబు కావున నశక్తుండనైన నేనేమిసేయుదు నేడు శ్రాద్ధదినంబుగానుండియు నాకుమారుడునన్ను ముఖముగట్టించియు కొట్టియు తిట్టియు నానావిధబాధల బెట్టించి తనపొలమునం దస్తమయంబువరకు దున్నించి కష్టపరచెను గాన నాకలిగొన్నవాడనైయున్నాను వాడు చేసిన శ్రాద్ధంబును నష్టంబయ్యెను. నాకుకష్టం బొనగూడెనని చెప్పె శ్రీకృష్ణుండు మరల బలుకుకుచున్నాడు. ఓధర్మనందనా యీలాగు సంవాదంబు జేయుచున్న తలితండ్రుల వచనంబులువిని తత్క్షణంబున వారల కాహారంబులిచ్చినిస్సంశయంబుగ దల్లితండ్రులుగానెఱింగి శోకంబుచే నాక్రాంతుండై వారలకష్టినెడబాపుటకై గృహంబువెడలి వనంబుజేరి యందుండు మునివర్యులను వినయపూర్వకంబుగ సాష్టాంగదండప్రణామంబులచే సంతుష్టులంగావించి సుమతివిన్నవించువిధం బెట్లనిన: ఓమునివర్యులారా నేనొకప్రశ్నచేసెద దానికుత్తరంబు సెలవివ్వవలయును. యేకర్మవిపాకంబుచే నా తలిదండ్రులకు నీవృషభత్వంబులు సంప్రాప్తంబయ్యె. మఱియు నాయవస్థలేలాగుదొలంగునను సుమతివచనంబులాకర్ణించి వారలలోనొకండైన సర్వతపుంకనుమహర్షి దయార్ద్రహృదయుండై సుమతింజూచి వానితలితండ్రుల కష్టవిమోచనంబు జెప్పసాగెను. ఓసుమతీ ముందునీతల్లి రజోవతిగానుండునపుడు బాలభావంబుచే గృహంబుజొచ్చి భాండాదుల స్పృశించుచుండిన పాపంబుచే సారమేయీజన్మంబు సంభవించె అట్టిరజస్వలతో సంభోగంబు జేసిన హేతువువలన నీతండ్రికీ వృషభత్వంబొనగూడె. కావున నీతలితండ్రు

లు ముక్తినెందుటకై నీవు పత్నితోఁ గూడి ప్రయత్నపూర్వకంబుగ సప్త ఋషులం బూజించి యేడు సంవత్సరంబులు ఈ ఋషిపంచమీవ్రతం బాచరింపుము దీనికుద్యాపనంబు ఆదియందుగాని మధ్యమందుగాని లేక యంతమందైనను ద్రవ్యలోభంబు లేకుండనటుల చేయవలసినది. శాకంబులుగాని వరిచామలు కందమూలఫలంబులు వీనిలో నెద్దియైనను భుజింపుచు నావ్రతం బాచరింపవలయును. భాద్రపదమాసంబున శుక్లపక్ష పంచమీనాడు మధ్యాహ్నవేళ నిర్మలోదకంబులుగల నది మొదలగు వానియందు ॥ శ్లో॥ ఆయుర్బలం యశోవర్చః ప్రజాః పశువసూనిచ । బ్రహ్మప్రజ్ఞాంచమేధాంచ త్వన్నో దేహి వనస్పతే॥ అను శ్లోకంబుచే యుత్తరేణిపుల్లను ప్రార్థించి దంతధావనం బొనర్చి తిలామలకపిష్టంబులచే కేశసంశోధనంబొనరించి మృత్తికాస్నానపూర్వకంబు శుద్ధోదకస్నానంబుచేసి పరిశుద్ధంబగువస్త్రంబుల ధరియించి నిత్యకర్మంబులుతీర్చికొని యగ్నిహోత్రశాలయందు యథాక్రమంబున భక్తియుక్తుండై సప్తర్షుల నావహింపజేసి శుభంబులగు పంచామృతరసంబులచే నభిషిక్తులంగావించి చందనాగరుకర్పూరాది సుగంధంబులనలంది యనేకవిధకుసుమంబులచే సమర్చించి వస్త్రయజ్ఞోపవీతంబులచే గప్పి ధూపదీపంబులొసంగి శాకాపూపపాయసాదిసహిత షడ్రసోపేతమైన యన్నంబు నివేదించిఫలంబులచే నర్ఘ్యంబిచ్చి ॥ శ్లో ॥ కశ్యపోత్రి ర్భరద్వాజో విశ్వామిత్రో౽థగౌతమః । జమదగ్నిర్వసిష్ఠశ్చ సాధ్వీచైవాప్యరుంధతీ॥ అను నీమంత్రముచే సావధానచిత్తంబుకలిగి పూజింపవలయునట్లు పూజించిన నావ్రతప్రభావంబుచే రజస్సంపర్కదోషంబు నశించునని జెప్పిన సర్వతపుండను మహర్షి వాక్యంబులువిని సుమతి గృహంబునకుంబోయి పత్నీసమేతుండై శ్రద్ధాయుక్తుండగుచు నెల్లపాపంబులం దొలగజేయునట్టి ఋషిపంచమీవ్రతంబు యథోక్తంబుగ నాచరించి యావ్రతఫలంబు తలిదండ్రులకొసంగెను. అందువలన తక్షణంబున వానితలిదండ్రులు శ్వానవృషజన్మంబులం బరిత్యజించి దివ్యవస్త్రగంధమాల్యాదులచే నలంకృతులయి దివ్యరూపంబులుదాల్చి విమానారూఢులయి యమరలోకంబున కతిథులైరి. కావున నీవ్రతమహిమచే గాయికవాచికమానసికంబులనెడు దోషత్రయంబు లయించి కలిగెడు పుణ్యంబు వచియించెద వినుము. ఓనృపశ్రేష్ఠుడా సర్వవ్రతాచరణఫలంబును సర్వతీర్థస్నాన సుకృతంబును సర్వదానపుణ్యంబును లభించునుంగాన యేమానిని యీవ్రతం బాచరించునో యానారీమణి భోగభాగ్యయుక్తయు రూపసౌందర్యసమేతయు బుత్రపౌత్రులతో గూడిన

దియునై యిహపరసౌఖ్యంబులనొందుగాన నోధర్మనందనా యీవ్రతో త్తమంబు సర్వైశ్వర్యప్రదంబు దీనిచే విశేషంబుగ స్త్రీలపాపంబులు భస్మంబులవును మఱియు పరస్పర్శనలేఖనంబులు చేయువారి పాపంబుల నశింపజేయుటయేగాక ధనపుత్రకీర్తి స్వర్గంబులనిచ్చునని జెప్పిన శ్రీకృష్ణ భాషణంబులువిని యజాతశత్రుండు బలుకుచున్నాడు.

ఉద్యాపనఘట్టము.

ఓ దేవకీనందనా యీవ్రతంబున కుద్యాపనవిధానం బేలాగు సుమతి యెట్లాచరించె దానివివరంబు ననుగ్రహించి సెలవియ్యవలయునని వసు దేవసూనుండు వచింపందొడంగె. ఓ కుంతీకుమారా మొదటిదినంబున నేక భుక్తంబు జేసి యుషఃకాలంబునలేచి స్నానం బాచరించి గురుగృహంబు జేరి యాగురునిజూచి యోస్వామీ నేజేయు నుద్యాపనకర్మంబున కాచా ర్యుండవయి యుండవలయునని ప్రార్థించి ముందుచెప్పినవిధిచే స్నాతుం డయి భక్తితో బరిశుద్ధప్రదేశంబు నలికి సర్వతోభద్రమండలం బేర్పరచి యందు తామ్రమయంబులుగాని మృణ్మయంబులుగానియవ్రణంబులయిన జలకుంభంబులనునిచి వానిమెడలయందు వస్త్రసూత్రంబులుచుట్టి పంచ రత్నంబులునిచ్చి ఫలగంధాక్షతలచే నర్చించి యాకలశంబులమీద సువర్ణ రజత తామ్రంబులలో దేనిచేతనైనను శక్తికతిక్రమింపక సప్తర్షిబింబం బులం జేయించి యాకుంభంబులమీదనునిచి ఫలపుష్పములతోడంగూడిన పంచవర్ణవితానంబులంగట్టించి సమస్తపూజాద్రవ్యంబులతో మధ్యాహ్న కాలంబున శ్రద్ధాభక్తియుక్తుండై కశ్యపాదిసప్తర్షులంబూజించి యరుం ధతీసహిత కశ్యపాత్రి భరద్వాజ విశ్వామిత్ర గౌతమజమదగ్ని వసిష్ఠు లారా నాచేనివ్వబడిన యర్ఘ్యంబు బ్రతిగ్రహించి సంతోషంబులభింపు డని ప్రార్థించి యివ్విధంబున బూజనొనర్చి స్థిరచిత్తుండై యిట్టివిధానం బుచే నీవ్రతం బేడుసంవత్సరంబు లాచరింపవలయు దీనికుద్యాపనం బాది మధ్యాంతకాలంబుల నెప్పుడయిన జేయందగును. మఱియు వేదవేదాంగ పారంగతులయిన నేడుగురు ఋత్విక్కుల వరియించి జటాజూటాక్షసూత్ర కమండలు సమన్వితంబులును స్వర్ణమయంబులునైన సప్తర్షిబింబంబులను శక్తికొలదిజేయించి యా కలశములమీద నునిచి పంచామృతరసంబులతో భక్తితో స్నానంబు జేయించి పూర్వోక్తవిధిచే సప్తర్షులంబూజించి యా రాత్రి పురాణ శ్రవణాదులచే జాగరణంబును జేసి మఱునాడుదయంబున స్నానసంధ్యావందనాది నిత్యకృత్యంబులం దీర్చికొని వేదోక్తమంత్రంబుల

చేతనైనను బురాణోక్త మంత్రంబులచేతనైనను వారివారి యధికారము
ననుసరించి తిలాజ్యంబులచేత నానుమంత్రంబులు జెప్పి యష్టోత్తర సహస్ర
సంఖ్యచేనైనను లేక యష్టోత్తరశత సంఖ్యచేనైనను వేర్వేరుగ వేల్వ
వలయును.

ఇట్లువ్రేల్చి పునఃపూజనుసల్పి స్వర్ణాంగుళీయవస్త్రకుండలామృత
భోజనాద్యనేకదానంబులచే నాచార్యు సంతుష్టుంగావించి వస్త్రాదులచే
నలంకరింపబడిన యేడుగోవులనొసంగి యాపిదప గురువుకొఱకు వత్సంబు
లతోఁగూడిన మంచిపాలిచ్చునట్టి యొకపశువునిచ్చి తదనంతరంబున నేడ్గురు
ఋత్విక్కులకు వస్త్రయజ్ఞోపవీతకలశదక్షిణాదులు భక్తితోనిచ్చి పూజించి
భార్యతోఁగూడిన యాచార్యునకు ప్రదక్షిణపూర్వకంబులైన సాష్టాంగ
దండప్రణామంబులిడి తదనుజ్ఞచే వ్రతసంపూర్తిగావించి యావెనుక భక్తి
పూర్వకంబైన మృష్టాన్నప్రదానంబుచే విప్రోత్తముల సంతృప్తులంజేసి
దీనానాథాదిజనులకు యథేచ్ఛంబుగ నన్నంబులుపెట్టి ఋత్విక్కులకుఁ
తాంబూలదక్షిణాసహితంబుగ ప్రతిమాదానంబు లాచరించి యమోఘా
శీర్వాదములొంది వారిచే ననుజ్ఞాతుండై యిష్టబంధుజనసహితంబుగ
భుజింపవలయు.

ఓధర్మపుత్రుడా! యెల్లెడలఫలంబులగోరువారిచెప్పబడినవిధంబున
నుద్యాపనంబుచేసి వ్రతంబాచరింపవలయు నిట్లాచరించిన నీవ్రతంబు సర్వ
తీర్థస్నానఫలంబును సర్వవ్రతాచరణంబు సర్వదానసుకృతంబు నిచ్చును
గాన నోకురునందనా! యేవనిత యీవిధానంబున నీవ్రతంబాచరించునో
యామానిని సమస్తపాపములనుంచి విముక్తియై యిహలోకంబున బహు
కాలంబు పుత్రపౌత్రభర్తృసహితయై యనేకభోగంబుల ననుభవించి
నిత్యసౌభాగ్యంబుతో స్వర్గలోకంబునం బూజింపఁబడి యక్షయంబైన
మోక్షంబుజెందునని చెప్పిన శ్రీకృష్ణవాక్యంబు లాకర్ణించి ధర్మనంద
నుండు సంతోషతరంగితహృదయుండయ్యె. ఇట్లు ఋషిపంచమీవ్రతకథ
ముగిసెను.

శ్రీరస్తు.

అమావాస్యా సోమవతీ వ్రతకల్పము.

ఏవంగుణ-విశేషణ-విశిష్టాయాం-శుభతిథౌ - మమ సమస్తజన్మ సౌభాగ్య సిద్ధ్యర్థం - మనోవాక్కాయకృత మహాపాతక నివృత్త్యర్థం - మహదైశ్వర్యప్రాప్త్యర్థం - పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం - ఐహికాముష్మికఫలావాప్త్యర్థం - శ్రీమహావిష్ణు ప్రీత్యర్థం - భవిష్యోత్తరపురాణోక్త ప్రకారేణ అమావాస్య సోమవారవ్రత పూజాంకరిష్యే - తదంగకలశపూజాం కృత్వా ॥ కలశస్యంకురు ॥ అదౌగణపతిపూజా ॥ పీఠపూజా ॥ ద్వారపూజాంకుర్యాత్ ॥ అతోదేవా ఇతిమంత్రేణా శ్వత్థమూలే విష్ణుం ధ్యాత్వా స్పృష్ట్వాపూజయేత్ ॥ అశ్వత్థేవోనిషదన మితిమంత్రేణ మూలతో బ్రహ్మరూపాయేతీ పురాణమంత్రేణాశ్వత్థస్య షోడశోపచారాన్కుర్యాత్ ॥ ఇంద్రాదిసురసంసేవ్య యోగనిద్రాపరాయణ । లక్ష్మ్యాసహాసురశ్రేష్ఠ సుస్థిరో భవసర్వదా ॥ దేవదేవమహాప్రాజ్ఞ లోకేశసురపూజిత । యావత్పూజాంసమాప్యేహం తావత్త్వంసన్నిధిర్భవ ॥ అతోదేవాఇతి సర్వత్ర మంత్రానుషంగతః ॥ శ్రీమదశ్వత్థనారాయణ దేవతాభ్యోనమః ॥ ధ్యానం సమర్పయామి ॥ శరణంమేజగన్నాథ శరణంభక్తవత్సల । వరదోభవహేనాథ కరుణాకరశాశ్వత ॥ ఆవాహనం ॥ ఓంనమోవాసుదేవాయ సత్యానందచిదాత్మనే । రత్నసింహాసనంతుభ్యం దాస్యామిస్వీకురుప్రభో ॥ సింహాసనం ॥ గజవాహన సర్వజ్ఞ సర్వలక్షణసంయుత ॥ పాద్యంగృహాణ మద్దత్తం శ్రియాసహాసురోత్తమ ॥ పాద్యం ॥ పరిత్రాణపరానంద పద్మపత్రేక్షణ ప్రభో । గృహాణార్ఘ్యంమయాదత్తం కృష్ణవిష్ణోజనార్దన ॥ అర్ఘ్యం ॥ నమోనిత్యాయ శుద్ధాయ యోగధ్యానపరాయణ । మధుపర్కంగృహాణేదం సర్వలోకైకనాయక ॥ మధుపర్కం ॥ సంస్నాపనంకరిష్యామి లక్ష్మీనారాయణప్రభో । స్నానేనానేన దేవేశమమపాపంవ్యపోహతు ॥ పంచామృతస్నానం ॥ గంగోదకం సమానీతం సువర్ణకలశస్థితం । స్నానార్థంమయానీతం గృహాణపరమేశ్వర ॥ శుద్ధోదకస్నానం ॥ దేవదేవజగన్నాథ నమఃశ్రీవత్సధారిణే । వస్త్రయుగ్మంప్రదాస్యామి సంగృహాణజనార్దన ॥ వస్త్రయుగ్మం ॥ లక్ష్మ్యాశాయసమస్తేస్తు త్రాహిమాంభవసాగరాత్ । బ్రహ్మసూత్రంచోత్తరీయం

గృహాణ ప్రార్థితో మయా ॥ యజ్ఞోపవీతం ॥ కర్పూరాగరుకస్తూరీ కుంకుమోన్మిశ్రచందనం । తుభ్యందాస్యామి దేవేశ సంగృహాణ నమోస్తుతే ॥ గంధం ॥ తండులానార్ద్రకాన్ స్వచ్ఛాన్ మహావ్రీహిసముద్భవాన్ । అక్షతానర్పయేత్తుభ్యం సంగృహాణసురేశ్వర ॥ అక్షతాన్ ॥ మాల్యానిచసుగంధీని మాలత్యాదీనిచప్రభో । మయాహృతానిపూజార్థం గృహాణకమలాధిప ॥ నానావిధపుష్పాణి ॥ అథాంగపూజా ॥ నారాయణాయనమః - పాదౌపూజయామి ॥ కేశవాయనమః - గుల్ఫౌ ॥ హరయేనమః - జంఘౌ ॥ సంకర్షణాయనమః - ఊరూ ॥ వరాహాయనమః - కటిం ॥ పద్మనాభాయనమః - నాభిం ॥ దామోదరాయనమః - ఉదరం ॥ కాలాత్మనేనమః - స్తనౌ - రామాయనమః - స్కంధౌ ॥ వైకుంఠనాథాయనమః - కంఠం ॥ అనిరుద్ధాయనమః - బాహూ ॥ పరమేశ్వరాయనమః - హస్తౌ ॥ దేవాదిదేవాయనమః - ముఖం ॥ పుష్కరనేత్రాయనమః - నేత్రే ॥ వాసుదేవాయనమః - శ్రోత్రే ॥ సర్వవ్యాపినేనమః - శిరః ॥ సర్వేశ్వరాయనమః - సర్వాంగానిపూజయామి ॥

అథ నామావళిః.

ఓం పరమాత్మనే	ఊర్ధ్వమూలాయ	అరణయే	కాలాత్మనేన
పరమేశ్వరాయ	అధశ్శాఖాయ	సమిదాకరాయ	రామాయ
పరబ్రహ్మణే	ఛన్దపర్ణాయ	సూర్యాశ్వజాయ	వైకుంఠనాథాయ
విరిఞ్చయే	అవ్యయాయ	విభూతయే	నమః
శివాయ	పాపఘ్నాయ	శమీపతయే	అనిరుద్ధాయ
రుద్రాయ	జ్ఞానవృక్షాయ	అశ్వత్థాయ.	పరమేశ్వరాయ
నారాయణాయ	భూతవాసాయ	నారాయణాయ	దేవాదిదేవాయ
వనస్పతయే	పుణ్యాయన	కేశవాయ	పుష్కరనేత్రాయ
వృక్షరాజాయ	శివాకారాయ	హరయేన	వాసుదేవాయ
వేదాత్మనే	మహామూలాయ	సంకర్షణాయ	సర్వవ్యాపినే
ప్రకృతయే	ఋషిసేవితాయ	వరాహాయ	సర్వేశ్వరాయ
దేవాత్మనే	తపఃఫలాయ	పద్మనాభాయ	అశ్వత్థనారాయ
త్రిమూర్త్యాత్మనే	అగ్నిగర్భాయ	దామోదరాయ	ణస్వామినే

నానావిధపరిమళపత్రపుష్పాణి సమర్పయామి.

గుగ్గులంఘృతసంయుక్తం నానాగంధైస్సుసంయుతం । ధూపం గృహాణకృపయా సుప్రీతో వరదోభవ ॥ ధూపం ॥ జ్ఞానదమనాయేతి జ్ఞాన

బుద్ధిప్రదో భవ। వహ్నినా యోజితం దీపం గృహాణ పరయా ముదా ॥ దీపం॥ దివ్యాన్నం షడ్రసోపేతం నానాభక్ష్యైశ్చ సంయుతం। మయా ప్రదత్తం నైవేద్యం సంగృహాణ శ్రియా సహ ॥ నైవేద్యం ॥ గంగోదకం సమానీతం పానార్థం పరమం శివం। హృషీకేశ నమస్తుభ్యం గృహాణ పరయా ముదా॥ మధ్యే మధ్యే పానీయం॥ పూగీఫలైస్సకర్పూరైర్నాగవల్లీదళైర్యుతం। కర్పూరచూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం॥ తాంబూలం॥ హిరణ్యపాత్రం మథోరితి మంత్రేణ నీరాజనం। శ్రీపతే సర్వభూతాత్మన్ త్రాహి మాం భవసాగరాత్। మధుసూదన దేవేశ గృహాణ కుసుమాంజలిం॥ మంత్రపుష్పం॥ ప్రదక్షిణత్రయం దేవ ప్రయత్నేన మయా కృతం। తేన పాపాని సర్వాణి నాశయాశు మహావ్యయం॥ ప్రదక్షిణం॥ నమస్కరోమ్యహం భక్త్యా సర్వపాపహరావ్యయ। కురు మే జన్మ సఫలం త్వత్పాదాంబుజవందనాత్॥ నమస్కారం॥ లక్ష్మీశ సర్వలోకేశ సర్వసంపత్ప్రదో భవ। గృహాణార్ఘ్యం మయా దత్తం కృపయా పరయా ముదా॥ ప్రసన్నార్ఘ్యం॥ దేవదేవ జగన్నాథ సృష్టిసంహారకారక। శరణ్యం త్వాం ప్రపన్నోఽస్మి త్రాహి మాం పురుషోత్తమ॥ నిర్విఘ్నోఽస్మి మహాఘోరే సంసారే దుఃఖసాగరే। మాముద్ధర హృషీకేశ భోభో భవభయాపహ॥ ప్రార్థనం॥ యస్యస్మృత్యా చ॥ అశ్వత్థనారాయణస్సుప్రీతో వరదో భవతు॥ మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే। అగ్రతశ్శివరూపాయ వృక్షరాజాయ తే నమః॥ అథ వాయనం॥ అశ్వత్థ ప్రతిగృహ్ణాతు అశ్వత్థో వై దదాతి చ। అశ్వత్థస్తారకోభాభ్యాం అశ్వత్థాయ నమో నమః.

అథ కథా.

సూత ఉవాచ॥ శరతల్పగతం భీష్మముపగమ్య యుధిష్ఠిరః। కృతప్రణామో ధర్మాత్మా హితం వచనమబ్రవీత్॥ యుధిష్ఠిరః॥ హతేషు కురుముఖ్యేషు భీమసేనేన కోపినా। తథా పరేషు భూతేషు హతేషు యుధి జిష్ణునా॥ దుర్యోధన కుమంత్రేణ జాతోఽస్మి కంకులక్షయః। నసంతి భువి భూపాలా బాలవృద్ధాతురాస్తృతే॥ అవశిష్టావయం పంచ నంశే భారతసంజ్ఞకే। ఏకాతపత్రమపి చ రాజ్యం మహ్యం న రోచతే॥ జీవితేపి జిగుప్సాస్య స్మృతే న సుగతిః క్వచిత్। దృష్ట్వా సంతతివిచ్ఛేదం సంతాపో హృదయే నిశం॥ అశ్వత్థామాస్త్రనిర్దగ్ధ స్యోత్తరా గర్భసంభవః। అతో మే ద్విగుణం దుఃఖం పిండవిచ్ఛేదదర్శనాత్॥ కిం కరోమి క్వ గచ్ఛామి పితామహ సదాధునా। యేన సంసద్య తే సద్య సంతతిశ్చిరజీవనీ॥ భీష్మః॥ శృణు రాజన్ ప్రవక్ష్యామి వ్రతా

నాముత్తమంవ్రతం। యస్యస్మరణమాత్రేణ సంతతిశ్చిరజీవినీ॥ అమావా
స్యాయదాప్రాప్తా సోమవారయుతాభవేత్। తదాహ్యశ్వత్థమాగత్య పూజ
యేచ్చజనార్దనం॥ అష్టోత్తరశతంకుర్యాత్ తస్మిన్వృక్షేప్రదక్షిణాన్। తావ
త్సంఖ్యాన్యుపాదాయ రత్నధాతుఫలానిచ॥ వ్రతరాజమిదంరాజన్ విష్ణోః
ప్రీతికరంశుభం। మున్యాదిభిర్ముక్తారః ప్రసీదంతితదాత్మకాః॥ మూర్తిత్ర
యాత్మకోశ్వత్థస్సర్వదేవమయస్తథా। పూజయాంవేదవృక్షస్య సర్వేష్టా
ర్థానవాప్నుయాత్॥ ఉత్తరాంకారయప్రాజ్ఞ గర్భోజీవితమాప్స్యతి। భవి
ష్యతిగుణైఃపుత్ర త్రిషులోకేషువిశ్రుతః॥ శ్రుత్వాపితామహప్రోక్తం
ప్రత్యువాచయుధిష్ఠిరః॥ యుధిష్ఠిరఉవాచ॥ తద్వ్రతంవ్రతరాజాఖ్యం విస్త
రేణప్రకాశయ। కేనప్రకాశితంమర్త్యే కేనేదంవిహితంవిభో॥ భీష్మఉవాచ॥
అస్తియాసర్వవిఖ్యాతా కాంచీసంజ్ఞామహాపురీ॥ రజతాచలసంకాశ సౌధ
సంఘైర్విరాజితా। సువేషైర్నాగరజనై ర్నారీభిరుపశోభితా॥ బ్రహ్మక్ష
త్రియవిట్శూద్రైః స్వస్వకర్మరతైర్వృతా। రూపచాతుర్యయుక్తాభి ర్వే
శ్యాభిస్సమలంకృతా॥ అత్రరాజారత్నసేనో బభూవామితవిక్రమః। తస్మి
న్వసతిభూపాలే జనానందకరేశుభే। తస్యరాజ్యేవసద్విప్రో దేవస్వామీతి
విశ్రుతః। తస్యస్త్రీరూపసంపన్నా నామ్నాధనవతీశుభా॥ యథార్థనామధే
యాసాలక్ష్మీరివసువిగ్రహా। తస్యాంసజనయామాస సప్తపుత్రాన్గుణా
న్వితాన్॥ ఏకాందుహితరంరమ్యాం నామ్నాగుణవతీంనృప। కృతదారా
శ్చతేపుత్రా విహరంతియథాసుఖం॥ కన్యాకుమారికాచాసీ దనురూపప్రి
యార్థినీ। అత్రాంతరేద్విజఃకశ్చి ద్భిక్షార్థంసముపాగతః॥ దీప్యమానస్స్వతే
జోభి ర్మూర్తిమానివపావకః। ద్వారదేశముపాగత్య ప్రయుయోజాశిషం
తదా॥ దేవస్వామిస్నుషాస్సప్త సముత్థాయససంభ్రమం। భిక్షాంప్రత్యేక
మానిన్యు ర్దదుస్తస్మైద్విజన్మనే॥ అనైధవ్యాశిషంప్రాదా త్తాభ్యస్సౌభా
గ్యవర్ధనః। తతోగుణవతీమాత్రా ప్రహితాసహభిక్షయా॥ విప్రాయ
భిక్షాంప్రదదౌ కృత్వాపాదాభివందనం। ఆశిషంచదదౌవిప్రః శుభేధర్మవతీ
భవ॥ సావైలక్ష్యంగుణవతీ శ్రుత్వాగత్వాయయౌగృహం। మాత్రేనివే
దయామాస ఆశిషంతేనయోజితాం। శ్రుత్వాధనవతీపుత్రీం కరేధృత్వా
సమాకులా॥ ప్రణతింకారయామాస పునస్తస్మైద్విజన్మనే॥ తథైవా
శిషముచ్చార్య విప్రస్తామభ్యనందయత్। శ్రుత్వాశిషంధనవతీ సంచితా
ప్రత్యువాచహ॥ ధనవతి॥ ప్రసీదభగవన్విప్ర వచనంమేఽవధారయ।
స్నుషాభ్యఃప్రణతాభ్యోమే త్వయానత్వాదరాశిషః॥ అనైధవ్యకరాఃప్రో

సుఖసౌభాగ్యదాయకాః। సుతాయాం ప్రణతాయాం మే విపరీతం త్వయో
దితం॥ భద్రే ధర్మవతీ భూయా ఇత్యుదీర్య పునః పునః। ఆశీః ప్రయుక్తా విప్రక్షే
కారణం వద సత్వరం॥ ద్విజ ఉవాచ॥ ధన్యాసి త్వం ధనవతి ప్రఖ్యాతచరితా
భువి। యథాయోగ్యం ప్రయుక్తేయం మయాశీర్దుహితుస్తవ॥ ఇయం సప్త
పదీమధ్యే వైధవ్యం సమవాప్స్యతి। ధర్మాచరణమత్యర్థం కర్తవ్యమన
యా శుభే॥ అతో మయాశీర్దత్తేయం శుభే ధర్మవతీ భవ। శ్రుత్వా ధనవతీ వా
క్యం చింతాకులితచేతనా। ఉవాచ వచనం దీనం ప్రణిపత్య పునః పునః॥ ధన
వత్యువాచ॥ ఉపాయం వేత్సి విప్రేంద్ర వద శీఘ్రం దయాం కురు। అపాయం
వేత్సి చేద్విప్ర కింకరోమి దయానిధే॥ ద్విజ ఉవాచ॥ యదాగతా భవేత్సో
మా గృహే వై తవ సుందరీ। తస్యాః పూజనమాత్రేణ భవేద్వైధవ్యనా
శనం॥ ధనవతీ॥ కాసా సోమా త్వయా ప్రోక్తా కా జాతిః కుత్ర సంస్థితా॥ యస్యా
గమనమాత్రేణ భవేద్వైధవ్యభంజనం। ఏతద్వద మహాభాగ సకలం విస్త
రస్య మే॥ ద్విజ ఉవాచ॥ సోమా నా రజకీ జాతి స్థితిస్తస్యాశ్చ సింహళే। సా చే
దాయాతి దేవేశ్మ తదా వైధవ్యభంజనం। ఇత్యుక్త్వా బ్రాహ్మణోన్యత్ర
గతో భిక్షాం ప్రతీక్షయా। ధనవత్యపి పుత్రేభ్యః ప్రోవాచ వచనం తదా॥ ధన
వతీ॥ ఇయం దుర్లలితా పుత్రాః స్వసా గుణవతీ శుభా। సోమాగమనమా
త్రేణ భవేద్వైధవ్యభంజనం॥ యస్యాస్తి భక్తిః పితరి మాతుర్వచనగౌర
వం। స ప్రయాతు సహ స్వస్రా సోమామానయితుం ధ్రువం॥ పుత్రా ఊచుః॥
జ్ఞాతం మాతస్తవ స్వాంతం పుత్రీస్నేహవశంగతం। యాత దేశాంతరం పుత్రాః
ప్రఖ్యాపయసి దుర్గమం॥ అంతరే దుస్తరస్సింధుశ్శతయోజనవిస్తరః। అశ
క్యం గమనం తత్ర నకుమాగమనే నయం॥ దేవస్వామ్యువాచ॥ అపుత్రస్త్రి
భిః పుత్రైరహం యాస్యామి సింహళం। ఆనయిష్యామి తాం సోమాం పుత్రీ
వైధవ్యనాశినీం॥ ఏవం వాదిని సక్రోధే దేవస్వామిని తత్క్షణే। శివస్వామీ కని
ష్ఠస్తు పుత్రః ప్రోవాచ సన్నతః॥ తాత మా వద చైనం త్వం రోషావేశవశంగతః।
మయి తిష్ఠతి కశ్శక్తో గంతుం ద్వీపం హి సింహళం। ఇత్యుక్త్వా సహసోత్థాయ
ప్రణమ్య శిరసా ముదా॥ ప్రతస్థే సహితస్స్వస్రా ద్వీపం సింహళసంజ్ఞితం॥ సకి
యద్భిర్దినైర్గత్వా తీరం ప్రాప సరిత్పతేః। తరం తేమంబుధిం తత్ర ప్రయత్న
మకరోద్ద్విజః॥ స దదర్శ సువిస్తీర్ణం న్యగ్రోధద్రుమమంతికే। తత్కోటరే
సుఖాసీనా గృధ్రరాజస్య బాలకాః॥ తత్పాదపతలే స్థిత్వా తాభ్యాం నీతం తు
తద్దినం। శాబకానాం కృతే గృధ్రో గృహీత్వా శిశుభోజనం॥ ప్రాదాన్న శా
బకా గృధ్రా భోజనం జగృహుర్భ్రళం। స ప్రపచ్ఛ బాలకాన్ గృధ్రో చింతా

కులితమానసాః॥ గృధ్రఉవాచ॥ కథంనభుంజతేపుత్రా భవంతఃక్షుధితా
అపి। ఆనీతంకోమలంమాంసం భవద్భోగ్యమిదంమయా॥ శాబకావూచుః॥
ఏతస్యవృక్షస్యతాత మానవాప్రతతిష్ఠతః। అభుంజతో స్తయోరద్య కథం
భుంజామహేవయం॥ ఏతచ్ఛ్రుత్వాతుగృధ్రస్తు కరుణాహృష్టచేతసః।
తయోరంతికమాగత్య వచనంసమభాషత॥ గృధ్రః॥ జ్ఞాతస్తుమునయోఃకా
మో వక్తవ్యోత్రనునుద్విజ। క్రియతేసర్వథావిప్ర భోజనంకర్తుమర్హసి॥
ద్విజఉవాచ॥ సింహళంగంతుకామోహం జలధేఃపారమద్యవై। సోమాంగ
మనమిచ్ఛామి సర్వవైధవ్యనాశనం॥ గృధ్రః॥ త్వామహంపారయిష్యా
మి జలధేఃప్రాతరేవహి। సోమాగృహమపిబ్రహ్మన్ దర్శయిష్యామిసిం
హళే॥ తతోరాత్ర్యాంవ్యతీతాయాం ముదితేతుదివాకరే। పారముత్తారితౌ
తౌతు గృధ్రరాజేనవేగినా॥ సింహళద్వీపమాగత్య స్థితౌసోమాగృహాం
తికే। తతఃప్రత్యూషసమయే సమ్మార్జ్యాంకణమండలం॥ లేపనంచక్రతు
స్తస్యా దినేదినేశుభం। ఏవంవిదధతో స్తత్ర పూర్ణస్సంవత్సరోగతః॥
స్నుషాఃపుత్రాన్ సమాహూయ సోమాప్రచ్ఛవిస్మితా। మార్జనంలేపనం
కోత్ర కరోతిమమకథ్యథా॥ ఏకదైవాథజగదు స్సర్వాఃకృత్యమిదంహినః।
తతఃకదాచిద్రజకీ విభృతాంసంస్థితానిశి॥ దదర్శబ్రాహ్మణీంకన్యాం మార్జ
యంతీంగృహాంగణం। లింపంతీమంకణంప్రాప్తం భ్రాతరంచశుచివ్రతం॥
సోమాప్రచ్ఛతౌగత్వా కౌయువాంకథ్యతాంమమ। ఊచతుస్తౌతదాసో
మా మావాంబ్రాహ్మణపుత్రికా॥ సోమోవాచ॥ దగ్ధాస్మిబతనష్టాస్మి
బ్రాహ్మణౌగృహమార్జకౌ। కాంగతింబతయాస్యామి వాపాదస్నానసంశ
యం॥ సాహజాతిరహంఖ్యాతా రజకీసర్వథాద్విజ। కథంత్వంబ్రాహ్మణో
భూత్వా విశుద్ధంమేచికీర్షసి॥ శివస్వామ్యువాచ॥ ఏషాగుణవతీనామ్నా
స్వసామమసుమధ్యమా। అస్యాస్సప్తపదీమధ్యే వైధవ్యంసంప్రపత్స్యతే॥
తవసాన్నిధ్యమాత్రేణ భవేద్వైధవ్యభంజనం। అతోహేతోస్సహస్వస్రా
వాచర్నకరోమితే॥ సోమోవాచ॥ ఇతఃపరంనకర్తవ్య మాయామితనశాస
నాత్। ఇత్యుక్త్వాహమాగత్య స్నుషాభ్యఃప్రత్యువాచహా॥ యఃకశ్చిన్నమ
విప్రేప్సిన్ మ్రియతేమానవఃక్వచిత్। తథైవరక్షణీయోసౌ యావదా
గమ్యతేమయా॥ కస్యచిద్వచనాత్తోపి నైవదాహ్యఃకథంచన॥ తథేత్యు
క్త్వాస్నుషాభిస్సా సోమాయాతామహాంబుధిం॥ పారముత్తారయామాస
చేతసద్విజపుత్రికా। స్వయమాకాశమార్గేణ సోత్రతారసుధాన్వితం॥ ప్రా
ప్తాఃకాంచిపురీంసాద్య నిమేషాత్తత్పతిభావతః। సోమాంస్పృష్ట్వాధనవతీ హృ

ష్ఠాపూజామథాకరోత్॥ అత్రాంతరే శివస్వామీ తదా దేశాంతరాన్స్వసుః
సదృశంవరమానేతుం జగామోజ్జయినీంప్రతి॥ అనినాయవరంతత్ర దేవ
శర్మసుతంసుధీః॥ బ్రాహ్మణంరుద్రశర్మాణం గుణినంసదృశంస్వసుః। తత్ర
స్నారజకీసోమా వైవాహికమథాకరోత్। సులగ్నేచసునక్షత్రే దేవస్వా
మీతుకన్యకాం॥ దదాతస్మై గుణవతీం మునేరుద్రశర్మణే। తతో వైవా
హికైర్మంత్రైః స్తూయమానేహుతాశనే॥ తతస్సప్తపదీమధ్యే రుద్రశర్మా
మృతస్తదా। రురుదుర్బాంధవాస్సర్వే స్థితాసోమానిరాకులా॥ ఆక్రందశ్శ
మహానాసీ ల్లోకానాంతత్రపశ్యతాం॥ గుణవత్యైచసాతూర్ణం వ్రతరాజ
ప్రభావజం। పుణ్యంసంకల్ప్యవిధివ ద్దదౌమృత్యునిరాసదం। రుద్రశర్మా
పితస్మాచ్చ వ్రతరాజప్రభావతః॥ ఆససాదతదాజీవం సుప్తవత్సహసోత్థితః।
ఏవంవివాహంనిర్వర్త్య వ్రతరాజంనివేద్యచ॥ ఆమంత్ర్యశ్రితాంధనవతీం
సోమాప్రాయాద్గృహంప్రతి। ఏవంసారజకీసోమా జీవయిత్వామృతంద్వి
జం॥ చచాలహర్షసంపూర్ణా పూర్ణకామాస్వమందిరం॥ అత్రాంతరేగృ
హేతస్యాః ప్రథమంతనయామృతాః॥ పునస్స్వామిమృతస్తస్యా జామా
తాచతతోమృతః। ఆగచ్ఛంత్యాస్తదాతస్యా స్సోమవారాన్వితాతిథిః।
అమావాస్యాబభూవాథ మృతసంజీవినీతిథిః। సాదదర్శజలోపాంతే వృద్ధాం
కాంచిత్స్త్రియంతదా॥ తూలభారభరాక్రాంతాం క్రందమానాంసుదుః
ఖితాం॥ వృద్ధోవాచ॥ అవతారయమేపుత్రి తూలభారంశిరస్థితం॥ ఏతద్భా
రభరాక్రాంతాం క్రందమానాంసుదుఃఖితాం॥ సోమోవాచ॥ అమావా
స్యాద్యగేహే వృద్ధే సోమవారయుతాతిథిః॥ తూలకంనస్పృశామ్యద్య నియ
మోయంమయాకృతః। పునర్దదర్శయాంతీంసా మూలభారవతీంస్త్రియం।
సాచోవాచతతఃపుత్రీ మూలభారోమహానితి। అవతీర్యక్షణంతిష్ఠ సంగే
హాస్యామ్యహంతవ॥ సోమోవాచ॥ అద్యమూలం తథాతూలం నస్పృశా
మికదాచన। తతోశ్వత్థతలంప్రాప్య నదీతీరభవంశుభం॥ స్నాత్వాదేవం
సముభ్యర్చ్య శర్కరాభిఃప్రదక్షిణాః। సాచకారమహాభాగా తథైవాష్టో
త్తరంశతం॥ భీష్మఉవాచ॥ యదాప్రదక్షిణంకర్తుం కృతంశర్కరహస్తయా।
తదాజీతవం స్తేజా మాతృపతిపుత్రకాః॥ నగరంశ్రీసమాకీర్ణం తద్గృహంచ
విశేషతః। అథయాతామహాభాగా సోమాస్వభవనంప్రతి॥ జీవితంవీక్ష్య
భర్తారం పుత్రాన్జామాతరంతథా। అభిజ్ఞాతాన్సమాసాద్య జగామకృతకృ
త్యతాం। ప్రణిపత్యస్నుషాస్సర్వాః సప్రచ్ఛుస్తాంతపస్వినీం। మృతా స్తే
తనయాందేవి పతిజామాతృబాంధవాః॥ జీవితా స్తేకథంసోమే మృతా స్తేచ

కథంవద॥ సోమోవాచ॥ గుణవత్యైమయాదత్తం వ్రతరాజస్యపుణ్యకం॥
మృతాస్త్రీదివ్యదేహేన పతిజామాతృపుత్రకాః। తూలకంసమయాస్పృష్టం
మూలాంచలేధాన్యదాః॥ అశ్వత్థేదేవముఖ్యశ్చకృతాస్త్రత్రప్రదక్షిణాః।
శర్కరాహస్తయాతత్ర కృతమష్టోత్తరంశతం॥ జీవితాస్తత్ప్రసాదేన అద్య
జామాతృపుత్రకాః। సర్వాభిఃక్రియతాంసద్య వ్రతరాజోవిధానతః॥ భవి
ష్యతిసదైవస్యం సౌభాగ్యంసంభవిష్యతిః। స్నుషాస్త్వంకారయామాసతథా
సోమావ్రతేశ్వరం॥ భుక్త్వాభోగాన్బహూన్ స్త్రీ పుత్రపౌత్రాదిభిస్సహా।
తైశ్చసర్వైఃపరివృతా విష్ణులోకమవాప్సా॥ ఇత్యేతత్కథితంప్రార్థ విస్త
రేణమయాతవ॥ యుధిష్ఠిరః॥ మాహాత్మ్యంవ్రతరాజస్య కోవిధిర్వదవిస్త
రాత్॥ కస్మిన్యాంకేనభీష్మేదం నారీభిఃపురుషేణవా॥ భీష్మఉవాచ॥ అమా
వాస్యయదాపార్థ సోమవారాన్వితాభవేత్॥ తదాపుణ్యతమఃకాలోదే
వానామపిదుర్లభః। ప్రాతరుత్థాయవ్రతినా స్నానంకార్యంజలాశయే॥
స్నాత్వావధౌతేనకౌశేయం పరిధాయవ్రతీతతః। గత్వాచాశ్వత్థవృక్షస్య
సమీపంకురునందన॥ అశ్వత్థమూలేకర్తవ్యం విష్ణ్వాద్యమరపూజనమ్। వ్య
క్తావ్యక్తస్వరూపాయ సృష్టిస్థిత్యంతకారిణే। ఆదిమధ్యాంతహీనాయ విష్టర
శ్రవసేనమః॥ ఇతివిష్ణుముఖాన్ దేవా నర్చయేద్విధిపూర్వకం॥ ఛందోమయే
వృక్షరాజే సర్వేదేవాస్సమాహితాః। మూర్తింత్రియాత్మన్యశ్వత్థే నారా
యణసమాహ్వయే॥ పూజితేవిశ్వరూపోసౌ పూజ్యతేభగవాన్హరిః।
అశ్వత్థేవోనిషదనం త్వావరాత్తేఅగ్నిరస్వితి॥ నమశ్చగృత్సస్యతేచోర్ధ్వ
మూలంతద్విష్ణుమంత్రతః। ఆత్వాహంతుదేవావై బ్రహ్మజజ్ఞానమిత్యపి।
పూజయేత్సర్వదేవాంశ్చ విష్ణుంసర్వాత్మకంతథా। మూలతోబ్రహ్మరూ
పాయ మధ్యతోవిష్ణురూపిణే॥ అగ్రతశ్శివరూపాయఅశ్వత్థాయనమోనమః॥
ఏవంసంపూజ్యదేవేశం పీతవస్త్రైఃఫలైః। కుసుమైర్వివిధైశ్చైవ భక్ష్య
భోజ్యైస్తథావిధైః॥ అశ్వత్థపూజనంకార్యం ప్రోక్తమంత్రేణపాండవ॥
అశ్వత్థహుతభుగ్వాస గోవిందస్యసదాప్రియ। అశేషంహరమేపాపం వృక్ష
రాజనమోస్తుతే॥ ప్రాణిసంజీవకస్వామిన్ భూతావాసవనస్పతే। అశ్వత్థ
ప్రభవపాపఘ్న వృక్షరాజనమోస్తుతే। ఏవంపూజావిధింకృత్వా తతఃకుర్యా
త్ప్రదక్షిణాః। మౌక్తికైఃకాంచనైరౌప్యైః క్షీరకైర్నాళిభిస్తథా॥ నాంర్య
పాత్రైర్వస్త్రైఃపాత్రైర్భక్ష్యపూర్ణైః పృథక్పృథక్। గృహీత్వాభర్తృణాం
కార్యం ప్రదక్షిణమష్టోత్తరంశతం। సమర్పితంచయత్కర్తస్యమర్పయేద్గురవేశుభం।

సువాసిన్యశ్చ సంపూజ్యా సోమసంతుష్టిహేతవే। దద్యాచ్చాన్నంతు
త్రేభ్య స్స్వయంభుంజీత వాగ్యతః॥ ఏవ మేకదితో భూప వ్రతరాజవిధి
యా। ద్రౌపదీంచ సుభద్రాంచ కారయ స్వ్రతము త్తమమ్॥ ఉత్తరా గర్భసం
స్థస్తు జీవితంచ లభేచ్చిరాత్॥ యుధిష్ఠిరః॥ యాస్వల్పవిభవా నారీ కాంచనా
ద్రైర్దివా నాకృతా॥ సా కథం లభతే పూర్ణం వ్రతరాజఫలం వద॥ భీష్మ ఉవాచ
ఫలైః పుష్పైః స్సుధా భక్త్యా వస్త్రైర్ద్రవ్యైరపి పాండవః। కుర్యాత్ప్రదక్షిణా వ
నాపి పూర్ణం లభేత్ఫలమ్॥ వ్రతమిదమఖిలం సురేంద్ర విష్ణో స్వబుధగణస్య చకి
తంను యాస్య। పతిసుతధనమిచ్ఛతీ పురంధ్రీ సపది కరోతు ఫలాని సంతు నిత్యం

అథోద్యాపనం.

శృణు పార్థ ప్రవక్ష్యామి హ్యుద్యాపనవిధిం శుభం। యం వినా ప్రా
తాపస్య వ్రతరాజస్య నైష్ఫలం॥ కారయేత్సర్వతోభద్రం తన్మధ్యే కుంభ
ముత్తమమ్। నృపరాజంసువర్ణస్య పశ్చాద్రత్నస్య వేదికాం॥ తన్మాత్రే
మాంవిష్ణో స్సౌవర్ణంచ చతుర్భుజామ్॥ లక్ష్మీంవాహనసంయుక్తాం మా
ద్వయపలార్ధతః। బ్రహ్మరుద్రాది దేవానాం యథాశక్త్యాతు కారయేత్
రిక్తస్య సర్వ దేవాత్మా విష్ణురేవ విశిష్యతే। ఉపచారైరనంతైశ్చ యథావిభ
వవిస్తరైః॥ నైవేద్యైః పుష్పధూపైశ్చ దీపైశ్చాక్షతస్థితైః। రాత్రౌ జాగర
ణంకుర్యాత్ప్రభాతే హోమమాచరేత్॥ సమిద్భిః సైంపలాభశ్చ పాయసేన
తిలైస్తథా। ఇదం విష్ణుర్వితిమంత్రేణ హుత్వా చ ప్రణవేన వా॥ విష్ణవ్యక్ష
మంత్రేణ శివపంచాక్షరేణ వా। సర్వదైవతమంత్రైశ్చ విష్ణుర్న్యైవిశిష్యతే
మాష్ట్రత్రయంత్కాశ్వత్థం హుత్వా పూర్ణాహుతించరేత్। ఆచార్యం
పూజయేత్పశ్చాద్గ్రాశ్చ దద్యాత్పయస్వినీః॥ బ్రాహ్మణాంశ్చ సుభూషాద్యై
స్సహస్రంచ ప్రపూజయేత్। బ్రహ్మణే కలశైశ్ఛన్నో విష్ణోరేవ ప్రధానతః
రుద్రాది సర్వదేవానాం దశానుగమతః స్మృతాః। ఏవం ద్వాదశ దద్యాద్వై
తదశక్తో తయాంతథా। ఋత్విజో భక్తమాతూర్వజ్య ఘృతపాయసభోజనైః
ఉపవీతాని వస్త్రాణి తేభ్యో దద్యాచ్చ దక్షిణాం॥ ప్రణమ్య దండవద్భూమౌ
ప్రార్థయిత్వా విసర్జయేత్। ఏవం ద్వాదశ వర్షేషు మధ్యే చాద్యాసమాచరేత్
కృత్వా హ్యుద్యాపనం సమ్యగ్వ్రతరాజఫలం భవేత్। సర్వంనివేదయేత్పశ్చా
మాచార్యాయ దక్షిణాం॥ అచ్ఛిద్రం వాచయేత్పశ్చాత్స్వయం భుంజీత వా
గ్యతః॥ ఇతి శ్రీభవిష్యోత్తరపురాణే సోమవత్యమావాస్యా వ్రతోద్యాపనం
సంపూర్ణము.

కథా ప్రారంభము.

ధర్మనందనుఁడైన శ్రీయుధిష్ఠిరుఁడు శరతల్పమునఁ శయనించియున్న తాతయగు భీష్మునియొద్దకుఁబోయి సాష్టాంగముగ నమస్కరించి యడిగెను. కౌరవులును మఱికొందరు రాజులును గతించియుండిరి. అందువలన భీమసేనుఁడు కోపమునుజెంది జయించెను. దుర్యోధనునియొక్క దుర్గాలోచనచేత మనకులమంతయును నశించెను. పుత్రమిత్రబంధులు పోలిసిరి. భూమియందు పిన్నవాండ్రు ముసలివ్యాధిగ్రస్థులు పీనులుతప్ప మఱియెవరును లేరు. సుభారతవంశమునందు మేము అయిదుగురు మిగిలితిమి. అట్టి యేకపుత్రాధిపత్యముకుండ ప్రకాశింపనిదాయెను. సంతతి నాశముచూచి హృదయమున కొంచమయినను సంతోషముగలుగనేరదు. అశ్వత్థామయొక్క యస్త్రముచేత నుత్తరాగర్భము దగ్ధమైయుండఁ బిండవిచ్ఛిత్తి కలిగెనని శోకము కల్గించెను. కావున నేనేమిచేయుదు నెక్కడఁబోవుదు తమవంశమున బహుకాలము జీవించియుండునట్టి సంతాన మేలాగుగలుగునో అట్టియుపాయము చెప్పవలయును. అని యిట్లుగ భీష్ముఁడు చెప్పుచున్నాడు. ఓధర్మపుత్రుఁడా! దేనిని జేసినంతలోనే చిరకాలముగా బ్రతుకగల సంతానముకలుగునో అట్టివ్రతములలో నుత్తమమయినవ్రతము చెప్పెద వినుము. అమావాస్యసోమవారముతో కూడునట్టిదినమున అశ్వత్థమూలమందు విష్ణువునుపూజించి నూటయెనిమిదిలెక్కలుగల రత్నములుగాని సువర్ణము మొదలైనవిగాని పండ్లు మొదలయినవిగాని గ్రహించుకొని ఆ వృక్షమునకు నూటయెనిమిది ప్రదక్షిణములు చేయవలయును. ఓరాజా! యీవ్రతరాజము మహావిష్ణువునకు మిక్కిలి యిష్టంబును శ్రేష్ఠంబునయినది. ఉత్తర యీవ్రతముచేత జీవించిన గర్భముకలది యగును. గుణవంతుడును ముల్లోకములయందు ఖ్యాతిచెందినవాడునయిన కొడుకు పుట్టగలడు అని చెప్పిన భీష్మునిమాట విని ధర్మపుత్రుఁడు చెప్పుచున్నాడు. ఓపితామహా! వ్రతరాజమనెడు పేరుగల వ్రతమును నాకు వివరముగా దెలియజేయుము. ఆవ్రతమును భూలోకమునం దెవరాచరించి రనుభవించిరి. ఇట్లడిగిన ధర్మపుత్రుంజూచి భీష్ముఁడు పలికెను. ఓధర్మరాజా! చెప్పెదవినుము. అంతట బ్రఖ్యాతినొందిన కాంచియను గొప్పపట్టణ మొకటిగలదు. ఆనగరమున తమతమ ధర్మమునందుండు దానశక్తిగల బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగువర్ణములతో కూడియున్నది. కుబేరుని యలకాపురంబనఁదగును ఇంద్రుని యమరావతి భాతియును అగ్నిహోత్రుని తేజోవతి

మాష్కియు ముఖ్యమయినది. అచ్చట మిక్కిలి బలవంతుండయిన రత్న
సేనుడను రాజొకడుండెను. ఆరాజు భూమిని బరిపాలనముచేయుచుండగా
దేవతలును ప్రజలును సంతోషించుచుండిరి. అతనిరాజ్యమున దుర్భిక్షము
గాని ఈతిబాధలుగాని కలుగలేదు. ఇట్లుండగా ఆనగరములో దేవస్వా
మియని ఖ్యాతిజెందిన యొక బ్రాహ్మణుడుండెను. ఆయనభార్య మంచి
గుణవతియు ధనవతియను పేరుగలది. ఆమె యథార్థమయిన పేరుకలిగి
లక్ష్మివలె పతివ్రతగానుండెను. పిమ్మట నామె మంచియోగ్యులయిన యేడు
గురు కొడుకులను మంచిరూపముగలిగి చూడతగిన యొకకొమార్తెను
కనెను. ఈలాగుకని తన పెనిమిటితోను కొడుకులు మనుమగండ్లతోను
సంతోషించుచుండెను. ఇట్లుండగా గొంతకాలమునకు తన తేజస్సులచేత
నగ్నివలె జ్వలించుచున్న బ్రాహ్మణశ్రేష్ఠుడు భిక్షార్థమై వచ్చెను. అతనిం
జూచి దేవస్వామియొక్క కోడండ్రేడుగురును ప్రేమతోగూడ నతనికి వారు
వారు ప్రత్యేకముగా భిక్షలు తెచ్చివేసిరి. ఆవిప్రుడును సంతుష్టుడయి
యావనితలజూచి మీకు సౌమంగల్యంబును సత్సంతానంబును గలుగు
గాక యని దీవించెను. ఆపిమ్మట ధనవతి తనకూతురయిన గుణవతింబిలిచి
యోపుత్రీ! నీవిప్రునకు భిక్షంబు పెట్టుమనిన నదియు నట్లుజేసి నమస్కరిం
చెను. అప్పుడా విప్రుండు ఓశుచిస్మితయైన చిన్నదానా! నీవు ధర్మవతికమ్మనెను.
అదివిని యాగుణవతి సిగ్గుతో తల్లికడకుంబోయి యావిప్రుడాశీర్వదించిన
తెఱంగెఱింగించెను. అదివిని యాధనవతి కూతుందోడ్కొని మరల నావిప్రు
నొద్దకుంజని నమస్కారముచేయింపగా నాబ్రాహ్మణశ్రేష్ఠుడు మునుపటి
యట్ల యాశీర్వదించెను. అదివిని యాధనవతి వగనొంది విప్రునిజూచి వచిం
పుచున్నది. ఓమహీసురవర్యా! నీవు ప్రసన్నుడవయి నావిన్నపం బాకర్ణింప
వలయు నియమయుక్తులయిన నాకోడండ్రకుమాత్రము సౌమంగల్యకరం
బును సత్సంతానకరంబునయిన మంగళాశీర్వాదంబు లొసర్చి నాకూతురు
నమస్కరించునపుడు ధర్మవతియు దీర్ఘాయువునయి కమ్మని వ్యత్యస్తముగా
మాటిమాటికి బలుక గారణంబేమో వచింపవలయుననెను. ఇట్లడిగిన ధన
వతింజూచి విప్రుండు ఓధనవతీ! నీవు పుణ్యవంతురాలవు కీర్తిగలదానవు
నీకొమార్తెకు తగినటుల నిచ్చినయాశీర్వాదంబులకు హేతువు జెప్పెద
వినుము. ఈచిన్నది సప్తపదీమధ్యమందు వైధవ్యంబు చెందగలదు. కాన
నుత్తమంబును నాశరహితంబునయిన ధర్మాచరణంబు మిక్కిలి చేయవల
యు కావున నీలాగు దీవించితిననిన విప్రునివాక్యంబువిని యాధనవతి వగ

చే గలిగినయుల్లంబుతో నతని నమస్కరించి బద్ధాంజలిపుటయయి విన్న
వించుచున్నయది. ఓభూసురవర్యా! ఈవైధవ్యంబు బాపుట కెద్దియయిన
నొకయుపాయం బెఱింగితివేనిం జెప్పవలయునని యడిగిన ధనవతి కావి
ప్రుం డిట్లనియె. ఓధనవతీ! ఈ చిన్నదాని వివాహంబున సోమయనునది
వచ్చి దీనివైధవ్యంబు పోగొట్టుఁగాక యనిన విని ధనవతి యడుగుచున్నది.
ఓద్విజశ్రేష్ఠుడా! సోమయనునది యెవతె! దానిజాతియేమి? యెచ్చోట
నుండునది! దానివృత్తాంతమంతయు వివరింపుమనఁ నపుడు నావిప్రుడు దాని
సమాచారంబు చెప్పసాగెను. ఓధనవతీ! సింహళదేశమందు సోమయను
పేరుగల చాకలది యొకతె యున్నది. అది నీగృహమునకు వచ్చునేని
నీకూతురి వైధవ్యంబు మానునని చెప్పి ఆవిప్రుండు వెడలిపోయెను. అటు
పిమ్మట ధనవతి కొడుకులంబిలిచి యావృత్తాంతం బెఱింగింప నుద్యుక్తురా
లయ్యె. ఓపుత్రులారా! మీతోడబుట్టినదియైన గుణవతికి సప్తపదీమధ్యంబు
న వైధవ్యంబు గలుగంబోవుచున్నదనియు ఆవైధవ్యంబు సింహళద్వీప
నివాసినియైన సోమయను పేరుగల చాకలదానిచే దొలంగుననియు నా
విప్రుండు వచించెంగాన దలిదండ్రులైన మాయందు మీకు గౌరవంబుండె
నేని జింతింపక ఈసోమయుండు పురంబునకు మీరుబోవలయున నెన్న. ఇట్లని
తల్లిమాటవిని కొడుకులు చెప్పుచున్నారు. ఓ తలితండ్రులారా! కొమార్తె
యందుండు ప్రీతిచే మమ్ము దేశాంతరమునకా పంపెదరు. నూరామడదూరం
బును దాటగూడనిదియునైన సముద్రముయొక్క నడుమనుండునట్టి సోమా
నివాసంబైన సింహళదేశంబునకు బోజాలమనిరి. అదివిని వారితండ్రియ
గు దేవస్వామియను విప్రుండు పలికెను. తన యేడుగురుకొడుకులతో
నాను సింహళంబునకుంజని పుత్రియొక్క వైధవ్యంబు దొలగచేయు
టకు సోమయను దానిం దెచ్చెదనని కోపముతో జెప్పగా నదివిని తక్షణంబున
దేవస్వామియను చిన్నకొడుకు తండ్రింజూచి యోతండ్రీ! మీ రాలాగు
చెప్పుటచే మాకు శ్రేయం బొనగూడును. గాన నట్లు చెప్పవలదు. ఇదియును
గాక సింహళద్వీపంబునకు బోవ నేనుండగా మఱియొవరికి శక్తికలగదని జెప్పి
గ్గున లేచి తలిదండ్రులకు నమస్కరించి తోడబుట్టుం దోడ్కొని సింహళం
బునుగూర్చి వెడలిపోయి కొన్నిదినంబులకు సముద్రతీరంబుచేరి యచ్చట
న్యంబును విశాలంబునైన యొక వటవృక్షముక్రింద నివసించుచుండగా
[illegible] నుండు నొకగృధ్రరాజము దేశాంతరమునుంచి తెచ్చిన
[illegible]ంచి మాంసఖండంబుచే బ్రాహ్మణంబును తనపిల్లల గాపాడుచుండెను.

యిట్లుండ నా శివస్వామి యామఱ్ఱిచెట్టు నునికిగాఁగైకొనిన నాటివాఁపున నెప్పటియట్ల యాపక్షిపోతముల చత్తపుమాంసము దెచ్చియియ్యఁగా నాగృధ్రశాబకంబులు దిననియయ్యె నట్లుండంజూచి యాగద్దఱేఁడు తద్దయు గూరిమిచేగలిగి యో నాబిడ్డా! నేదెచ్చిన మెత్తనిమాంసం బాకలిగొన్నవారలయ్యు నేలనారగింపరు వచింపుఁడనగా నోతండ్రీ! యీచెట్టుక్రింద నొకవిప్రుండు నాహారసుప్తైయుండ మేముదినుచుట యుక్తమేయన నాగృధ్రపతి తద్వచనంబు లాలకించి దయార్ద్రహృదయుండై వారిచెంత జేరి జెప్పందొడంగె. మీకోరిక యెఱింగితి భుజింపుఁడు. మిమ్ము రేపటియుషఃకాలంబున సింహళద్వీపంబుచేరునట్లు సముద్రము దాటించెదనని జెప్పి మరల తనబిడ్డల కాహారంబిచ్చి మఱునాటివేకువ నాగృధ్రరాజంబు వారల సముద్రంబు దాటించి తన్మధ్యంబుననుండు సింహళద్వీపంబునందలి సోమాగృహద్వారంబుసూపగా వారు నాడుమొదలు ప్రత్యహంబు దానిగృహంబు నూడ్చి యలికి ముగ్గులువెట్టి యలంకరింపుచు నొకయేఁడు నివసించిరి. అట్లుండ నొక్కనాఁడు రజకియైన సోమయనునది గృహంబువెడలివచ్చి యాసమ్మార్జనపూర్వకంబులైన యపూర్వరంగవల్లిరచనలంగని యచ్చెరువంది యాహా యీలాగు సొంపుగా ముగ్గులుపెట్టినవా రెవ్వరోయని యాలోచింపుచుండగా నావిప్రకన్య యగుపడెను. దనయన్నతోఁగూడ దేహకాంతిచే వెలుంగుచున్న యక్కన్యకనుఁజూచి యమానుషవేషంబుచే నిర్దేశంబుభాషింపుచున్న మీ రెవ్వ రెచ్చోటనుండువా రచ్చోట కేలవిచ్చేసి కుచ్చితంబైన తుచ్ఛపుజాతిగల నాకు సచ్చరిత్రంబుగల యుచ్చజాతియందుత్పన్నులైన మీరు సేవజేయ గతంబేమి సత్యంబు చిత్తగింపుఁడన నపుడు నాశివస్వామి తెలియజేయం దొడంగె. నామభావంబులచే గుణవతియని పేర్కొనబడుచున్న నా చెల్లెలైన యీకన్యకకు సప్తద్వీపమధ్యంబున వైధవ్యంబు సంప్రాప్తంబగునని యొక భూసురుండు భాషింప నదివిని యావైధవ్యం బేలాగు దొలఁగునని మరల నావిప్రున్వేఁడ సింహళద్వీపనివాసినియైన సోమయను చాకలిచేడియ చేయుసేవ నీయుపాయం బుపాయమనెంగాన నిర్దేశం బుద్దేశించి యాముద్దియుం దోఁడ్కొని తద్దయు సుద్దితో నీవద్ద కేతెంచితిని నేను. అదివిని సోమ యొక మీరుదాస్యంబుమానుఁడు. మీయాజ్ఞచే వైధవనివృత్తికొరకే నేతెంచెదనని కోపంబుజూచి యోసన్నుతలారా! నేదేశాంతరం బేగియుండు తఱి నిచ్చోట నెవ్వరేనియు స్మృతినొందిరేని వారినేనచ్చునంతవరకు సొంతనుండి సంతతంబు చింతింపక గాపాడుచుండుఁడన నదివిని యట్లచేసెదమని

ఆపిదప నాసోమ విప్రాశీర్వాదంబుల మిన్న దానిచే సముద్రంబుదాటించి యావలి దరిచేరి మార్గంబులగడచి నిమిషమాత్రంబున మహిమాతిశయం బుచే గాంచీపురంబుననుండు నా దేవస్వామి గృహంబుచేరగా నచ్చట ధన వతి యనుకూమారి వైధవ్యంబు మాన్పుటకై వచ్చిన సోమంగని యతిప్రేమతో యుపచరించెను. అది యిట్లుండగా శివస్వామి తన తోడబుట్టువునకు దగిన వరుం దెచ్చుటకై దేశాంతరంబుపోయి యరసి యుజ్జయిని నగరంబుచేరి యచ్చటనుండు దేవశర్మపుత్రుండైన రుద్రశర్మయను పేరుగల యొకవరునిం దోడ్కొనివచ్చి యతనికిం బదివేలవరహా లొసంగెను. పిదప దేవస్వామి సులగ్న నక్షత్రాదియుక్తంబైన ముహూర్తంబున సోమాసహాయంబుచే గన్యాదానం బొసంగ హోమాదులు చేయింపుచుండ సప్తపదిమధ్యంబున దేవశర్మ యకస్మాత్తుగా విగతజీవుండయ్యె. నట్టిసమయంబున జుట్టంబులు నక్రందం బట్టుకొని గట్టిగ నేడ్చుటంజూచి లోకులందరు జూచుచుండ నా సోమవ్రత రాజప్రభావంబుచే దుర్మరణ నాశకంబైన యావ్రతపుణ్యంబు ససంకల్పపూర్వకంబుగ గుణవతికివ్వగా దేవశర్మ యుదక్షణమున దాని మహిమచే సజీవుండై నిద్రించుచుండినవానివలె లేచుటంజూచి యాసోమ వివాహమహోత్సవంబు సంపూర్ణంబుగావించి వ్రతరాజంబును గుణవతి కుపదేశించి వారిచే సమ్మానపూర్వకంబుగ ననుజ్ఞవడసి యథాగతంబుగ దనదేశంబుగూర్చి మరలెను. ఇట్లుండగా నాసోమయింట మొదట బుత్రుం డు నాపిదప జెనిమిటియు నాతర్వాత నల్లుండు క్రమంబుగ మృతులగుటం జేసి యత్తయు మరదుచొప్పున గోడండ్రందరుంగూడి యాశవంబులం గాపా డుచుండిరి. ఇట్లొకకాలంబున ముగ్గురు మరణించుటచే నానిలయంబు శ్రీనిల యంబయ్యె. అదియట్లుండ నీసోమవచ్చునెడ మార్గంబున మృతసంజీవనం బగు నమవాస్య సోమవారం బాగతంబయ్యె. అప్పు డొకముసలిది దూది మూటమోయలేక మోయుచు నామార్గంబున బోవుచుండి సోమంజూచి యోనాకూతురా! నెత్తిననుండు మూటదింపు. మిక్కిలి భారంబుచే బీడి తనై ప్రాణంబువిడిచెద ననివిని సోమ పలుకుచున్నది. ఓయమ్మా! నేడమా సోమవారంబుగాన దూది దాకనని నియమంబుచేసికొనినపలికి తదనంతరంబ యచ్చట నదీతీరంబుననుండు నొకయశ్వత్థంబుగని యచ్చోట స్నానంబా చరించి మహావిష్ణువు నభ్యర్చించి గులకరాళ్లచే నూటయెనిమిది ప్రదక్షి ణంబు లాచరించెనని భీష్ముండు ధర్మరాజుంజూచి పలికి మరల చెప్పుచు న్నాడు. ఓ ధర్మనందనా! యొప్పను ప్రదక్షిణంబులు సంపూర్ణంబాయెనో

తత్క్షణంబున గృహంబున మృతిజెందియున్న దాని పెనిమిటియు కొమారుడు నల్లుండు సంప్రాప్తప్రాణులైరి. ఆగృహంబు మునుపటియట్ల భాసిల్లెను. సోమయు నావ్రతంబు సంపూర్ణంబుగావించి తనయునికి జేరి పునరుజ్జీవితులైన భర్తృపుత్ర జామాతలంగని సామ్యములేని సంతసంబంది కృతార్థయయ్యె. అట్టియెడ కోడండ్రందఱును సోమకు సాష్టాంగముగ మ్రొక్కి యోయత్తా నీ పెనిమిటియు బుత్రుం డల్లుండును మృతులై మఱల జీవించుటకు హేతు వేమో వచింపుమా యనవిని యాసోమ కోడండ్రంజూచి యోకోడండ్రా! చెప్పెదవినుండు వ్రతరాజంబైన యమాసోమవార పుణ్యంబు గుణవతికిచ్చితిం గాన నా హేతువువలన నిక్కడ వీరు కాలగతింజెందిరి. ఆవెనుక నేవచ్చుచుండగా దారిలో నొకవృద్ధస్త్రీ దూదిమూట నెత్తుకొని పోవుచుండి నన్నుజూచి యోకూతురా! నానెత్తిమూట దింపుమనవిని నేడమాసోమవారంబుగాన దూది తాకనని చెప్పి తాకకయుండి యచ్చటనుండొకానొక యేటియొడ్డునందలి యశ్వత్థంబాలోకించి యందు మహావిష్ణువు నావాహనాది షోడశోపచారంబుల నర్చించి గులకరాళ్ళచే నూటయెనిమిది ప్రదక్షిణంబులు సేసితిం గాన నామహిమచే వీరందఱుం బునరుజ్జీవితులైరి. కావున స్త్రీలందరు దీని నతిక్రమింపక నీవ్రతం బాచరింపుదురేని దీర్ఘసౌమంగల్యంబుతో సత్సంతానసంపద లనుభవింపుదురని చెప్పి సమ్మదంబుతో వ్రతరాజప్రభావం బాకోడండ్ర కెఱింగించి వారిచే జేయించి యాపిదప బుత్రపౌత్రాదులతో ననేకభోగంబులు ననుభవింపుచుండి యంతంబున వారితోగూడ వైకుంఠంబు జెందెనని చెప్పి భీష్ముండు మరల ధర్మపుత్రుంజూచి పలుకుచున్నాడు. యేమనగా ఓకురునందనా! అకాలమృత్యువును నశింపజేయునట్టి యీవ్రతరాజప్రభావంబును అట్టివ్రతం బాచరించిన సోమయొక్క వైధవ్యంబు పోగొట్టునట్టి దివ్యమహిమాతిశయంబును విశదంబుగ వివరించితి ననినవిని యుధిష్ఠిరుండు ఓపితామహా! స్త్రీలుగాని పురుషులుగాని యీవ్రతం బాచరించువిధం బెలాగు దయచేసి వచింపవలయుననిన భీష్ముండు ఓ ధర్మనందనా! యెప్పుడమావాస్య సోమవారముతో గూడి సంప్రాప్తమగునో యది దేవతలకైన దుర్లభంబైన సమయంబు అట్టి మిక్కిలి పుణ్యంబైన కాలంబున వేకువ లేచి మౌనయుక్తంబుగ మజ్జనం బాచరించి శుద్ధవస్త్రంబులు ధరించుకొని యశ్వత్థసమీపంబుచేరి దానిమూలమున "వ్యక్తావ్యక్తస్వరూపాయ సృష్టిస్థిత్యంతకారిణే । ఆదిమధ్యాంతనానాయ సహస్రశిరసే నమః" అను శ్లోకంబుచే విష్ణుధ్యానం బాచరించి కీతాం

బని శుభాక్షత ఫలపుష్పధూపదీపనైవేద్య భక్ష్యభోజ్యగీతవాద్యాదిత్ర నీరాజ
నాద్యుపచారంబులం జేసి "అశ్వత్థాద్యుతగీర్వాణ గోవిందస్య సదాశ్రయ।
అశేషంహరమేశోకం వృక్షరాజనమోస్తుతే॥ అశ్వత్థేనోనిమధనం పర్ణేవోవ
సతిః కృతా। గోభాజనత్వే లాంఛయ త్వనసథప్లాగుపం॥ మూలతో బ్రహ్మ
రూపాయ మధ్యతో విష్ణురూపిణే। అగ్రతశ్శివరూపాయ వృక్షరాజాయతే
నమః। యానికానిచపాపాని బ్రహ్మహత్యాసమానిచ। తానిసర్వాణిన
శ్యంతు ప్రదక్షిణపదేపదే" అనునీమంత్రంబుల నుచ్చరింపుచు ముత్యములు,
బంగారు, వెండి, వజ్రము మొదలైన నవరత్నములచేతను భక్ష్యపూర్ణంబు
లైన కంచు రాగి మొదలయిన పాత్రములచేత ధరించుకొని నూటయెని
మిది ప్రదక్షిణంబులుచేసి యశ్వత్థమూలంబున సమర్పించిన వస్తువులు
గురువునకిచ్చి సోమవ్రతికొఱకు సువాసినులం బూజించి షడ్రసోపేతాన్న
ప్రదానంబుచే విప్రులం బరితృప్తులంగావించి యాపిదప మౌనియయి
తాను భుజింపవలయు. గాన నోపుత్రమిత్రా! వ్రతరాజవిధానంబు నీకుం
దెలిపితి నీవుదు ద్రౌపదీసుభద్రలచేతం జేయించితివేని దానిగర్భస్థుండు
జీవించి దీర్ఘాయువై యుండుననిన, భీష్ము వాణంబులివ్విని యుధిష్ఠిరుండు
పలుకుచున్నాడు.

ఓపితామహా! కాంచనాది విభవంబునులేని యాడుదాని కేలాగున
నీవ్రతరాజఫలంబు సంపూర్ణంబుగ లభించుననిన విని గాంగేయుండు విన
రించిన తెఱంగెట్లనిన, ఓపాండునందనా! ఫలపుష్పభక్ష్యాదులచే బ్రద
క్షిణం బాచరించెనేని దరిద్రయై యుండినను పూర్ణఫలంబు నొందును.
దేవదేవుండైన శ్రీమహావిష్ణువున కభిమతంబైన యీవ్రతోత్తమం బేర
మణీమణి భర్తృసుత సంపదభిలాషిణియై యాచరించునో దాని యీప్సి
తార్థంబులన్నియు నొనగూడును. మఱియు నుద్యాపనవిధానంబు వివరిం
చెద వినుము. ఉద్యాపనంబు సేయనివారికి వ్రతము సంపూర్ణము కానే
రదు. సర్వతోభద్రమండలం బేర్పఱచి దానినడుమ పండ్రెండు కలశముల
నునిచి శక్త్యనతిక్రమింపక సువర్ణంబుచేత నశ్వత్థవృక్షంబును దానియడు
గున చతుర్బాహుయుక్తంబైన లక్ష్మీనారాయణప్రతిమయు బ్రహ్మరు
ద్రాదిదేవతాప్రతిమలును బ్రత్యేకంబుగ జేయించి యందు శ్రీమహావిష్ణు
మొదలయిన దేవతల నావాహనాదిషోడశోపచారంబులచే బూజించి విభ
వము కొలది ధూపదీపనైవేద్యము లొసంగి రాత్రిపురాణశ్రవణాదులచే
జాగరణంబుసేసి మఱునాడుదయంబున నశ్వత్థసమిధలచేతను, పాయసతిల

లచేతను ఇదంవిష్ణుః అను మంత్రముచేతనైనను ప్రణవంబుచేతనైనను విష్ణ్వష్టాక్షరమంత్రంబుచేతనైనను శివపంచాక్షర మంత్రంబుచేతనైనను వేల్చి త్రిమూర్తిస్వరూపుండైన యశ్వత్థానికి బూర్ణాహుతి గావించి తదనంతరంబు పయస్వినులయిన గోవులు గురువునకిచ్చి బ్రహ్మపూజ నివ్వర్తించి బ్రహ్మవిష్ణ్వాదిద్వాదశకలశంబుల విప్రుల కివ్వవలయు నట్లిచ్చుటకు శక్తుండు రెండుకలశంబులైన నివ్వవలయు. ఇట్లు కలశదానంబులు చేసి షడ్రసోపేతాన్నదానంబుచే బ్రాహ్మణసమారాధనం బాచరించి వస్త్రదక్షిణాదులనిచ్చి సాష్టాంగదండప్రమాణంబు లాచరించి ప్రార్థనాపూర్వకంబుగ వారివలన నాశీర్వాదంబులనొంది యనంతరంబు తాను భుజింపవలయు. ఇట్లు పండ్రెండుసంవత్సరములలో నెప్పుడైన నుద్యాపనంబు చేయుదురేని యీవ్రతరాజఫలంబు పూర్ణముగ లభించుననిన పితామహు వాక్యంబులివ్విని యీధర్మనందనుండు నుత్తర మొదలయినవారిచే జేయించినందున నుత్తరాగర్భసంభూతుం డుత్తరాభివృద్ధిజెంది విలసిల్లుచుండెను.

ఇట్లు భవిష్యోత్తరపురాణంబునందలి సోమవత్యమావాస్యవ్రతంబు

సంపూర్ణము.

శ్రీరస్తు.

కృష్ణాష్టమీ వ్రతకల్పము.

శ్లో॥ అద్యస్థిత్వా నిరాహారః శ్వోభూతే పరమేశ్వర। భోజ్యామి దేవకీపుత్ర పూజాంకృత్వా విధానతః॥ నియమమంత్రః॥ తులసీదళసంయుక్తం యస్తోయం శిరసా వహేత్ । స స్నాతః సర్వతీర్థేషు సర్వయజ్ఞఫలంలభేత్ వసంతియానితీర్థాని పుణ్యానిభువనత్రయే॥ తేభ్యస్తీర్థసహస్రేభ్యః . పావనేభ్యోనమోనమః॥ కలశోదకస్థాపనమంత్రః॥ పిబంతం తంపరంధ్యాయేత్ స్వపుత్రం తం వాణీనాపరం। విలోక్యమానం ప్రేమార్ద్రముఖం మాతుస్తనంహర్ష్ణహా॥ అథసంకల్పః॥ ఏవంగుణవిశేషణ, విశిష్టాయాంశుభతిథౌ, అస్మాకంసహకుటుంబానాం క్షేమస్థైర్య ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం

సకలమనోరథావాప్త్యర్థం సత్పుజన్మార్జితపాపనివృత్త్యర్థం పుత్రపౌత్రాభి
వృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్షచతుర్విధఫలపురుషార్థసిద్ధ్యర్థం శ్రీగోపి
దేవీదేవకీవసుదేవసమేత శ్రీకృష్ణముద్దిశ్య శ్రీకృష్ణప్రీత్యర్థం కృష్ణజన్మాష్ట
మీవ్రతపుణ్యకాలే శ్రీగోపాలకృష్ణపూజాంకరిష్యే॥ తదంగకలశపూజా
శంఖపూజాపీఠార్చనంకృత్వా అథసువర్ణేనరజతేన తామ్రేణ మృణ్మయేన
వాగోపాల శ్రీబాలకృష్ణప్రతిమాంకృత్వా పూజాంకరిష్యే॥ మూలమ
న్త్రేణవావిష్ణు సూక్తేనవాసర్వం ప్రతివాక్యంపూజయేద్ధీమాన్ ॥ అథ
ధ్యానం॥ శ్రీకృష్ణగోపీజనముఖ్యవిష్ణో బ్రహ్మాండకుక్షింభరవాసుదేవ॥
గోపస్త్రీసహస్రషోడశవల్లభాఖ్య గోవిందపీతాంబరశంఖచక్రిన్॥ ఏవంధ్యా
త్వాహృదింసమ్యక్ శ్రీకృష్ణంవిశ్వరూపిణం। ఇష్టకామార్థసిద్ధ్యర్థంపూజాం
కుర్యాద్యథావిధి॥ ఆవాహయామిదేవేశ సిద్ధగంధర్వసేవిత॥ యద్రహస్య
మిదంపుణ్యం సర్వపాపహరోహరిః॥ ఆవాహనం॥ దేవదేవజగన్నాథ ప్రణ
తక్లేశనాశన। రత్నసింహాసనందివ్యం గృహాణమధుసూదన॥ సింహాసనం॥
పాంథితంకురుమేదేవ దుష్కృతంచవినాశయ। పాద్యంగృహాణభగవన్
మాతురుత్సంగసంస్థిత॥ పాద్యంకురుష్వమేదయాన్దేవ సంసా త్రభయాపహ॥
దధిక్షీరజలోపేతం గృహాణార్ఘ్యంనమోస్తుతే॥ అర్ఘ్యం॥ శ్రీపతాంకజ
గదాపాణే శ్రీధరశ్రీనికేతన। ఉపేంద్రదేవకీపుత్ర గృహాణాచమనీయకం॥
ఆచమనీయం॥ గోపవేషనమస్తుభ్యం దధిక్షీరసమన్వితం। మధుపర్కంగృహా
ణేదం మర్యాదత్వంహి కేశవ॥ మధుపర్కం॥ శర్వాయసర్వగతయే గోవిం
దాయమహాత్మనే। స్నానంపంచామృతందేవ గృహాణసురసత్తమ॥ పంచా
మృతస్నానం॥ నారికేళోదకంగంగా యమునాదిసముద్భవం। శుద్ధోదకం
గృహాణేశ స్నానంకురుయథావిధి॥ ఆచమ్యంతాంజగన్నాథ సంసారార్ణవ
తారక॥ గోవిందపరమానంద విశ్వరూపనమోస్తుతే॥ ఆచమనం॥ పీతాం
బరధారణం॥ బ్రహ్మసూత్రంచోపవీతం త్రయీనాథధరాధర। గోవింద
పరమానంద వాసుదేవాయతేనమః॥ యజ్ఞోపవీతం॥ కేయూరవలయంచైవ
గ్రైవేయంకుండలద్వయం। అంగుళీయకరత్నాని భూషణానితుగృహ్య
తాం॥ సర్వాభరణాని॥ చందనాగరుకస్తూరీ ఘనసారసమన్వితం। గంధం
గృహాణగోపాల నానాగంధాశ్చధారయ॥ గంధం॥ గోవిందపరమానంద
హరిద్రాసహితాక్షతాన్। విశ్వేశ్వరవిశాలాక్ష గృహాణపరమేశ్వర॥ అక్ష
తాన్॥ చామంతికావకుళచంపకపాటలాబ్జపున్నాగజాజికరవీరరసాలపుష్పైః॥
బిల్వప్రవాళతులసీదళమల్లికాభిస్త్వాం పూజయామిజగదీశ్వరవాసుదేవ।

గోపాలకృష్ణాభ్యాంనమః॥ పుష్పాణి॥ శ్రీకృష్ణంబలభద్రంచ వసుదేవంచ దేవకీం। రోహిణీంచసుభద్రాంచ యశోదానందమేవచ। దుర్గాంచైవ మునీంశ్చైవ పూజయేద్గోపసత్తమ॥ బ్రహ్మాదీన్ పూజయేత్ ॥అష్టదిక్పాలకాన్పూజయేత్ ॥కశ్యపాదిసప్తర్షీన్ పూజయేత్ ॥ అథాంగపూజా॥ త్రివిక్రమాయనమః॥ పాదౌపూజయామి॥ గంగాప్రభవాయనమః-గుల్ఫౌ॥ విష్వక్సేనాయనమః॥ జంఘే॥ జనార్దనాయనమః-జానునీ॥ పీతాంబరాయనమః-ఊరూ॥ గరుడవాహనాయనమః-కటిం ॥ లోకప్రభవాయనమః-గుహ్యం॥ పద్మనాభాయనమః-నాభిం॥ దామోదరాయనమః-ఉదరం॥ కౌస్తుభధారిణేనమః-హృదయం॥ వనమాలినేనమః-స్తనౌ॥ కంబుగ్రీవాయనమః-కంఠం॥ దివ్యాయుధానమః-స్కంధౌ॥ శార్ఙ్గపాణయేనమః-బాహూన్ ॥ శంఖచక్రధరాయనమః-హస్తౌ॥ చంద్రముఖాయనమః-ముఖం॥ దేవగర్భాయనమః-ఓష్ఠం॥ ఉపేంద్రాయనమః-ఘ్రాణం॥పుండరీకాక్షాయనమః-నేత్రే॥ విష్టరశ్రవసేనమః-కర్ణౌ ॥ మాధవాయనమః-లలాటం ॥ సర్వాత్మనేనమః-శిరః॥ దేవకీసూనవేనమః-సర్వాంగానిపూజయామి.

అథాష్టోత్తరశతనామాని.

ఈగ్రంథమునందలి 30-వ పేజియందుండు అష్టోత్తరము చెప్పవలయు.

శ్లో॥ దశాంగంగుగ్గులంధూపం గోఘృతేనసమన్వితం। ధూపంగృహాణదేవేశ సర్వలోకనమస్కృత॥ ధూపం॥ త్రిలోకేశమహాదేవ సర్వజ్ఞానప్రదాయక। దీపందాస్యామిదేవేశ రక్షమాంభక్తవత్సల॥ దీపం॥ సర్వభక్ష్యైశ్చభోజ్యైశ్చ రసైష్షడ్భిస్సమన్వితం। నైవేద్యంతుమయానీతం గృహాణపురుషోత్తమ॥ నైవేద్యం॥ సుధారసంసువిపులం మయానీతంతుమాధవ। గృహాణకలశానీతం యథేష్టముపభుజ్యతాం॥ పూర్వాపోశనం॥ పానీయంపావనంశ్రేష్ఠం మేలకాదిసువాసితం। కర్పూరవాసితంతోయం ప్రీత్యర్థం మధుసూదన। మధ్యేపానీయం॥ ఉత్తరాపోశనంగ్రాహ్యం హస్తప్రక్షాళనంకురు॥ పాదప్రక్షాళనం॥ పూగీఫలైస్సకర్పూరైర్నాగవల్లీదళైర్యుతం। లవంగైలాచూర్ణయుక్తం తాంబూలంప్రతిగృహ్యతాం॥ తాంబూలం॥ స్వర్ణపుష్పమిదందేవ గృహాణపురుషోత్తమ। కోటిసూర్యప్రతీకాశం స్వర్ణపుష్పంమనోహరం॥ సువర్ణపుష్పం॥ కర్పూరవర్తిసంయుక్తం దీపమాలామనోహరం। నీరాజనంగృహాణేశ దేవక్యానందవర్ధన॥ నీరాజనం॥ శ్రీకృష్ణ సర్వలోకేశ నానాపుష్పసుసౌరభైః। పుష్పాంజలింప్రదాస్యామి గృహా

నేశమయార్పితం॥ పుష్పాంజలిం॥ దేవదేవజగన్నాథ వాంఛితార్థఫలప్రద।
ప్రదక్షిణంకరోమిత్వాం సంసారార్ణవతారక॥ ప్రదక్షిణం॥ కృష్ణాయవాసు
దేవాయ దేవకీనందనాయచ। నందగోపకుమారాయ గోవిందాయనమో
నమః॥ సాష్టాంగనమస్కారాన్॥ అపరాధసహస్రాణి క్రియంతేహర్నిశం
మయా। దాసోహమితిమాంమత్వా క్షమస్వపురుషోత్తమ॥ ప్రార్థనా॥ తతో
గంధాక్షతైఃపుష్పైః పూజయేచ్చంద్రమండలం। తత్రార్ఘ్యపాత్రేనిక్షిప్య
అర్ఘ్యద్రవ్యాణినిక్షిపేత్॥ జ్యోతిష్మతేనమస్తుభ్యం నమస్తేజ్యోతిషాంపతే।
నమస్తేరోహిణీకాంత సుధాకరనమోస్తుతే॥ చంద్రప్రార్థనమంత్రః॥ జాతః
కంసవధార్థాయ భూభారోత్తారణాయచ। దానవానాంవినాశాయ వసు
దేవకులోద్భవ॥ శ్రీకృష్ణాయనమః॥ ప్రథమార్ఘ్యంసమర్పయామి॥ పాండ
వానాంహితార్థాయ ధర్మసంస్థాపనాయచ। కౌరవాణాంవినాశాయ వసు
దేవకులోద్భవ॥ శ్రీకృష్ణాయనమః॥ ద్వితీయార్ఘ్యం॥ శ్రావణ్యాంకృష్ణపక్షే
తు అష్టమీరోహిణీయుతా। తస్యాంచంద్రోదయేరాత్రౌ బాలకృష్ణసము
ద్భవః॥ శ్రీకృష్ణాయనమః॥ తృతీయార్ఘ్యం॥ క్షీరోదార్ణవసంభూత అత్రినే
త్రసముద్భవ। గృహాణార్ఘ్యంమయాదత్తం రోహిణ్యాసహితశ్శశిన్॥
శ్రీకృష్ణాయనమః॥ చంద్రార్ఘ్యం॥ యస్యస్మృత్యాచ॥ వ్రతంసువ్రత
మస్తు॥ ఇతి పూజావిధానం సంపూర్ణమ్.

శ్రీకృష్ణాష్టమీవ్రతకథారంభః.

శ్లో॥ నమఃపరమకల్యాణ నమస్తేవిశ్వమంగళ। వాసుదేవాయశాం
తాయ యదూనాంపతయేనమః॥ నారదఉవాచ॥ జయంత్యాశ్చైవమా
హాత్మ్యం శ్రీకృష్ణస్యమహాత్మనః। యత్కృత్వాహంగమిష్యామి తద్విష్ణోః
పరమంపదం॥ పితామహఉవాచ॥ శృణువత్సప్రవక్ష్యామి జయంత్యాశ్చ
ప్రభావకం। జయంపుణ్యంచలభతే శీఘ్రంపాపస్యనాశనం॥ స్మరణాత్కీర్త
నాత్పాపం సప్తజన్మార్జితంమునే। జయంతీహరతేసర్వం కింపునశ్చోపవా
సినాం॥ కృష్ణజన్మాష్టమీలోకే పవిత్రాపాపనాశనీ। క్రతూనాంచఫలం
తేషాం తీర్థాయుతఫలంభవేత్॥ కపిలాగోసహస్రంతు యోదదాదినేదినే।
తత్ఫలంసమవాప్నోతి జయంత్యాస్సముపోషణే॥ రత్నకోటిసహస్రాణి
అశ్వనాగయుతానిచ। మత్తేభానాంసహస్రాణి యోదదాతిదినేదినే॥
కన్యాకోటిసహస్రంచ తత్ఫలంత్వృషిభిస్స్మృతం। హేమభాండసహస్రాణి
కురుక్షేత్రేప్రయచ్ఛతి॥ గుర్వర్థంబ్రాహ్మణార్థంవా స్వస్వర్థంవాత్యజే
ద్వసుం। తత్ఫలంసమవాప్నోతి జయంత్యాస్సముపోషణాత్॥ ఆసన్నాత్తి

హరాణాంచ తీర్థసేవారతాత్మనాం। సత్యవ్రతానాంయత్పుణ్యం జయం
త్యాస్సముపోషణాత్॥ యత్ఫలంశ్రాద్ధకర్తౄణాం పితౄణామిందుసంక్ష
యే। గంగాయాంనర్మదాయాంచ సరయూచంద్రభాగయోః॥ అన్యేషు
పుణ్యతీర్థేషు యత్స్నానంకురుతేనరః। ద్వాదశీనాంతుసర్వాసాం యత్ఫ
లంకృష్ణజన్మని॥ జయంత్యేకోపవాసేన జాగరేణతుతత్ఫలం। అంబరీషేణ
శూరేణ శిశుపాలేనగాధినా॥ ఏతైశ్చాన్యైశ్చరాజన్యైర్ధర్మజ్ఞైస్సత్యవా
దిభిః। తుష్ట్యర్థం దేవకీసూనోర్జయంత్యాస్సముపోషణాత్॥ కృత్స్నంరా
జ్యంమహీంభుక్త్వా ప్రాప్తాస్తేశాశ్వతీంగతిం।జయంత్యాశ్చోపవాసేనవిష్ణో
ర్లోకంగతాశ్చతే। వాలఖిల్యాదయోవిప్రాః వసిష్ఠాద్యాద్విజోత్తమాః॥
గౌతమేనచగార్గ్యేణ జామదగ్న్యేనధీమతా॥ వాల్మీకినాకృతంపూర్వం
మహాతాపసరూపిణా। కృతంరామాయణంయేన విష్ణోఃపరమముత్తమం॥
ప్రాజాపత్యర్క్షసంయోగే నభోమాసేసితేష్టమీ। తస్యామేవచకర్తవ్యం
తుష్ట్యర్థంచక్రపాణినః॥ జన్మోపార్జితపాపంచ జన్మాంతరకృతానిచ।బ్రహ్మ
హత్యాదయస్సర్వే నశ్యంతిస్మరణాదపి॥ పురతోవాసుదేవస్య జయంత్య
ఖిలకామదా। కోటిజనార్జితంపాప జ్ఞానాజ్ఞానేనయత్కృతం॥ తస్యాముపో
షణేనైవ యామార్థేనవిలీయతే। శూద్రాన్నేనతుయత్పాపం శవహస్తేస
భోజనం॥ తత్పాపంసమవాప్నోతి జయంత్యాంభోజనేకృతే। నభఃకృష్ణా
ష్టమీప్రాప్తే భునక్తేతుద్విజాధమాః॥ త్రైలోక్యసంభవంపాపం భుంజం
త్యేవనసంశయః। బ్రహ్మఘ్నస్యసురాపస్య గోఘ్నస్యస్త్రీవధస్యచ॥ నరకో
మునిశార్దూల జయంతీవిముఖస్యచ। ప్రజాహీనస్యమూర్ఖస్య పరాన్నం
భుంజతోపిచ॥ నతస్యసుకృతోలోకః జయంతీవిముఖస్యచ। యేకుర్వంతి
హరేఃపూజాం జయంతీవాసరేమునే॥ సుప్రసన్నాభవేత్తుష్టా దేవకీవిష్ణునా
సహ। వ్రతేనారాధయేద్దేవం దేవకీసహితంహరిం॥ త్యక్త్వాయమపురీం
ఘోరాం యాంతివిష్ణోఃపరంపదం। జన్మాష్టమీవ్రతంయేవై ప్రకుర్వంతి
ద్విజోత్తమాః॥ ఆరాధయంతివిప్రేంద్రలక్ష్మీస్తేషాంప్రసీదతి। రాజకందైవి
కంచైవ భయంచాగ్నిసముద్భవం॥ సార్పంవిద్యుత్ప్రజాతంచ వాయుజాం
గాంబుజంతథా। స్మరణాద్వాసుదేవస్య క్షణమాత్రాద్వినశ్యతి। గావస్త
స్యవివర్ధంతే ప్రభూతాధాన్యసంపదః। కుటుంబంవర్ధతేతస్యమోక్షశ్చాంతే
నసంశయః॥ దుఃఖజంవ్యాధిజంచైవ భయంసర్పసముద్భవం। నకలిశ్చ
కాలశ్చనోపసర్గోమహామునే॥ రక్షణాయకులస్యైవ సర్వత్రవిజయాయచ।
జయంతీబుధవారేణ రోహిణీసహితాయది॥ అన్యైశ్చమునిశార్దూల కింకృ

